ఒక్కపలుకుచాలు పరిమళాలుచిలుకు
త్రివేణి
TRIVENI
తేపి పక్కపొడి
కోట్లమంది ప్రజలు
మెచ్చువిధాలా కోరుకొనేది
శ్రీరామ సిటీరోలర్ మాన్యుఫాక్చరింగ్ కో.
పరిటాల-521 001 ఆంధ్రప్రదేశ్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 104 తెదయం * | హైదరాబాదు ఆదివారం 15-7-90 | పుటలు: 8 + ఆదివారం అప్లోడ్‌పేదిక చెల: 1-75 పైసలు (పమానంద్వారా సర్వత్ర వరి పైసలు అనం)

కామధేను నారీలు
భక్తిశ్రద్ధలతో కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బిసెంట్ రోడ్, విజయవాడ-2.
పెళ్ళిళ్ళ సుభవేడుకలకు పలురకాల ప్రఖ్యాతచీరల ప్రత్యేక షోరూమ్!
మగువలు మెచ్చే, మనోహరమైన డిజైన్లు ఎన్నో మరెన్నో!
అందానికి హుందానిచ్చే ప్రముఖమిల్లుల మంటీరులు మలియు షర్టింగులకు ప్రశస్తిగాంచిన షోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బిసెంట్ రోడ్ విజయవాడ-2.

బొమ్మయ్‌నిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 14: జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ప్రధాని శ్రీ వి.పి.సింగ్ సమర్పించిన రాజీనామాను తాను ఆమోదించలేదని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్ శనివారం చెప్పారు. నూతన నాయకుని ఎన్నుకోవలసిన అవసరం వుందన్న విశ్వాసాన్ని ఆయన వెల్లడించారు.

క్రిక్కిరిసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "సంక్షోభం" సమసిపోయిందని శ్రీ బొమ్మయ్ అన్నారు.

హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ బి.డి. దేవీలాల్ రాజీనామా యిచ్చినట్లు ముందుగా తనకు తెలియదని, ఆ తరువాత హర్యానా శాసనసభాపక్షం నాయకుడుగా శ్రీ చౌతాలా తిరిగి ఎన్నికయిన సమాచారం కూడా తనకు తెలియదని శ్రీ బొమ్మయ్ చెప్పారు.

శ్రీ చౌతాలా తిరిగి ఎన్నికవడం చట్టబద్ధంగా, సాంకేతికంగా సక్రమంకానప్పటికీ, అయితే ప్రస్తుత పరిస్థితులలో అది సక్రమంకాదని ఆయన అన్నారు.

ఢిల్లీనుంచి ముఖ్యమంత్రులనే రాష్ట్రాల ఎత్తివ కుదుడం జనతాదళ్ విధానం కాదని, ఆయా రాష్ట్ర శాసనసభా పక్షాలు తమ నాయకుని ఎన్నుకోవలసి వుంటుందని, చౌతాలా తిరిగి ఎన్నికవడం సమంజసమేనని, పార్టీ అధినేతృవర్గం అనుమతిని పొందవలసి వున్నదని శ్రీ బొమ్మయ్ అన్నారు.

ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌కుగాని, మరి ఇద్దరికిగాని తాము భయపడవని, పత్రికలు మాత్రమే భయపడినట్లు కనిపిస్తోందన్నారు. శ్రీ చౌతాలాను ఎన్నుకున్న హర్యానా జనతాదళ్ శాసనపక్షం సమావేశానికి పరిశీలకునిగా వచ్చి ఎన్నికలు నామినేట్ చేయలేదని, తమకి కేంద్రమంత్రి శ్రీ షేర్‌సింగ్ "పరిశీలకుని"గా వ్యవహరించారని శ్రీ బొమ్మయ్ చెప్పారు. శనివారం రాత్రి [illegible] సమావేశంలో శ్రీ వి.పి. సింగ్ రాజీనామావల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని గురించి, పార్టీలో వచ్చిన యితర పరిణామాల గురించి, ముగ్గురు కేంద్ర మంత్రుల రాజీనామా గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

మాజీ రాజకీయ వ్యవహారాల సంఘం సభ్యులు, కేబినెట్ మంత్రులు, ప్రత్యేక ఆహ్వానితులు, నాలుగు రాష్ట్రాలు-యు.పి, బీహార్, ఒరిస్సా, గుజరాత్ ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరవుతారన్నారు. శ్రీ చౌతాలా కేసు చర్చింపబడుతుంది గనుక ఆయన్ను ఈ సమావేశానికి ఆహ్వానించలేదన్నారు.

"పార్టీ ఐక్యతతోనే వుంది. ప్రభుత్వం కొనసాగుతుంది" అని ఆయన వ్యక్తపరిచారు.

పార్టీ నాయకులతోనూ, మిత్రపక్షాల నాయకులతోనూ ఆయన సంప్రతింపులు జరుపుతూనే వున్నారు. నిన్నటి నుండి రెండుసార్లు ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను, ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను కలుసుకున్నారు. శ్రీ దేవీలాల్ కూడా రాజీనామా చేశారా అని అడుగగా, "లేదు" అని శ్రీ బొమ్మయ్ సమాధానమిచ్చారు. ప్రభుత్వాన్ని బలపరచే పార్టీల నాయకులను రేపు కలుసుకుంటామని, వారిలో చాలామంది రాజధానిలో లేరని శ్రీ బొమ్మయ్ అన్నారు.

"ఆతురత పడవలసిందేమీలేదు, ఇది పార్టీ వ్యవహారం. పరిస్థితి చక్కబడుతుందని నా నమ్మకము. వ్యవహారం సరైన మార్గంలోనే పడుతుంది" అని ఆయన అన్నారు.

శ్రీ చౌతాలాపై క్రమశిక్షణ చర్య తీసుకుంటారా? అని అడుగగా, వాస్తవాలను పరిశీలించిన తరువాత క్రమశిక్షణ చర్య తీసుకునేందుకు తటపటాయించమని అని అన్నారు. శ్రీ చౌతాలా ఒక పద పిని పుంచుకోవచ్చు, లేదా యిప్పుడున్న మూడు పదవులు వదులుకోవచ్చునని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విశ్వాసంకోల్పోయాను, విశ్రమిస్తాను!

న్యూఢిల్లీ, జూలై 14:

నేషనల్‌ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి.రామారావుకు, జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్.బొమ్మకి ప్రధాని శ్రీ వి.పి.సింగ్ వ్రాసిన లేఖ పూర్తిపాఠం ఈ విధంగా ఉంది:--

'ప్రధాని కార్యాలయంలో నేను కొనసాగడానికి కారణం ప్రజలు, నేషనల్‌ఫ్రంట్ సభ్యులు, మద్దతునిస్తున్న పార్టీలు నమ్మకం ఉంచడం కారణం.' గత రెండురోజుల పరిణామాలు నేను నమ్మకం కోల్పోయానని చెపుతున్నాయి. నేను ఆఫీసులో కొనసాగడానికి అక్కడ ఇంకొక కారణమేమీలేదు.

'అందరి ఆకాంక్షలకు తల ఒగ్గి నేను ప్రధాని పదవి నుండి క్రిందకు దిగాలను కొంటున్నాను. ఒక ప్రజాస్వామ్య విలువ నిలబెట్టడానికి ఒక అధికారం త్యాగం చేయాలని నేను అన్న మానం అంటూ వచ్చాను. నూతన నాయకుని ఎన్నుకోడానికి నేషనల్ ఫ్రంట్, జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.'

'జమ్ము కాశ్మీర్, పంజాబ్, మరియు పరిపొద్దులలో తీవ్రమైన సమస్యలెదుర్కొంటున్న పరిస్థితుల్లో అస్థిరత్వం నెలకొనకుండా ఉండడానికి ఇది సాధ్యమైనంత తొందరలో జరగాలి. నేను నా రాజీనామాను రాష్ట్రపతికి పంపి ఉండేవాడిని కాని జనతాదళ్ ప్రత్యామ్నాయ నాయకుడు లేకుండా రాజీనామా చేయడం ప్రజలు కోరని కాంగ్రెస్‌ను గద్దెనెక్కే మార్గం సుగమం చేస్తుంది. అందువల్ల క్రొత్తనాయకుని ఎన్నిక అత్యవసరంగా జరగవలసి ఉంది".

న్యూఢిల్లీ, జూలై 14: ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయడానికి శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ శనివారం సంసిద్ధత వ్యక్తం చేశారు.

ముగ్గురు మంత్రులు మంత్రివర్గం నుండి రాజీనామా చేయడంతో నిర్వహించిన సంక్షోభం దృష్ట్యా రాజీనామా చేయడానికి నిర్ణయించినట్లు ప్రధాని చెప్పారు.

'దళ్' అంతర్నాటకంలో చివరాఖరిఘట్టం

వి.పి.సింగ్ రాజీనామా!?

నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ రామారావుకు జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మెకి ప్రధాని శ్రీ వి.పి.సింగ్ వ్రాసిన లేఖ పూర్తిపాఠం ఈ విధంగా ఉంది:--

'ప్రధాని కార్యాలయంలో నేను కొనసాగడానికి కారణం ప్రజలు, నేషనల్ ఫ్రంట్ సభ్యులు, మద్దతునిస్తున్న పార్టీలు నమ్మకం ఉంచడం కారణం.' గత రెండురోజుల పరిణామాలు నేను నమ్మకం కోల్పోయానని చెపుతున్నాయి. నేను ఆఫీసులో కొనసాగడానికి అక్కడ ఇంకొక కారణమేమీలేదు.

'అందరి ఆకాంక్షలకు తల ఒగ్గి నేను ప్రధాని పదవి నుండి క్రిందకు దిగాలను కొంటున్నాను. ఒక ప్రజాస్వామ్య విలువ నిలబెట్టడానికి ఒక అధికారం త్యాగం చేయాలని నేను అన్న మానం అంటూ వచ్చాను. నూతన నాయకుని ఎన్నుకోడానికి నేషనల్ ఫ్రంట్, జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.'

'జమ్ము కాశ్మీర్, పంజాబ్, మరియు పరిపొద్దులలో తీవ్రమైన సమస్యలెదుర్కొంటున్న పరిస్థితుల్లో అస్థిరత్వం నెలకొనకుండా ఉండడానికి ఇది సాధ్యమైనంత తొందరలో జరగాలి. నేను నా రాజీనామాను రాష్ట్రపతికి పంపి ఉండేవాడిని కాని జనతాదళ్ ప్రత్యామ్నాయ నాయకుడు లేకుండా రాజీనామా చేయడం ప్రజలు కోరని కాంగ్రెస్‌ను గద్దెనెక్కే మార్గం సుగమం చేస్తుంది. అందువల్ల క్రొత్తనాయకుని ఎన్నిక అత్యవసరంగా జరగవలసి ఉంది".

శుక్రవారం రాత్రి ముగ్గురు మంత్రుల రాజీనామాతో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం రాజీనామాకు ప్రధాని సంసిద్ధత వ్యక్తం చేయడంతో మరింత తీవ్రమైంది. మరికొందరు మంత్రులు కూడా ఈ మార్గంలో పయనించి రాజీనామా చేయవచ్చని తెలుస్తోంది.

ముగ్గురు మంత్రివర్గ సహచరుల రాజీనామా తదనంతర పరిణామాలపై ప్రధాని శ్రీ వి.పి.సింగ్ శనివారం ఉదయం పార్టీ సీనియర్ నాయకులతో చర్చలు జరిపారు. ప్రధాని ఆదేశం మేరకు జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మె శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి వచ్చిన విషయం [illegible] తెలుసు. ఆయన శనివారం జనతాదళ్ ముఖ్యమంత్రులతో జరిపిన చర్చల్లో ఈ అంశాలు అన్నీ చోటు చేసుకున్నాయి.

ఎవరిమీద వత్తిడి తేవడానికి కాని ఒక నిర్ణయం తీసుకోవలసిందిగా చేయడానికి కాని తాను రాజీనామా సమర్పించలేదని శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ స్పష్టం చేశారు. 'నారాజీనామావల్ల పార్టీలోకాని ప్రభుత్వంలోకాని సంక్షోభం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లోకాని, ప్రజలలోకాని తనను తాను నమర్థించుకోడానికి గత 3రోజులుగా జరుగుతున్న పరిణామాలు అనువుగా లేవని అన్నారు. అందువల్ల నైతిక విలువలపై ఆధారపడి రాజీనామా చేయడం వ్యక్తిగత నిర్ణయమని చెప్పారు.

రాజీనామా చేసిన తరువాత చాలా సంతృప్తికరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీ ఖాన్ ఈరోజు ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌తో చాలా సేపు సంభాషణలు జరిపారు. అయితే ఆ వివరాలను బయటపెట్టడానికి ఆయన నిరాకరించారు. 'చాలా సాహసవంతుడైన వాయకుడు' అని శ్రీఖాన్ అన్నారు. ఆయన నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావుతో టెలిఫోన్‌లో సంభాషించారు. ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు శనివారం రాత్రికి న్యూఢిల్లీ చేరుకొంటారు.

[illegible]యుసంతో మాకేంపని!

[illegible] ఢిల్లీ, జూలై 14: ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రాజీనామా చేస్తానని ప్రకటించిన జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మెకు [illegible] కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ ఎస్.బి. చవ్వాణ్ స్పష్టం చేశారు.

శ్రీ వి.పి. తన రాజీనామాను రాష్ట్రపతికి పంపినట్లయితే తమ పార్టీ తన నైతికతకు గౌరవిస్తుందని ఆయన తెలిపారు.

[illegible] శ్రీ చంద్రశేఖర్ తో శ్రీ సమావేశం గురించి ప్రశ్నించిన జనతాదళ్ నాయకుడు [illegible] పుట్టినరోజు కార్యక్రమానికు ఆహ్వానించారని ఆయన [illegible]

[illegible] శ్రీ అక్బర్, దళ్ నాయకుడు చంద్రశేఖర్‌తో రహస్యంగా [illegible]

[illegible]రదృష్టకరం: బి.జె.పి

[illegible]లో జరుగుతున్న అంతర్గత కలహం దురదృష్టకరమైందని బి.జె.పి పేర్కొంటోంది. ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి దేశప్రయోజనాలకు హానికరమని ఆ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

రిజ్‌కోవ్‌కు ఉద్వాసన

మాస్కో, జూలై 14: నూతనంగా ఏర్పాటుచేసిన సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ(సి.పి.ఎస్.యు) పోలిట్‌బ్యూరోలో ప్రధాన మంత్రి నికోలయ్ రిజ్‌కోవ్, విదేశాంగ మంత్రి షెవర్డనాడ్జె, కె. జి. బి. ముఖ్యాధికారి క్రుయిచ్ కోవ్‌లకు స్థానం దక్కలేదు. పార్టీ కేంద్రకమిటి ప్రథమ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులను కూడ తొలగించారు. పోలిట్‌బ్యూరో సభ్యులుగా క్రొత్తవారిని చేర్చుకున్నారు. ఆవిధంగా పార్టీకి, ప్రభుత్వయంత్రాంగానికి మధ్య ఎటువంటి సంబంధంలేకుండా చర్యలు తీసుకున్నారు.

నేడే ఫ్రంట్ ప్రిసీడియం

న్యూఢిల్లీ, జూలై 14: ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రాజీనామా చేస్తానని ప్రకటించిన అనంతరం ఏర్పడిన పరిస్థితులను సమీక్షించడానికి ఫ్రంట్ ప్రిసీడియం సమావేశాన్ని ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి.రామారావు ఆదివారంనాడు ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఆదివారం జరిగే అతి ముఖ్యమైన ఫ్రంట్ ప్రిసీడియం సమావేశంలో పాల్గొనేందుకు శనివారం రాత్రి పరకు ఢిల్లీ చేరుకోవాలని తమిళనాడు, అస్సాం ముఖ్యమంత్రులకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మురసోలి మారన్ సమాచారం పంపారు.

ఇది ఇలా వుండగా శనివారం సాయంత్రం జరగాల్సిన కేంద్రమంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని రాత్రి పది గంటలకు మార్చారు. మంత్రులందరు రాజధానిలో లేని కారణంగా ఈ మార్పు జరిగింది.

రాష్ట్రపతితో ప్రధాని

న్యూఢిల్లీ, జూలై 14: ప్రధాని శ్రీ వి.పి.సింగ్ శనివారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకున్నారు.

తాను రాజీనామా చేస్తానని ప్రకటించడానికి ఏర్పడిన పరిస్థితులగురించి ప్రధాని రాష్ట్రపతికి వివరించారు.

ఎయిర్ బస్‌లకు మళ్లీ బ్రేక్

మద్రాసు, జూలై 14: జూలై 16నుండి పునరుద్ధరించాలనుకున్న ఎ-320 ఎయిర్‌బస్‌లను రద్దుచేశారు. దీని స్థానంలో ఎ-300 ఎయిర్‌బస్, బోయింగ్ 737 విమానాలను నడపాలని నిర్ణయించారు.

వెంబర్ ఐ.సి. 619/620 బొంబాయి-హైదరాబాదుల మధ్య నడిచే ఎ-320 కి బదులుగా ఎ-300 ఎయిర్ బస్సునే నడుపుతారు.

ఐ.సి.619 బొంబాయినుండి ఉదయం 8 గంటల 10 నిమిషాలకు బయలుదేరి ఉదయం 9-20 గంటలకు హైదరాబాదు చేరుకుంటుంది.

మరోముగ్గురిరాజీనామా

న్యూఢిల్లీ, జూలై 14: హర్యానా ముఖ్యమంత్రి శ్రీ చౌతాలాను తిరిగి నియమించినందుకు నిరసనగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ మహేశ్‌కాంత్ సహాయ్ తన పదవికి రాజీనామా చేశారు.

శ్రీ సహాయ్ తన రాజీనామా పత్రాన్ని ప్రధానమంత్రికి సమర్పించారు.

శ్రీ సహాయ్ తన రాజీనామా లేఖలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ నాయకత్వంపట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

కేంద్రమంత్రులు శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, శ్రీ సత్యపాల్ మాలిక్‌లు ఇదే సమస్యపై శుక్రవారం తమ రాజీనామాలు సమర్పించారు. కేంద్రపదాళిక సహాయమంత్రి భాగే గోవర్ధన్ కూడా రాజీనామా చేశారు.

పెట్రోలియం శాఖ సహాయమంత్రి శ్రీ భజమన్ బెహ్రా కూడా తమపదవికి రాజీనామా చేశారు.

ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ రాజీనామాచేస్తానని ప్రకటించిన నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కరుణానిధి శనివారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ చౌతాలా తిరిగి ఎన్నికకావడాన్ని కేంద్రమానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయమంత్రి శ్రీ చిమన్‌భాయ్ మెహతా తీవ్రంగా ఖండించారు.

సింగ్ రాజీనామాకు ససేమిరా వినం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14: ప్రధాని పదవినుంచి శ్రీ వి.పి.సింగ్ గద్దెదిగడానికి ససేమిరా అంగీకరించేది లేదని నేషనల్ ఫ్రంటు అధ్యక్షుడు శ్రీ ఎన్టీ రామారావు స్పష్టం చేశారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం విషయంపై వ్యాఖ్యానించవలసిందిగా ఈ రోజు పత్రికా విలేకరులు అరిస్టోలో శ్రీ ఎన్టీరామారావును కలిసి అడగగా ఆయనపై విధంగా స్పందిస్తూ శ్రీ వి.పి.సింగ్ ప్రధానిగానే ఉంటారు.

ఆయనే ఉండాలని కోరతాం అని శ్రీ ఎన్టీఆర్ అన్నారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభాన్ని అవకాశంగా తీసుకుని మళ్ళీ కాంగ్రెస్ (ఐ) పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తాము అనుమతించమని ఆయన అన్నారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలోనే వెలకొన్న సంక్షోభపరిస్థితులను అధిగమించి ఆప్రభుత్వం కొనసాగుతుందని, ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం సర్దుబాటు చేసుకుని వెలబడుతుందని ఈ విషయంలో ఏవిధమైన సందేహంలేదని ఆయన అన్నారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో వెలకొన్న పరిస్థితులను పరిణామాలను తాము ఎప్పటికప్పుడు తెలుసుకుంటునే ఉన్నామని భాగస్వామ్య పార్టీ నాయకులతో మాట్లాడుతున్నామని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీ వి.పి.సింగ్ తనకు నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో జరుగుతున్న వ్యవహారాలను తనకు తెలిపారని పార్లమెంటరీ సమావేశాన్ని ఏర్పాటు చేసి క్రొత్తనాయకుడిని ఎన్నుకోవలసిదిగా కోరారని శ్రీ ఎన్టీ ఆర్ తెలిపారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో చెలరేగిన సంక్షోభం విషయాలను జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ బొమ్మె కూడా తనకు తెలియచేసారని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో కూడా తాను నేషనల్ ఫ్రంటు వ్యవహారాలను గురించి చర్చించానని ఆయన చెప్పారు.

నేషనల్ ఫ్రంటు పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు గురించి తాను యోచిస్తున్నానని తాను ఈ రోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళుతున్నానని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కేంద్రంలో నేషనల్ ప్రభుత్వం కొనసాగవలసిన ఆవశ్యకత ఉన్నదని అందువల్ల నేషనల్ ఫ్రంటు భాగస్వామ్య పార్టీలను ఒకత్రాటిపై తీసుకురావడం జరుగుతుందని అందుకు కృషిచేయవలసిన బాధ్యత తనపై ఉన్నదని శ్రీ ఎన్టీఆర్ తెలిపారు.

నేషనల్ ఫ్రంటు భాగస్వామ్య పార్టీల ఐక్యత పటిష్టానికి తన సమయాన్ని వెచ్చిస్తానని దీనిలో భాగంగా మిత్రపక్షాలైన సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె. పి.

(మిగతా 7వ పేజీలో)



(ఆంధ్రపత్రిక న్యూఢిల్లీ బ్యూరో)

న్యూఢిల్లీ, జూలై 14: హర్యానా ముఖ్యమంత్రిగా దేవీలాల్ చౌతాలా పునఃప్రతిష్ఠానం చిలికిచిలికి గాలివాన అయింది; ఇది తుఫానుగా మారి మొత్తం పార్టీని, ప్రభుత్వాన్ని కదిలించివేసింది. ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ రాజీనామా చేయడానికి సిద్ధపడవలసిన పరిస్థితి ఏర్పడింది.

శ్రీ సింగ్ తమ స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనేందుకు పార్లమెంటరీ పార్టీ 'సమావేశాన్ని ఏర్పాటుచేయవలసినదిగా నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి.రామారావుకు, జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ బొమ్మెకి లేఖలు రాసారు. తాము ప్రజల, నేషనల్ ఫ్రంట్ సభ్యుల విశ్వాసంతో పాటు బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఎం. పార్టీలమద్దతును కూడా కోల్పోతామనీ, అందువల్ల ప్రధానిగా కొనసాగలేమనీ ఆయన తెలిపారు. ప్రధానికి ముందు నిన్న ముగ్గురు కేంద్ర మంత్రులు-వాణిజ్యశాఖామంత్రి అరుణ్ నెహ్రూ, ఇంధన, పారయానశాఖామంత్రి ఆరిఫ్‌మహ్మద్‌ఖాన్, పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి సత్యపాల్ మాలిక్ తమ పదవులకు రాజీనామా ఇచ్చారు. వీరంతా శ్రీ చౌతాలాకు తిరిగి ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం విలువ ప్రాతిపదిక రాజకీయాలకు విరుద్ధమని తెలిపారు. అయితే చౌతాలాకు తిరిగి పట్టం కట్టడానికి ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌తో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రాజీనామా చేశారని వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ప్రధాని ఖండించినా, చౌతాలా తిరిగి పదవిలోకి రాకుండా అడ్డుకోలేదు. చౌతాలా ముఖ్యమంత్రి కావడంవల్ల ఏర్పడిన సంక్షోభాన్ని గురించి చర్చించేందుకు జనతాదళ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటుచేశారు. ఈ సభకు చౌతాలాను మాత్రం ఆహ్వానించలేదు.

నేడు ఇంతటి విపత్కర పరిస్థితి ఏర్పడడానికి కారణం ఏమిటి? గత నవంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకీ మెజారిటీ లభించకపోవడంతో, హెచ్చుపార్టీల మద్దతుతో శ్రీ వి.పి.సింగ్ ప్రధాని అయ్యారు. ఇందువల్ల దేశంలో అస్థిరత పరిస్థితి తప్పదని అనాడే అనుకొన్నాం. తగిన మెజారిటీ లేకపోవడంవల్ల వివిధ సమస్యలపై వివిధ పార్టీలతో ప్రధాని రాజీపడకతప్పలేదు. చివరికి జనతాదళ్ అధ్యక్షపదవికి శ్రీ బొమ్మె ఎన్నికలో సైతం ఆయన శ్రీ దేవీలాల్‌కు లొంగవలసి వచ్చింది. ఆ తరువాత వరుసగా దేవీలాల్ తన వలను ఎంతో చాకచక్యంగా పన్ని, తమ పుత్రుడు చౌతాలాకు తిరిగి పట్టం కట్టారు. శ్రీ వి.పి.సింగ్ బలహీనతవల్లనే యీ పరిస్థితి ఏర్పడిందనుకున్నా, ఎవరు ప్రధానిగా వున్నా ఇది తప్పదు. ఏ పార్టీకీ మెజారిటీ రానిపరిస్థితులు దేశాన్ని పీడిస్తున్నాయి. శ్రీలంక నుంచి భారతసైన్యాలు ఉపసంహరించడంతో అక్కడ తమిళులు ఈలంకోతకు గురి అవుతున్నారు; కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల లోనూ, దేశసరిహద్దులలోనూ తీవ్రసంక్షోభం ఏర్పడింది; నేపాల్‌తో మైత్రి కుదరడం మన ప్రభుత్వంవల్ల కాక, ఆ దేశంలో ప్రజాస్వామ్యప్రభుత్వం ఏర్పడడమే కారణం; ఆర్థికంగా కూడా దేశం సంక్షోభంలోనేవుంది. గత ఎన్నికలలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏదో ఒక పార్టీకి మంచి మెజారిటీ లభించినా, కేంద్రంలో అస్థవ్యస్థమైన పరిస్థితి తప్పలేదు. ఈ విషయంలో ఉత్తరాదివారికన్నా దక్షిణాదిరాష్ట్రాల ప్రజలు అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకే పార్టీ వారిని పంపారు. కాని ఉత్తరాదిలో లోక్‌సభకు మాత్రం స్థిరమైన ఓటింగు లేదు. దేశంలో ప్రస్తుత సంక్షోభాన్ని పరిశీలిస్తే, దక్షిణాదివారే విజ్ఞతతో వ్యవహరించారని చెప్పవలసి వస్తుంది. శ్రీ సింగ్ స్థానంలో మరొకరు వచ్చినా, మరో పార్టీ వచ్చినా పరిస్థితి మారదు. అందువేత రాష్ట్రపతి లోక్‌సభను రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలకు ఆదేశం ఇవ్వడమే శరణ్యం. ఎన్నికలకు కోట్లాదిరూపాయల ఖర్చు కావచ్చుకాని దేశం అధోగతి చెందడంకన్నా తిరిగి ఎన్నికలు జరుపుకోవడమే శ్రేయస్కరం.

మధ్యంతర ఎన్నికలే శరణ్యం

ఫ్రంట్ పునాదులు కదులుతున్నాయి!

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 14: హర్యానాగద్దెను శ్రీ చౌతాలా తిరిగి అధిష్ఠించడంతోనూ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పీఠమే కదిలిపోయింది. చౌతాలా పునఃప్రతిష్ఠలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ పాత్రకు అధిక్షేపణగా కేంద్రంలోని ముగ్గురు మంత్రులు శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్‌మహ్మద్‌ఖాన్, శ్రీ సత్‌పాల్ మాలిక్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ ముగ్గురూ జనమోర్చావర్గానికి చెందినవారు. సోషలిస్టువర్గానికి చెందిన మరికొందరు మంత్రులుకూడా రాజీనామా చేయవచ్చని అనుకుంటున్నారు. జనతాప్రభుత్వం రెండున్నర సంవత్సరాలతరువాత ఎదురైన పరిస్థితి జనతాదళ్ అదే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఆరు నెలలు దాటగానే ఎదురైంది.

శ్రీ చౌతాలా తిరిగి ఎన్నిక కావటంతో తనకేమీ సంబంధంలేదనీ, బనారసీదాస్‌గుప్తా గద్దెదిగమని తాను చెప్పలేదనీ ప్రధానమంత్రి చెబుతున్నమాటలు మిత్రపక్షాలకేకాదుకదా, జనతాదళ్‌లోని సీనియర్ మంత్రులకే విశ్వాసం కలిగించడం లేదు. పైనుంచి ముఖ్యమంత్రిని విధించడం కాంగ్రెస్ సంస్కృతి అనీ, శాసనసభ్యులు తన ఇచ్ఛనెచ్చిన వ్యక్తిని ఎన్నుకోవడం జనతాదళ్ సంస్కృతి అనీ, తాను ఆదిమంచీ ఈ సూత్రానికే కట్టుబడివున్నానని శ్రీ వి.పి.సింగ్ చేసిన వాదాన్నికూడ ఇంచుమాటయినా వినిపించుకుంటున్నవారు ఎవరూ కనిపించడంలేదు. శ్రీ వి.పి.సింగ్ జనతాదళ్ పార్లమెంటరీపార్టీ ఎన్నికలోనే తిరకాసు వున్నదనీ, చంద్రశేఖర్‌ను తప్పించడానికి శ్రీ దేవీలాల్‌ను ఎన్నిక చేయించి ఆయనచేత ప్రధానిపదవికి దొడ్డిదారిన నామినేట్ అయిన శ్రీ వి.పి.సింగ్ ఈరోజున పార్టీ నాయకునికి ఎన్నిక జరిగినతీరును గురించి సూక్తులు పల్లించడం చిత్రంగా వుందని పలువురు జనతాదళ్ సభ్యులే అంటున్నారు.

బనారసీదాస్‌గుప్తా రాజీనామా చేసిన 36 గంటలవరకు పెదవి మెదపకుండి ఆ తరువాత ఆకుకూ పోకకూ అందని విధంగా ప్రధాని ఇస్తున్న వివరణ పాంతక్షత్రంవారికే విశ్వాసం కలిగించడంలేదు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మిత్రపక్షాలవల్ల భయంలేదనీ, అంతర్గత రాజకీయాలవల్లనే ప్రభుత్వం దెబ్బతినవచ్చని అదిమంచి బి.జె.పి చెబుతున్నమాటలే నిజమయ్యాయి అనిపిస్తున్నది. బి.జె.పి ఇప్పటికీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు

16లక్షలకోసం విద్యార్థి కిడ్నాప్:దారుణహత్య

బల్హార్షి, జూలై 14:

జూన్ 28వ తేదీన పట్టపగలే కిడ్నాప్‌కు గురైన ఎస్.జి. కాలేజీ విద్యార్థి ముత్యాల రామన్న (18) మృతదేహాన్ని జూలై 2వ తేదీన ఉదయం కనుగొన్నట్లు జిల్లా ఎస్.పి. శ్రీ శంకరబిదరి చెప్పారు.

పోలీసు కథనం ప్రకారం ఇక్కడి బ్రాహ్మణవీధిలో ఉండే వ్యాపారి సత్యనారాయణ కుమారుడు నవీన్‌బదరి (20) బి.యు.సి. రెండవ సంవత్సరం తప్పి, మిల్క్‌డైరీ ప్రారంభించాలని నిర్ణయించుకొన్నాడు. తన ప్రతిపాదనను అతని తండ్రి త్రోసి పుచ్చాడు. తిరస్కారణకు గురైన నవీన్‌బదరి ఎలాగైనా మిల్క్‌డైరీ ప్రారంభించాలనే పట్టుదల పెరిగింది. ఈ మిల్క్‌డైరీ 85 లక్షల ప్రాజెక్టు. దీనిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రారంభించవచ్చునని, అయితే 20 శాతం 16 లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని తెలుసుకున్నాడు. 16 లక్షల రూపాయలు ఎలా సంపాదించాలనే ఆలోచనలోవున్న సమయంలో బాగరి గ్రామానికి చెందిన వెంకటేశ్, గోవింద్ అనే ఇద్దరు తోడయ్యారు. వారు 16 లక్షల రూపాయల సంపాదనా మార్గాన్ని చూపెట్టారు. ప్రముఖ వడ్డీ వ్యాపారి ముత్యాల సదాదేవయ్య కొడుకును అపహరించి, బెదిరించి డబ్బు చేసుకోవచ్చని చెప్పారు. ముత్యాల సదాదేవయ్య అంగడి ప్రక్క అంగడిలో పని చేసేవారు. ఏరిద్దరి తోపాటు కాళ్లకతోటకు చెందిన వీరప్ప చౌదరి(21), నవీన్‌బదరి క్లాస్ మేట్ కూడా జతయ్యాడు. ఈ నలుగురు కలసి ఒక నెల రోజులుగా ప్లాన్ చేశారు. కిడ్నాప్ చేయడానికి కావలసిన కారు (డ్రైవర్ లేకుండా) బల్హార్షిలో దొరకలేదు. బెంగుళూరులో ఇస్తారని తెలిసిన నవీన్‌బదరి బెంగుళూరు పోయి తీసుకొని వచ్చారు.

జూన్ 26వ తేదీన నలుగురు కలసి బెంగుళూరు పోయి 27వ తేదీ రూ. 1500 డిపాజిట్ పెట్టి, చార్లెట్ కలర్ మారుతితారు తీసుకున్నారు. సాయంకాలం బల్హార్షికి బయల్దుదేరారు. హిరియూర్ దగ్గర కారు టింబర్ స్లేట్‌ను తీసివేశారు. 28వ తేదీ ఉదయం బల్హార్షి చేరుకొని ఎం.జి. బ్రదర్స్ మోటారు సర్వీస్ పెనుకగల చెట్లలో కారును పెట్టి అక్కడినుండే నవీన్‌బదరి, వీరప్పచౌదరిలతోపాటు కారు తీసుకొని ఎస్. జి. కాలేజికి పోయారు. గోవింద క్లాస్‌లోకి పోయి రామన్నను బయటకు పిలిచి 'మీ అమ్మకు యాక్సిడెంట్ అయింది. వెంటనే రమ్మని కారు పంపించినట్టు' చెప్పి కారులో ఎక్కించుకొని హోస్పేట్‌రోడ్డులోగల హెచ్.ఎల్.సి. దగ్గర ఉన్న ఒక పాడుబడ్డ ఇంటికి తీసుకొనిపోయి, రామన్న అరవకుండా నోటికి ప్లాస్టర్ వేసి, చేతులు కట్టివేసి, గోనెసంచిలో వేసి మూతి కట్టివేశారు. అక్కడ వెంకటేశ్‌ను కావలా వుంచి, మిగిలిన ముగ్గురు రామన్న తల్లి లలితమ్మను తీసుకొని రావడానికి పోయారు. గోవింద ఇంటిలోకెళ్ళి 'మీ కొడుక్కి యాక్సిడెంట్ అయింది. ఆస్పత్రిలో ఉన్నాడు రమ్మని' చెప్పారు. కారెక్కిన లలితమ్మ ఒంటరిగా పోవడానికి భయపడి, ఆమె భర్తను తీసుకొనిపోదామని చెప్పింది. వారు మారుతి ఫైనాన్స్ కార్పొరేషన్‌లో ఉన్న ఆమె భర్తను కూడా తీసుకుపోవడానికి నిర్ణయించుకొని, దారిమధ్యలో రాయల్ సర్కిల్‌లో ఉన్న పెట్రోల్ బంక్‌లో పెట్రోలు పోయించుకున్నారు. ఈ లోపల గోనె సంచిలో బంధించిన రామన్న ఊపిరాడక చనిపోయాడు. కావలా ఉన్న వెంకటేశ్ భయపడి ఆ వార్తను మిగతా వాళ్లకు కూడా చెప్పాలని లారీలో వచ్చి రాయల్ సర్కిల్‌లో ఎదురు చూస్తుండగా పెట్రోల్ బంక్ దగ్గరున్న మారుతితారును గుర్తించి అక్కడకెళ్ళి నవీన్‌బదరి చెవిలో చెప్పాడు. రామన్న చనిపోవడంతో వారు చేసుకున్న వధకం తలక్రిందులైంది. ఎలాగైనా లలితమ్మను దించి పారిపోవాలని నిర్ణయించుకున్నారు. లలితమ్మను మారుతి ఫైనాన్స్ కార్పొరేషన్ దగ్గర దించి మాకు అర్జెంట్ పని వుంది, మీరు వేరే కారులో పొమ్మని చెప్పి పారిపోయారు. కిలుగురూ కలసిపోయి గోనె సంచి విప్పి చూడగా రామన్న మరణించి నట్టు నిర్ధారించుకున్నారు. మృతదేహాన్ని ఏమి చేయాలని తర్జనభర్జన చేసుకొని చివరకు అక్కడే పెట్రోలు పోసి కాల్చివేయాలని నిర్ణయించుకొని కొంతదూరం తీసుకొనిపోయి మధ్యాహ్నం 1-30 గంటల సమయంలో పెట్రోలుపోసి కాల్చారు. కాల్చిన వెంటనే బెంగుళూరుకుపోయి కారును ఇచ్చేశారు. 29వ తేదీన యథావిధిగా నవీన్ బదరి తదితరులు తమ దైనందిన కార్యకలాపాల్లో పాల్గొన్నారు.

లలితమ్మ, సదాదేవయ్యలు (28-6-90) ఆస్పత్రికి వెళ్లి విచారించగా ఎవరూ అడ్మిట్‌కాలేదని తెలిసింది. వెంటనే పోలీస్ రిపోర్ట్ చేశారు. పోలీసుల రిపోర్టు మేరకు ముందట ఒక కాంట్రాక్టర్‌ను అరెస్టుచేసి విచారించారు. ఆయన ప్రమేయంలేదని తెలియడంతో మరోవైపు పరిశోధన ప్రారంభించారు. నాలుగు రోజుల పోలీసుల గాలింపులో సోమవారం (2-7-90)నాడు రామన్న మృతదేహాన్ని కనుగొన్నారు. పూర్తిగా కాలిపోయి నందున గుర్తింపుకోసం సదాదేవయ్యను తీసుకొనిపోయి చూపించగా, రామన్న పట్టకు వేయించిన తీగ ఆధారంగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకోసం తరలించారు. ఈ కేసులో నిందితులైన నవీన్‌బదరి, వీరప్పచౌదరిలను అరెస్టు చేశారు. మరో ఇద్దరికోసం గాలిస్తున్నారు. నిందితులు నవీన్, వీరప్పల ద్వారా పోలీసులు ఈ వివరాలు తెలుసుకొన్నారు. గాంధీనగర్ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వనపర్తిలో ఉర్దూపాఠశాల

వనపర్తి, జూలై 14:

వనపర్తి పట్టణంలో ఉర్దూ విద్యార్థులకు సౌకర్యార్థం ఉర్దూ ఉన్నత పాఠశాల మంజూరైందని, స్థానిక శాసనసభ్యుడు డా. జి.చిన్నారెడ్డి తెలియచేశారు. తెలుగువాడ పాఠశాలలోవున్న ఉర్దూ విద్యార్థులను వేరుచేసి 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రత్యేక ఉర్దూ క్లాసులు నిర్వహిస్తారు.

బదినేహాళు గ్రామసర్పంచ్ మృతి

ఆదోని, జూలై 14:

కర్నూలు జిల్లా కౌతాళం మండలం యందలి బదినేహాళు గ్రామ సర్పంచ్ శ్రీ బి. శివారెడ్డి జూన్ 16వ తేదీన రోడ్డు దుర్ఘటనలో కర్నూలు సమీపాన నాగలాపురంవద్ద మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసినదే. 1981లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై అదే సంవత్సరం ఆదోని పంచాయతీ సమితి వైస్ ప్రెసిడెంట్‌గా అయ్యారు. 1983 నుంచి ఆదోని సమితికి ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. మండలాలు పునర్ వ్యవస్థీకరణ తర్వాత బదినేహాళు గ్రామసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధికి, అన్ని పథకాలు అమలు చేయుటకు కృషి చేసిన శ్రీ రెడ్డి నిరస్కరణీయుడు. అతను లేనిలోటు తీరడం కష్టం. అజాతశత్రువు అని పేరుగాంచిన శ్రీ బి. శివారెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. (కం)

బదినేహాళు సర్పంచ్ బి. శివారెడ్డి.

గీతకార్మికులను బికారులనుచేస్తున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14:

కల్లుగీతవృత్తితో జీవనం గడుపుతూన్న గీతకార్మికుల పట్ల ప్రభుత్వం నిర్దయగా వ్యవహరిస్తూ వారిని బికారులుగా మార్చివేస్తోందని రంగారెడ్డి జిల్లా గీత పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు శ్రీ డి. శివకుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. గత సంవత్సరం సెప్టెంబరునెలలో అప్పటి ఎక్సైజ్ మంత్రి శ్రీ అప్పలనరసింహారాజు నేరేడిమెట్ జిల్లాలోని మున్సిపల్ కల్లుసొసైటీలు రద్దు చేసి కల్లుదుకాణాలను వేలం వేయడానికి నిర్ణయించడంతో విధిలేక కల్లుగీత కార్మికులు సమిష్టిగా వేలాలను బహిష్కరించవలసివచ్చిందని అయితే ఆ తర్వాత ప్రభుత్వం 25 శాతం రెంటల్సు హెచ్చింపుతో మున్సిపల్ సొసైటీలు మంజూరు చేసిందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే ఆ తర్వాత ప్రభుత్వ జీవోలో యేటా 25 శాతం రెంటల్సు హెచ్చింపు పద్ధతిపైన సొసైటీలు అనుమతించినట్లు పేర్కొనడం జరిగిందని ఈ విధానం వల్ల 5 సంవత్సరాల్లో 3 రెట్లు కంటే ఎక్కువగా రెంటల్సు చెల్లించవలసివస్తుందని అంతేగాక చెట్టుపన్ను, 50 శాతం పెంచారని శ్రీ శివకుమార్ విమర్శించారు.

రాష్ట్రంలో సుమారు 13,000 టి.సి.యస్.లు టి.యస్.టి.లు టి.యస్.లలో లక్షలాది మంది చెట్లుగీసేవారు, కల్లు మోసేవారు, కల్లు అమ్మేవారు తమ జీవనోపాధితోబాటు ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు పన్నులు చెల్లిస్తున్నప్పటికీ వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు శ్రద్ధ వహించడంలేదని ఇకపై కల్లుపై ప్రభుత్వానికి వచ్చే సాలుసరి ఆదాయంలో కనీసం 20 కోట్ల రూపాయలనైనా గీతకార్మికుల సంక్షేమానికి కేటాయించాలని శ్రీ గౌడ్ విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రమంత్రివర్గంలోనూ అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో ఇటీవలి తుఫానుకు దెబ్బతిన్న ప్రాంతాల్లోని చెట్లనన్నును, రెంటల్సును మాఫీ చేయాలని,ప్రస్తుతమున్న లోపభూయిష్టమైన ఎక్సైజ్ చట్టాన్ని సవరించి సమగ్రమైన చట్టాన్ని రూపొందించి అమలుచేయాలని కల్లు గీతకార్మికుల అభ్యున్నతికై రాష్ట్రస్థాయిలో గీత సహకార సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేయాలని, కల్లుగీత చెట్ల పెంపకాన్ని సామాజిక అడవుల పెంపకపథకంలో చేర్చాలని ప్రకటన డిమాండ్ చేసింది.

బస్సులులేకవిద్యార్థులఅగచాట్లు

చేర్యాల, జూలై 14:

వరంగల్ జిల్లా మద్దూరు మండలంలోని ధూర్మిట్ట గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని గత నెలలో తీవ్రవాదులు దగ్ధం చేశారు. ఖజానా గది తాళం చేతులు లేనందున, బ్యాంక్‌లోని మొత్తం రికార్డులకు, మిగతా కాగితాలకు నిప్పుపెట్టారు. ఆ తర్వాత సమీప నర్మెట్ మండలంలోని తరిగొప్పుల గ్రామంలోని కాకతీయ గ్రామీణ బ్యాంకును తీవ్రవాదులు దగ్ధం చేయటంతో, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల్లో పనిచేయుటకు బ్యాంకు సిబ్బంది ముందుకు రావటంలేదు. దీనివలన వ్యవసాయం మీద ఆధారపడే గ్రామీణ రైతాంగం ఆందోళనలో చిక్కుకున్నారు. రైతులకు అప్పులు ఇవ్వటం నిలిపేశారు. ఆర్థికంగా రైతులను ఆదుకోవటంలోను, క్రాప్ లోనులు సకాలంలో లభించనందున రైతులు తాము కష్టించి పనిచేస్తే, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకమందులు, వగైరాలు లభించక వ్యవసాయోత్పత్తులు తగ్గుతాయని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ధూర్మిట్ట, తరిగొప్పుల, గ్రామాలలో తిరిగి బ్యాంకులను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతోంది.

ఇది ఇలావుండగా మద్దూరు మండలంలోని చెక్కల్, తొర్నాల, జాల పెల్లి, కూటిగల్, నర్మెట్ట మండలంలోని అంకుశాపూర్, తరిగొప్పుల, అబ్బుల్‌నాగారం, పోతారం, మబ్బుపహాడ్ వాసాల నాగారం, హన్మంతాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం లేనందున, ప్రజలు 30, 40 కిలోమీటర్ల వరకు కాలినడకన వెళ్లి రోజులతరబడి ప్రయాణిస్తున్నారు. విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉంది. గత మాసంలో నిర్వహించిన ఎంసెట్, పరీక్షలు, మొన్న జరిగిన పాలిటెక్నిక్ పరీక్షలేగాక ఎస్.ఎస్.సి. పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు, ఇంటర్మీడియట్ చదువుటకు దరఖాస్తులు చేయలేకపోయారు. దీనివల్ల విద్యార్థులకు ఒక సంవత్సరం వృధా అయిపోయి తమ భవిష్యత్ దెబ్బతిన్నదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఆర్టీసి బస్‌లను తిరిగి పునరుద్ధరించాలని ఈ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

పటిష్టంచేస్తా, సహకరించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14:

పార్టీని పటిష్టపరచడానికి మరింత సమయాన్ని కేటాయిస్తానని ఉత్తరభారతంలో పలె క్షిణభారతంలోనూ పార్టీని బలోపేతం చేయాలని అందుకు పార్టీలోని కార్యకర్తలందరి సహకారం కావాలని అఖిలభారత భారతీయ జనతా యువమోర్చా కార్యదర్శి శ్రీ జి.కిషన్‌రెడ్డి కోరారు. నేడిక్కడ బి.జె.పి. నగర కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు.

నూతనంగా అఖిల భారతస్థాయిలో యువమోర్చా కార్యదర్శిగా బాధ్యత స్వీకరించిన సందర్భంగా పలువురు కార్యకర్తలు శ్రీ కిషన్‌రెడ్డిని అభినందించారు.

బేగంపేట విమానాశ్రయం నుంచి బి.జె.పి. నగర కార్యాలయం వరకు బి.జె.వై.యం. కార్యకర్తలు ఊరేగింపు జరిపి శ్రీ కిషన్‌రెడ్డి నియామకంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఊరేగింపులో బి.జె.వై.యం. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.యాదయ్య అఖిలభారత యువమోర్చా కార్యవర్గసభ్యులు శ్రీ అశోక్‌కుమార్ రాష్ట్ర బి.జె.పి. కార్యవర్గ సభ్యులు శ్రీ జి.ఆర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమనిర్మాణాలకు ఉసిగొల్పేఅధికారులు మాకొద్దు

కామారెడ్డి, జూలై 14:

సక్రమంగా పనిచేస్తే చెయ్యండి లేకపోతే పదవులు వదిలిపోవచ్చని, కామారెడ్డి పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ పార్థి గంగయ్య ఇటీవల జరిగిన పురపాలక సంఘం సమావేశంలో అధికారులను హెచ్చరించారు.

అక్రమకట్టడాలు సాగిస్తున్న వ్యక్తులతో అధికారులు లాలూచీపడి అక్రమదారులు నిర్వహిస్తున్న అధికారులు పురపాలక సంఘంలో పని చేయడానికి అవసరులని శ్రీ గంగయ్య హెచ్చరించారు.

పట్టణంలోని గంజ్ వెనుక, మస్జీద్ బాగ్‌లో అక్రమ కట్టడాలు సాగుతుంటే మున్సిపాలిటీ ఏం చేస్తుందని, కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ ఎస్.రాజగౌడ్ ప్రశ్నించారు.

అధికారుల అండతో నిర్మించినఅక్రమ కట్టడాలన్ని వచ్చేసమావేశం లోపల కూల్చి వేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామని శ్రీ గంగయ్య అధికారులను హెచ్చరించారు. రోడ్లకు అడ్డంగావున్న, అనుమతిలేకుండావున్న బడ్డీలను తొలగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

ఇందిరాగాంధీ నేషనల్ ఓపన్ యూనివర్సిటీలో కొత్తకోర్సులు

ఆదోని, జూలై 14:

ఆదోని అర్బన్-సైన్సు కాలేజి యందు ఇందిరాగాంధీ నేషనల్ ఓపన్ యూనివర్సిటీ స్టడీ కేంద్రం గత సంవత్సరం నుంచి నిర్వహింపబడుతోంది. 1989-90 సంవత్సరానికి వివిధ కోర్సులలో 60 మంది విద్యార్థులు తమపేర్లను నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముందని, అదనంగా మరికొన్ని కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందని ఓపన్ యూనివర్సిటీ కో ఆర్డినేటరు అర్బన్-సైన్సు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ కమలవాడ్ సంకజ్ తెలిపారు.

ఈ సంవత్సరం ఓపన్ యూనివర్సిటీలో బి.ఎ., బికాం కోర్సులలో తమ పేర్లను నమోదు చేసుకోవానికి (ఇంటర్మీడియేటు పాసైనవారు) ఆగస్టు 31 తేదీ ఆఖరుతేదీ యని. ఇంటర్మీడియేటు కాని వారు జూలై 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని, సెప్టెంబరు 16 న ఎంట్రెన్సు టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు ఎక్కువ ఉన్నట్లయితే ఎంట్రెన్సుటెస్టుకు కేంద్రం కూడా ఇక్కడే ఏర్పాటుకావచ్చునని కో ఆర్డినేటరు చెప్పారు. (కం)

కలతల కారణంగా గృహిణి ఆత్మహత్య

తాడిపత్రి, జూలై 14:

తాడిపత్రి పట్టణంలో శ్రీమతి పార్వతి (22) అనే గృహిణి మంగళవారంనాడు కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పార్వతి భర్త జయన్నల మధ్య కొంతకాలంగా మనస్పర్థలు, కీచులాటలు వున్నాయని, భర్త కూలిపనికి వెళ్ళిన సందర్భంలో జీవితంపై విరక్తి కలిగిన పార్వతి వంటపై కిరోసిన్ పోసుకుని కాల్చుకున్నదని చుట్టుప్రక్కలవారు ఆమెను ఆసుపత్రిలో చేర్చగా అక్కడే ఆమె మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

జనాభాపెరుగుదలమానవాళికివిపత్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రంగారెడ్డి, జూలై 14:

అత్యంతవేగంగా పెరుగుతున్న జనాభాను తక్షణమే అరికట్టకపోతే ఘోరమైన విపత్తులను మానవళి ఎదుర్కోవలసి వస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ శ్రీ డా. బి. నందరాజ్ సింగ్ అన్నారు. ప్రపంచ జనాభాదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కమ్మగూడాలో ఫామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రత్యేకంగా మనదేశంలో జనాభా సమస్య ఒక జటిలమైన సమస్యగా పరిణమించిందని, ఈ జనాభా విస్ఫోటాన్ని నియంత్రించి ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా గంభీరమైన చర్యలు జరుగుతున్నాయని శ్రీ సింగ్ వివరించారు.

వివరీతంగా పెరుగుతున్న జనాభా పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాల ప్రదర్శనను ప్రారంభించిన 'యోజన చక్ష పత్రిక సంపాదకులు' శ్రీ జి.వి. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ మనిషాలమైన భారతావనిలోనే వివిధ జాతులు మతాలూ జనాభా సమస్య విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లయితే ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చునని సూచించారు.

పరిమితిలేకుండా పెరుగుతున్న జనాభాను అదుపుచేయకపోయినట్లయితే మనం సాధించిన అభివృద్ధి ఫలితాలు కొరగాకుండాపోతాయని, ప్రణాళికాభివృద్ధితో పాటు కుటుంబనియంత్రణ కార్యక్రమాలను గ్రామీణస్థాయిలో అమలు చేయాలని ఈ కార్యక్రమంలో ముఖ్యాతిథిగా పాల్గొన్న రంగారెడ్డిజిల్లా డివిజనల్ పౌర సంబంధాల అధికారి శ్రీ పి.యస్. దీన దయాళ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ ప్రాజెక్ట్ ఫామిలీ ప్లానింగ్ అసోసియేషన్ మేనేజర్ శ్రీ ఎస్.ఎన్. జోషి కూడా పాల్గొన్నారు.

అల్లర్లకు కారణంపోలీసు వైఫల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14:

పాతబస్తీలో ఇటీవల ఒక పథకం ప్రకారం జరిగిన అల్లర్లను అరికట్టడంలో పోలీసు విభాగం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతాయువమోర్చా నగర్‌శాఖ అధ్యక్షుడు,కార్పొరేటర్ శ్రీ ఎమ్. నందరాజ్‌గౌడ్ విమర్శించారు.

మత విద్వేషాలతో సంఘవిద్రోహశక్తులు విచ్చలవిడిగా మారణకాండ కొనసాగించాయని పాతబస్తీ పాతమాకాలనీ నివాసి శ్రీ ఓం ప్రకాశ్‌సోని ఇంటిపై గూండాలు దాడిచేసి నాయనరిని ఆయన ఇంటిని తగులబెట్టారని ఈ బీభత్సం కొనసాగుతుండగానే శ్రీ ఓంప్రకాశ్ బంధువొకరు కబూతర్‌ఖానా వద్ద గల పోలీసు స్టేషనుకు వెళ్ళి ఫిర్యాదుచేయగా పోలీసులు పట్టించుకోలేదని శ్రీ నందరాజ్ ఆరోపించారు.

ఓంప్రకాశ్‌సోని హత్య జరిగిన 45 నిముషాల తర్వాత పోలీసులు తీరిగ్గా సంఘటన స్థలాన్ని సందర్శించడానికి వచ్చారని, ఫిర్యాదు యిచ్చినా వెంటనే అల్లర్లు జరుగుతున్న స్థలానికిరాక నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు పోవడానికి కారకులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మంగళవారంనాడు తాను పాతబస్తీలోని అల్లర్లకు గురైన ప్రాంతాలను సందర్శించినప్పుడు ప్రజల్లో భద్రతారాహిత్యభావాన్ని, భయాందోళనలను గమనించానని, అల్లర్లకు పాల్పడిన కైసర్, బాబీల్ అలియాస్ అలాగే హుసేనీఆలంలోని దస్తగిరిషేఫ్‌లో వుండే కొంతమంది పేర్లను పోలీసుల దృష్టికి తెచ్చినా యింతవరకూ వారిపై యేలాంటి చర్య తీసుకోలేదని శ్రీ నందరాజ్‌గౌడ్ విమర్శించారు.

గత ఐదేళ్ళలోలేని మతకలహాలు కాంగ్రెస్ పాలన ప్రారంభంతానే చెప్పిల్లాయని గత ఎనిమిదినెలల నుండి సంఘవిద్రోహశక్తులు, గూండాలు స్వైరవిహారం చేస్తూ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

పాతబస్తీలో జరగనున్న బోనాలు ఉత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఇటీవల అల్లర్లకు పాల్పడిన సంఘ విద్రోహశక్తులపై వెంటనే చర్య తీసుకోవాలని శ్రీ నందరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు.

నాగార్జునసాగర్‌లోయువజన కాంగ్రెస్‌మహాసభ

మిర్యాలగూడ, జూలై 14:

అఖిలభారత యువజన కాంగ్రెసు మహాసభను వచ్చే అక్టోబర్‌లో నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి.రామలింగయ్య విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. యువజన కాంగ్రెస్ ప్రతినిధులు సభ సాగర్‌లో నిర్వహించి బహిరంగసభను మాత్రం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించేందుకు నిర్ణయించామని ఇందులో మాజీ ప్రధాన మంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రమేష్‌చెన్నిత్‌లా తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

వచ్చే ఆగస్టు మొదటివారం నుండి మూడవవారం వరకు నల్లగొండ జిల్లాలోని పన్నెండు శాసనసభ నియోజకవర్గాల వారిగా యువజన కాంగ్రెసు సదస్సు నిర్వహించనున్నామని ఆయన అన్నారు.

జిల్లాలో యువజన కాంగ్రెసు పటిష్టంగా నిర్మించేందుకు సదస్సులు దోహదంకాగలవని ఆయన అన్నారు. నియోజకవర్గాల సదస్సుల అనంతరం జిల్లాస్థాయి సదస్సు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

'మాస్టర్‌ప్లాన్'లో సంధ్యాల

సంధ్యాల, జూలై 14:

సంధ్యాల పురపాలక సంఘాన్ని మాస్టర్ ప్లాన్ క్రింద చేర్చినట్లు పురపాలక సంఘం అధ్యక్షుడు డా. నేమాన్ తెలిపారు. మాస్టర్ ప్లాన్ క్రింద పట్టణంలో నిర్మాణాలు క్రమపద్ధతిలో జరుగుతాయని, నూతన గృహ నిర్మాణాలకు మాస్టర్‌ప్లాన్ క్రింద అనుమతినిస్తారని తెలిపారు. పార్కులు, రోడ్లు, స్టేడియంలు ఈ ప్లాన్ క్రింద తీర్చిదిద్దడం జరుగుతుందని శ్రీ నేమాన్ తెలిపారు. పట్టణం చుట్టు ఒక బైపాస్ రోడ్డు నిర్మించడం జరుగుతుందని పట్టణాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కల్తీ పెట్రోలు అమ్ముతున్నారు

ప్రభుత్వం పెట్రోలు అమ్మకాలపై ఆంక్షలు విధించడంవల్ల కల్తీ పెట్రోలు అమ్మకాలు జరుగుతున్నాయని వినియోగదారుల డిమాండ్‌ను ఆసరా తీసుకుని, పెట్రోలు కల్తీ కలుపుతూ, బ్లాక్‌లో విక్రయిస్తున్నారని, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ నేమాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఎస్.ఐ.కు ఏడాదిశిక్ష ధృవీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14:

ఖమ్మంజిల్లా తిమ్మినేనిపల్లి గ్రామానికి చెందిన శ్రీ కె. రామారావ్ అనే వ్యక్తి పట్ల అధికారిక పక్షపాతం చూపడానికి రెండువేలు లంచం తీసుకున్న చింతకాని పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ హమీద్‌ఖాన్‌పై గతంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు పెట్టిన కేసును పునఃపరిశీలించవలసిందిగా కోరుతూ ఆ ఎస్.ఐ. పెట్టుకున్న అపీల్‌ను హైకోర్టు జడ్జి శ్రీ రంగారెడ్డి తిరస్కరించారు. అతనికి విధించిన ఏడాది శిక్షను న్యాయమూర్తి ధృవీకరించారు.

లారీబోల్తా వ్యక్తిమృతి

నంద్యాల, జూలై 14:

ఇటీవల నంద్యాల సమీపంలో జరిగిన లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.

నంద్యాలనుండి కలుగొట్ల వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తాకొట్టగా, లారీలో వున్న హరిజన గుండాల శ్రీనివాస్ (22) అనే కూలీ అక్కడికక్కడే చనిపోయాడు. మరో నలుగురికి గాయాలయినట్లు లారీ ప్రమాదంతేనుకు దర్యాప్తు చేస్తున్న ఎస్. ఐ శ్రీ బి.వి.సుబ్బారెడ్డి తెలిపారు.

పోస్టళ్లలోనివాళ్లకి ఉచితంగా పాఠ్యపుస్తకాలు

నాగర్‌కర్నూలు, జూలై 14:

పోస్టళ్లలోలేని హరిజన, గిరిజన విద్యార్థులకు ఈ నెల రెండవవారం నుంచి మహబూబ్‌నగర్ సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నుండి ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తామని, సాంఘిక సంక్షేమ సహాయ అధికారి తెలియజేశారు.

ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను అందించి ఈ సహాయాన్ని పొందాలని సూచించారు.

స్కాలర్‌షిప్పులు పొందగోరు విద్యార్థినీవిద్యార్థులు నాగర్‌కర్నూలు సంక్షేమ కార్యాలయం నుండి దరఖాస్తులు పొందవచ్చని చెప్పారు.

గోదావరి ఖనిలో వాల్‌పోస్టర్లు

రామగుండం, జూలై 14:

అవివాహిత యువతులపట్ల కనబడ్డ నటిస్తూ అమ్మాయిలను మోసం చేస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఇందిరా గర్) సంయుక్త కార్యదర్శి డా.రాజిరెడ్డికి ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని, రాడికల్స్ పేరిట గోదావరిఖని పట్టణంలో వాల్‌పోస్టర్లు వెలిశాయి.

లంచెన్ గూండాలను పోషిస్తూ పోలీసులతో కుమ్మక్కై లంచాలు గుంజుతూ దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న డా.రాజిరెడ్డికి ప్రజలే తగిన బుద్ధిచెప్పాలని రాడికల్స్ ఆ పోస్టర్లలో కోరారు.

ఇదిలావుండగా రామగుండం పోటీ సైడ్ ఏరియా కమిటీని రద్దుచేసి మున్సిపాలిటీగా మార్చాలని ఈ నెల 6వ ధర్నా జరిపారు.

స్థాపనిర్మాణానికి అడ్డంవస్తే ఆందోళనచేస్తాం

మిర్యాలగూడ, జూలై 14

తాము నిర్మిస్తున్న అమరవీరుల స్మారకస్థూపం నిర్మాణాన్ని పోలీసులు మధ్యలో నిలిపివేసారనీ, తిరిగి నిర్మించేందుకు ఆర్ అండ్ బి అ

ఇద్దరిభార్యలనడుమ నలగనిముద్దులమగడు

అనిస్టాన్(అలబామా)జూలై 14:

ఒక ఊళ్ళో ఒక భార్యతోనూ, ఆమెకి తెలీకుండా ఇంకో ఊళ్ళో ఇంకో భార్య తోనూ కాపురం వెలగబెట్టే భర్తలు మన తెలుగు నవలలోనేకాదు, అలబామాలో కూడా వున్నారని ఒక 'దొంగ మొగుడు' నిరూపించాడు.

హోర్టెన్సేడేవిస్ అనే ఈ 'దొంగ మొగుడు' ఒక సంవత్సరంకాదు, రెండు సంవత్సరాలుకాదు, పది సంవత్సరాలుకూడా కాదు, ఏకంగా దాదాపు 3 దశాబ్దాలు ఇద్దరు భార్యలతో విజయవంతంగా కాపురం చేశాడు. 'సవతి' భార్య వున్నట్లు తెలీకుండానే ఇద్దరు పెళ్ళాల్ని వేరువేరు పట్టణాలలో పెట్టి 'సహజీవనం' చేశాడు ఈ నాదుడు.

ఇంకో భార్య దగ్గరికి వెళ్లేటప్పుడు ఏదో ఒక వంక కావాలికదా!

"ఎక్కడికి వెళుతున్నావు మగడా?" అని భార్య అడిగినందుకోండి.

"న్యూఆర్లియన్స్‌లో జూదానికి వెళుతున్నాను పెళ్ళామా!" అని చెప్పేశాడు.

రూత్‌డేవిస్ అనే భార్య దగ్గర, ఫ్లాసీడేవిస్ అనే భార్యదగ్గరా అదే మాట! ఇద్దరి భార్యల దగ్గిరా అదే మాట! తమ మొగుడు నిజంగానే జూదానికి వెళ్ళి వుంటాడని భావించే ఆ భార్యలు భర్తని నిలదీసి ప్రశ్నించలేదుకూడాలోల!

హోర్టేడేవిస్ అనే ఈ పురుషపుంగవుడు పెద్ద భూస్వామి, ఇక్షాధికారి! ఉండీ, ఉండీ 1988 లో ఒక దుర్ముహూర్తాన ఈ మహానుభావుడు బాల్చీ తన్నేయటంతో రూత్‌డేవిస్‌కి ఫ్లాసీడేవిస్ సవతిని గూర్చీ, ఫ్లాసీడేవిస్‌కి రూత్‌డేవిస్ సవతిని గూర్చీ తెలిసింది.

సవతిపోరు లేకుండా, వాళ్లు 'నువ్వెంతంటే నువ్వెంత'ని జుట్టూజుట్టూ పట్టుకుని కొట్టుకోకుండా బ్రతికివుండగా భర్త ఎలాగూ తెలియనివ్వలేదు. మరణించిన తరువాతకూడా భార్యలకు ఆ పరిస్థితిరాకుండా తన యావదాస్తినీ ఇద్దరికీ సమంగా రాశాడు ఆ పుణ్యాత్ముడు.

తనకోటి డాలర్ల ఆస్తినీ భార్యలకు చెరో 50 లక్షల డాలర్లుకింద వీలునామా రాసి గుటుక్కుమనడంతో భార్యలకు జుట్లు పుచ్చుకునే పరిస్థితి రాలేదు.

ఆ-భార్యలు కూడా తమ ఉమ్మడి భర్త 'రహస్య నైపుణ్యాల'కి మెచ్చుకుంటూనో, నొచ్చుకుంటూనో చెట్టాపట్టాలేసుకుని ఆ ఆస్తిని చెరిసగం తీసుకుని కథని సుఖాంతం చేశారు.

ఎయిడ్స్‌తో బ్రెజిల్ పాప్‌సింగర్ మృతి

రియోడిజెనిరో, జూలై 14: ఎయిడ్స్ వ్యాధితో నాలుగేళ్ళు పోరాడి పోరాడి బ్రెజిల్‌పాప్ సింగర్ కాజుజా నిద్రలో అంతిమశ్వాస విడిచాడు. ఎయిడ్స్‌పై కాజుజా నడిపిన పోరాటం సామాన్యమైనది కాదు. మూడు రోజులుగా కాజుజా శ్వాస అందక ఇబ్బందిపడ్డాడు.

'నొప్పిలేకుండా నిద్రలో ప్రాణం విడవరం ఒకందుకు అదృష్టమే' అని కాజుజా తండ్రి జావో అరౌజా అన్నారు. 32 ఏళ్ళ కాజుజా బ్రెజిల్ ప్రజల ఆదరాభిమానాలను పొందాడు. కాజుజా మరణ వార్త విన్న వందలాదిమంది అభిమానులు సిమోజావో బాటిస్సా చర్చకు వెళ్తూ కనిపించారు.

రైలు-బస్సుఢీ: 27 మందిమృతి

మాస్కో, జూలై 14: లెనిన్‌గ్రాడ్‌కు 320 కి.మీ. దూరంలో ఒక రైల్వేలెవెల్ క్రాసింగ్ వద్ద ఒక బస్సు-రైలు ఢీ కొన్నాయి. ఫలితంగా 27 మంది బస్సు ప్రయాణీకులు చనిపోయారు.

విశ్వదర్శనం

బెనజీర్ ప్రభుతకు 'అసిఫ్' గ్రహణం

కరాచి, జూలై 14: కొన్నిచోట్ల సోదరులు, మరొకచోట తనయులు ఇలా ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరో ఒకరు అధికారస్థానంలో ఉన్నవారిని పదవీభ్రష్టులు చేయడానికి కారణభూతులవుతున్నారు. ఇదిఅన్నిచోట్లా సర్వసాధారణమైంది. చివరకు పాకిస్తాని బెనజీర్ భుట్టోకు కూడా ఇటువంటి గండం తప్పేటట్లు కనబడడం లేదు. అయితే ఇక్కడ ఆమె పిల్లలు ఇంకా చిన్నవాళ్లవడం వల్ల పాపం, ఆ పాత్ర ఆమె భర్త అసిఫ్ అలీ జర్దారీ పోషిస్తున్నారు.

అసిఫ్ వాస్తవానికి కన్‌స్ట్రక్షన్ కంపెనీ యజమానిగా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం వరకు ఆయన 'రాజకీయ రంగ' ప్రవేశం చేయలేదు. ఇప్పుడు కూడా ప్రత్యక్షంగాలేనప్పటికీ పరోక్షంగా అనేక విషయాల్లో ప్రధాన పాత్ర వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. 19నెలల బెనజీర్ ప్రభుత్వానికి 'అసిఫ్ గ్రహణం' పట్టే ప్రమాదం కనబడుతోంది. అనేక ప్రభుత్వ వ్యవహారాలలో తలదూర్చి తనకు, పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ (పిపిపి)కి ఆయన పెద్ద ఎత్తులో ముడుపులు మూటకడుతున్నాడని పలువురు విమర్శిస్తున్నారు.

అధికారపక్ష అధినేతలపై విమర్శలు, ఆరోపణలు వర్షంలా కురవడం సర్వసాధారణమే అయినప్పటికీ అది కష్టకాలంలో కావడంతో పరిస్థితి ఇబ్బందికరంగా పరిణమించడానికి ఇది దారితీస్తుంది. సింధ్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉండి జాతిపరమైన కలహాలు తలెత్తడంతో బెనజీర్ పరిస్థితి సంకటంలో పడింది. కేవలం భారత్‌తో యుద్ధం రాగలదన్న భయంతోటే అధ్యక్షుడు శ్రీ గులాం ఇషాక్ ఖాన్ బెనజీర్ ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయడానికి సందేహించారు.

ప్రతిపక్షాలు మాత్రం బెనజీర్‌మీద, ఆమె భర్తమీద నిశిత ఆరోపణలు చేస్తున్నాయి. అసిఫ్‌ను ప్రతిపక్షాలన్నీ కలసి '10 పెరెసెంట్' అనే పేరుతో ముద్దుగా పిలుచుకొంటున్నాయి. బెనజీర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వారికి '10 పెరెసెంట్' క్రొత్త ఆయుధమైంది. బెనజీర్ బంధుప్రీతి దీనికి మరింత తోడైంది. ఆమె తల్లి బేగంనుస్రత్ భుట్టో ఉప ప్రధానిగా వ్యవహరిస్తుండగా, మామ హకీమ్ అలీ జర్దారీ పార్లమెంటరీ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ అధినాయకుడయ్యాడు. బహుశా ఆ తండ్రికి తన కుమారుని వ్యవహారంపైనే విచారణ జరపవలసిరావచ్చు.

బెనజీర్, ఆమె భర్త కూడా ఈ ఆరోపణలు ఖండిస్తున్నారు. అంతేకాదు, తనపై కుట్రలో ఇది అంతర్భాగమని ఆమె ఆరోపించారు. అంతటితో ఆగక అసిఫ్ ప్రతిపక్షనాయకులమీద, కొన్ని పత్రికల సంపాదకుల మీద పరువునష్టం దావా వేశారు తనమీద ఆరోపణలు నిరూపించాలని, లేనిపక్షంలో 30 లక్షల పౌండ్లు పరిహారం చెల్లించి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సవాల్ చేస్తున్నారు.

అసిఫ్ చేసిన ఈ 'తొందరపాటు' చర్య వల్ల ఆయన 'మిస్టర్‌క్లీన్'గా నిలబడినా బెనజీర్ ప్రభుత్వంలో కొందరు భుజాలు తడుముకొనే పరిస్థితి ఏర్పడవచ్చని ఆమె మద్దతుదారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. బెనజీర్ పార్టీకి చెందిన ఒక వ్యక్తి లండన్‌లో వ్యాపారం చేస్తున్న ఒక పాకిస్తానీ నుండి 9 లక్షల డాలర్లు దోచుకున్నారు. పాకిస్తాన్ చరిత్రలో ఇంత పెద్ద దోపిడీ జరగడం ఇదే ప్రథమం. దోపిడీకి నాయకత్వం వహించిన వ్యక్తి బెనజీర్ భర్తకు సన్నిహితుడని చెప్పడం కావడం వీరి గందరగోళాన్ని రెట్టింపు చేసింది.

బ్రిటన్‌కు చెందిన ఇంటర్నేషనల్ గ్యారంటీ ట్రస్ట్ అనే సంస్థకు ప్రభుత్వం ఇస్లామాబాద్‌లో కొంత స్థలం అమ్మడానికి నిర్ణయించింది. విశేషమేమిటంటే 19 కోట్ల పౌండ్ల విలువచేసే ఈ స్థలాన్ని ప్రభుత్వం కేవలం 6 లక్షల పౌండ్లకే అమ్మాలని నిర్ణయించడం ప్రతిపక్షాలు గొడవను సృష్టించడానికి అవకాశం కల్పించింది. ఇటువంటి అనేక అంశాలు బెనజీర్ సింహాసనానికి చదలు పట్టిస్తున్నాయి.

1990 జర్మనీ సంవత్సరం

వెస్ట్‌బెర్లిన్, జూలై 14: మొన్న ఆదివారం నాడు అర్జెంటీనాపై గెలుపొందిన పశ్చిమ జర్మనీ జట్టు విజయోత్సవాలలో పాలుపంచుకున్న వేలాది మంది జర్మనీ ప్రజలు ఈ సంవత్సరాన్ని జర్మన్ సంవత్సరంగా పేర్కొంటున్నారు. జర్మనీలోని వీధివీధిలో వాడవాడలో ఆనందోత్సాహాలతో నాట్యాలు చేసిన ప్రజలందరూ ఇదే భావనలో వున్నారు. త్వరలో జర్మనీల ఏకీకరణ జరుగనుంది. బహుశ ఈ సంవత్సరాంతానికి అది పూర్తికావచ్చు.

పశ్చిమజర్మనీ, తూర్పుజర్మనీ కోశాగారాన్ని కొన్ని బిలియన్ల ధనంతో నింపివేసింది. అయినప్పటికీ పశ్చిమజర్మనీ కోశాగారపు విలువ ఏ మాత్రం తగ్గలేదు. ఛాన్సలర్ హెల్మట్‌కోల్ అంతర్జాతీయ వ్యవహారాలలో రానురాను మరింత కీలకపాత్ర వహిస్తున్నాడు.

రానున్న ఒలింపిక్స్‌లో పాల్గొనే తమ తమ విడివిడి జట్లను ఒకేజట్టుగా రూపొందిస్తామని జర్మనీ క్రీడాధికారులు పేర్కొంటున్నారు. 2000 సంవత్సరంలో జరుగనున్న సమ్మర్ గేమ్స్ (ఒలింపిక్స్) నిర్వహణకు బెర్లిన్ నగరం సర్వసన్నద్ధం అవుతోంది.

పశ్చిమ జర్మనీ ఫుట్‌బాల్ బోర్డు ఫ్రాంక్‌ఫర్ట్‌బర్ తమ జట్టుకు ప్రపంచకప్ అందించడంతో తూర్పు, పశ్చిమజర్మనీలు రెండింటిలోనూ ఆనందం మిన్నుముట్టింది. 1989 నవంబర్ నెలలో బెర్లిన్‌గోడను బద్దలు చేసిన సందర్భంగా వచ్చిన ప్రజలకంటే ఎక్కువ మంది ప్రపంచ కప్ విజయాన్ని చవిరి తమైన హర్షాతిరేకాలమధ్య జరుపుతున్నారు. నాజీ గతం నుండి ఇంకాపూర్తిగా బయటపడని జర్మనీకి ఈ వీటి సంఘటనలు ఎంతో ధైర్యాన్నిస్తాయని నిర్మాణకతను సాధించి పెడతాయని, గత వైభవాన్ని తిరిగి సంతరింపజేస్తాయని అందరూ భావిస్తున్నారు.

జర్మనీ పశ్చిమతూర్పు జర్మనీలకి వారి సరిహద్దులకి చాలాదూరంగా వైకల్ పోలీసులు ముందు జాగ్రత్తగా, జర్మనీ ప్రపంచ కప్ గెలిచిన వెంటనే వ్యక్తుల నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలకు నాజీ సిద్ధాంతాలు మరిచిపోయినట్లనే ఆరోపణ మీద మ్యూనిచ్ నగర పశ్చిమ సంవత్సరాలలోనే అరెస్టులు నిర్బంధించబడ్డాడు. ఈనే పద్యంలో తూర్పు బెర్లిన్‌లో కొంత మంది మాత్రం, అందరూ చేస్తున్న 'డ్యూచ్‌లాండ్, డ్యూచ్‌లాండ్' అనే నినాదాలకు వ్యతిరేకంగా నాజీ వందనాలు చేయడం కనుపించింది. ఏదిఏమైనా యూరప్‌లో జర్మనీ ఒక శక్తివంతమైన దేశంగా తిరిగి ప్రతిష్ఠింపబడుతుందని హెల్మట్‌కోల్ పేర్కొన్నారు.

భద్రతాపరీక్షకు 'దొంగ'లైన జర్నలిస్టులు

మోంట్‌పెల్లీర్(ఫ్రాన్స్), జూలై 14: దక్షిణఫ్రాన్స్‌లోని ఒక మ్యూజియం నుంచి ఇద్దరు జర్నలిస్టులు ఆగస్టు ఇంప్రెస్ చిత్రపటాన్ని దొంగిలించారు. న్యూ9డైపర్‌ను ఉపయోగించడం ద్వారా పాబర్ మ్యూజియంలోని చిత్రపటాన్ని వారు దొంగిలించినట్లు ప్రాంతీయ దినపత్రిక పేర్కొంది. అయితే వీరు నిజంగా దొంగలని మీరు భావిస్తున్నారా అలా అయితే వప్పట్లో కాలేసినట్లే, ఆ మ్యూజియంలోని కళాఖండాలకు సరిలైన భద్రత లభిస్తోందో లేదో పరీక్ష చేయడానికే వీరీ సాహసానికి పూనుకొన్నారంటే ఆశ్చర్యంగా లేదూ!

ఆ తరువాత గత బుధవారం లారీ మ్యూజియంనుంచి కర్నావాలెట్ మ్యూజియం హెర్‌బర్ట్ మ్యూజియంల నుండి కొన్ని కళాఖండాలు మాయమయ్యాయట. ఇవి కూడా అర్నలిస్టులే తీశారనుకోకండేం. ఇది నిజంగా దొంగలు చేసిన నిర్వాకం.

అయితే అదే రోజున లారీ మ్యూజియం అధికారులు కొన్ని కళాఖండాలు కనిపించట్లేదంటూ ఫిర్యాదు చేశారట. మ్యూజియంకు ముందు నుంచీ గట్టి భద్రత లేక పోయినా దొంగతనం జరిగిన తరువాత తమకు అధికారులు వెంటనే ఆ విషయాన్ని గుర్తించి ఫిర్యాదు చేసినందుకు జర్నలిస్టులు సంతోషించారు. తాము దొంగిలించిన చిత్రపటాన్ని మ్యూజియం అధికారులకు అప్పగించి ఆ గడువాయిలిద్దరూ అసలు సంగతిని వివరించారు. ఇంతకీ అసలు దొంగలు ఎత్తుకుపోయిన కళాఖండాలు ఇంతవరకు దొరకలేదు. ఇవ్వటేకయినా అధికారులు కళ్లుతెరచి మ్యూజియంలకు గట్టి భద్రతను ఏర్పాటుచేస్తారేమో చూడాలి.

స్వదేశంలో అడుగు పెట్టడానికి ముర్తాజాభుట్టో తహ! తహ!

పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో సోదరుడయిన ముర్తాజా భుట్టో స్వదేశానికి తిరిగి రావాలని తహ, తహలాడుతున్నాడు.

జనరల్ జియావుల్ హక్ పాలనలో సైనిక న్యాయస్థానం ఒకటి ముర్తాజాకు శిక్ష విధించింది. ముర్తాజా అప్పటి నుంచి ప్రవాసంలో వున్నాడు. పశ్చిమ ఆసియా, ఐరోపాలలోని వివిధ దేశాలలో తిరుగుతున్నాడు. అతడి పినతండ్రి ముంతాజ్ భుట్టో యిటీవలనే ఏథెన్స్‌లో అతడిని కలుసుకుని చర్చలు జరిపారు.

ముంతాజ్ భుట్టో సింధ్ నేషనల్ ఫ్రంట్ నాయకుడు.

సింధ్ లోతట్టు ప్రాంతాలలోని పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ కార్యకర్తలతో కూడా ముర్తాజా ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నాడట! సింధ్‌కు మరింత ఎక్కువ స్వయం పాలనాధికారాలు కావాలని కోరుచున్న వారిలో ముర్తాజా ఒకరు!

ముర్తాజా భుట్టో స్వదేశానికి తిరిగిరావాలని సిమాండు చేస్తూ జనవరిలో కరాచి గోడల నిండా పోస్టర్లు వెలిశాయి. అయితే ఉగ్రవాద కార్యకలాపాలకుగాను విధించిన శిక్షను ఉపసంహరించినప్పుడే ముర్తాజా పాకిస్తాన్ భూభాగంమీద అడుగుపెట్టడానికి వీలవుతుంది. ముర్తాజాకు క్షమాభిక్ష పెట్టాలంటే పాకిస్తాన్ అధ్యక్షుడు ఘులాం ఇషాక్‌ఖాన్ కొరవ చూపించాలి. బెనజీర్ తన సోదరుడికోసం ఏ మాతం పాటుపడుతుందో చూడాలి.



గోర్బచేవ్ తప్పదిక్కు లేదు

మాస్కో, జూలై 14: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా మిహాయిల్ గోర్బచేవ్ పనిచేస్తే "ప్రజాస్వామికం చట్టబద్ధం" అని రష్యన్ రిపబ్లిక్ అధ్యక్షుడు, తీవ్ర సంస్కరణవాది బోరిస్ ఎలిత్సిన్ అన్నారు.

'అధ్యక్షపదవికి నాకు ఇష్టమైనవారు గోర్బచేవ్ మినహా మరెవ్వరూలేరు. ఆయన ఇంక దేనికీ అనుమతించరు" అని ఆయన వ్యాఖ్యానించారు.

పార్టీనుండి వైదొలగుతున్నట్లు గురువారం పార్టీ 28వ మహాసభలో ప్రకటించిన శ్రీ ఎలిత్సిన్ పార్టీలో సత్వర సంస్కరణలకు బాటలు వేయడంలో యీ సభలు విఫలమైనాయని అన్నారు. బహుళపార్టీ వ్యవస్థలో తాను సి.పి.యు. ఆదేశాలకు తలఒగ్గబోవలేదనే రాజీనామా చేశానని ఆయన అన్నారు.

ఏర్పడిన రష్యన్ పార్టీ ప్రజాస్వామ్యం కొరవడినదని ఆయన అన్నారు. "28వ మహాసభ ముగిసిన తరువాత దానికి మద్దతు ఇవ్వడానికి ప్రజలు పరుగెత్తుకొని వస్తారని నేను భావించడంలేదు" అని ఆయన చెప్పారు.

ఇదిలా వుండగా మితవాది, రష్యన్ పార్టీ నాయకుడు ఇవాన్ పొలొజ్‌కోవ్ పొలిట్‌బ్యూరో సభ్యుడు లిగచేవ్ కాలం మారిందని గుర్తించలేకపోయారని, ఆయనకు పార్టీ కేంద్ర సంఘంలో స్థానంలేదని అన్నారు.

తన నూతన పార్టీకి బలాన్ని సంపాదించడానికే ఆయన యీ వ్యాఖ్య చేశారని భావిస్తున్నారు. దీనికితోడు రిపబ్లిక్‌ల కమ్యూనిస్టు పార్టీలకు స్వాతంత్ర్యాన్ని కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో పార్టీ నియమావళి ఆమోదం పొందడంతో పార్టీలోని మితవాదులకు మరో దెబ్బ తగిలింది. సవరించిన యీ నియమావళి ప్రకారం సి.పి.ఎస్.యు. సిద్ధాంతం, నియమాల పరిధిలో రిపబ్లిక్‌లలోని పార్టీలు తమ స్వంత కార్యక్రమాలు, నియమాలు ఏర్పరచుకోవచ్చు.

ఎలిత్సిన్ వ్యాఖ్య

తిరుగుబాటుదారుల అరెస్టు

లుసాకా,(జాంబియా) జూలై 14: సైనిక తిరుగుబాటుకు యత్నించినందుకు ఒక సైనికాధికారిని ముగ్గురు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక వ్యాపారి ఇంటిని పోలీసులు సోదా చేస్తున్నప్పుడు ఆ వ్యాపారి భయంతో పరిపోయాడు. అతనితో ఇంటిలో మారణాయుధాలు ప్రభుత్వ వ్యతిరేక సభలకోసం పోలీసులు గాలించారు. చనిపోయినతడు సయ్యద్ జఫరుల్‌హాక్ అనే పాకిస్తానీ వ్యాపారని, అతనికి గుండెజబ్బు వుందని అతని మిత్రులు తెలిపారు.

అరెస్టయిన వారిలో జాంబియా వ్యాపారి, మ్యానలుషి అతని సోదరుడు, బ్రిటిష్ శిక్షణ పొందిన సైనిక అధికారి కల్నల్ మ్యానలుషితోపాటు పాకిస్తాన్ వ్యాపారులు మరో ఇద్దరు కూడా అరెస్ట్ అయ్యారు.

వాణిజ్యవీధి

ఎన్.ఆర్.ఐ.లపట్ల నిర్లక్ష్యం తగదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 14: ప్రవాసభారతీయులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నాయని సౌదిఅరేబియా ఇండియన్ ఫోరం అధ్యక్షుడు శ్రీ ఎం.డి.బాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన గురువారం నాడిక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ప్రవాసభారతీయులకోసం కేంద్రంలో ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని చట్ట సభల్లో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

పదకొండు లక్షల మంది ప్రవాసభారతీయులు ఉన్నప్పటికీ వారిని పట్టించుకోకపోవడం శోచనీయమని శ్రీ బాకర్ అన్నారు.

ఈ నెల మూడవ తేదీన కేంద్రక్యాబినెట్‌తో ప్రవాసభారతీయులపై తీసుకొన్న నిర్లక్ష్యంకూడా సరియైనదికాదని, ఈ నిర్లక్ష్యంవల్ల విదేశీమారక ద్రవ్యం కోల్పోయే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రవాసభారతీయులు ఎనమిదివందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీ బాకర్ తెలిపారు.

పదకొండుకోట్ల ప్రవాసభారతీయులలో రెండువందల యాభైవేల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారున్నారని, వీరిలో నూటముప్పై వేలమంది సౌదిఅరేబియాలో వున్నారని పరిస్థితిగతులు తెల్సుకోవడానికి 12 సంవత్సరాలకాలంలో ఒకే ఒకసారి ఒక రాష్ట్రప్రభుత్వబృందం పర్యటించిందని శ్రీ బాకర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవాస భారతీయులకోసం ఎన్నో పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, అవి అమలుచేయడంలో చిత్తశుద్ధి చూపడంలేదని శ్రీ బాకర్ విమర్శించారు.

వచ్చేనెల 11, 12 తేదీలలో జిద్దాలో జరిగే సౌది అరేబియా ప్రవాసభారతీయుల సదస్సుకు ముఖ్యమంత్రి డా.ఎం. చెన్నారెడ్డిని ఆహ్వానిస్తున్నామని శ్రీ బాకర్ తెలిపారు.

ప్రవాస భారతీయులకోసం విదేశీ వ్యవహారాశాఖకోసం విదేశీవ్యవహారాలశాఖలో ఒక ప్రత్యేక విభాగం ప్రారంభిస్తున్నట్లు కేంద్రమంత్రి శ్రీ ఇంద్రకుమార్ గుజ్రాల్ ప్రకటించినప్పటికీ, ఈ ప్రత్యేక విభాగంలోనే సమస్యలు తీరిపోవని ఆయన అన్నారు.

ప్రవాస భారతీయులు తెచ్చుకొనే బంగారానికి సరైన సమ్మతో అనుమతించాలని, వృత్తిపరమైన అత్యాధునాతనమైన పరికరాలు దిగుమతి చేసుకోవడానికి అనుమతించాలని, ప్రవాసభారతీయుల ఆస్తిపన్ను విధానాన్ని సవరించాలని, కార్ల దిగుమతి చేసుకునేందుకు అనుకూల వాతావరణం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

విదేశీమారకద్రవ్య అకౌంట్లను అనుమతించాలని, విదేశాలలో సంపాదించినవాటిని భారత ఆర్థిక వ్యవస్థను గుణంగా రక్షణకల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

హైదరాబాదువిమానాశ్రయానికి అంతర్జాతీయగుర్తింపుకావాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హైదరాబాదు, కేరళలోని కొచ్చిన్, త్రివేంద్రం విమానాశ్రయాలను అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ట్రావెలింగ్ ఎజెన్సీలుగా గుర్తించాలని శ్రీ బాకర్ డిమాండ్ చేశారు.

మూడు విమానాశ్రయాల నుండి విదేశాలకు నేరుగా ప్రయాణసౌకర్యం ఏర్పడవలసిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు.

3000 శతకోట్ల డాలర్లు దాటిన ప్రపంచవాణిజ్యం

న్యూఢిల్లీ, జూలై 14: ప్రపంచ వాణిజ్య సరుకుల వ్యాపారం 3000 శతకోట్ల డాలర్లు దాటి నూతన రికార్డు సృష్టించబడింది. 1985లో ప్రపంచ వాణిజ్యం 2000 శతకోటి డాలర్లుగా వున్నది. 1989 లో 7.5 శాతం పెరిగింది.

గత ఏడాది వర్ధమాన దేశాల నుండి ఎగుమతుల విలువ 12 శాతం పెరిగింది. ఇది అభివృద్ధి చెందిన దేశాల నుండి ఎగుమతుల పెరుగుదలరేటుకు రెండింతలు. వర్ధమాన దేశాలు కంటే అభివృద్ధిచెందిన దిగుమతులను కూడా కొద్దిగా పెంచుకున్నాయి.

డిపాజిట్ల సేకరణలో ఎస్.బి.ఐ. రికార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 14: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ 2000కోట్లు పైచిలుకు డిపాజిట్లను సేకరించి బ్యాంకింగ్ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించింది. ఈ ఏడాది దేశంలోని మరికొన్ని ప్రాంతాల్లో కొత్తగా 25 శాఖాల్ని ప్రారంభించటానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సంకల్పించింది.

నిన్న రాత్రి జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ.కె.భట్టాచార్య మాట్లాడుతూ పై విషయాల్ని పేర్కొన్నారు. గత ఏడాది రు. 1659.22 కోట్ల డిపాజిట్లు వుండగా అది ఈ ఏడాదికి రు. 2091.36 కోట్లకు చేరుకున్నాయని శ్రీ భట్టాచార్య తెలిపారు. డిపాజిట్ల సేకరణలో తాము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సమంగా పురోగమిస్తున్నామనీ, ఈ ఏడాదిప్రవాస భారతీయుల డిపాజిట్లు రు.39.71 కోట్లకు పెరిగాయని ఆయన తెలిపారు.

గత ఏడాదితో పోల్చితే వ్యవసాయ రంగానికి రుణాల కోటాను పెంచటం జరిగిందనీ, నిరుడు రు.266.29 కోట్లు ఇచ్చామని ఆయన చెప్పారు. పౌక ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్రం ఆదేశాల మేరకు తమ బ్యాంకు పది వేల లోపు రుణాలను మాఫీ చేసిన కారణంగా రెండులక్షల 32 వేల మంది, రైతులు లాభపడినారనీ, రమారమి రు. 70 కోట్లమేరకు తాము మాఫీ చేశామని శ్రీ భట్టాచార్య తెలిపారు.

చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకొనే 64 వేల మంది పౌత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రు.212.44 కోట్ల వరకు ఆర్థికసహాయం చేశామనీ, చేతివృత్తి పని వారికీ గ్రామీణపరిశ్రమలు, కుటీరపరిశ్రమలు నెలకొల్పదలచిన వారికి రు.11.60 కోట్ల వరకు రుణాలనిచ్చామని ఆయన తెలిపారు. విద్యావికులైన నిరుద్యోగులకు స్వయం ఉపాధిపథకం కింద రు.41.33 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు కూడ ఆయన తెలిపారు.

డిపాజిట్ల సేకరణలో రికార్డును అధిగమించిన తమ బ్యాంకు రు. 5.80 కోట్ల లాభాన్ని ఆర్జించిందని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణాభివృద్ధికి కూడ తమ బ్యాంకు పాటుపడుతున్నదనీ, ఈ మేరకు 4810 గ్రామాలను తమ బ్యాంకుచే పట్టి రు.104.89 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించదలచిందని ఆయన పేర్కొన్నారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు యాజమాన్యం కింద శ్రీ సరస్వతి గ్రామీణబ్యాంకు, శ్రీరామ గ్రామీణ బ్యాంకులు, శ్రీ శాతవాహన గ్రామీణ బ్యాంకు, గోల్కొండ గ్రామీణ బ్యాంకులు నాలుగునీ, వీటిలో శాతవాహన శ్రీరామ గ్రామీణబ్యాంకులు లాభాలబిళలో పయనిస్తున్నాయని శ్రీ భట్టచార్య తెలిపారు.

గత ఏడాది తాము కొత్తగా 36 బ్రాంచీలను ప్రారంభించామనీ, వీటిలో 31 గ్రామీణ ప్రాంతాల్లో, రెండు పట్టణాలలో మూడు మెట్రోపాలిటన్ నగరాలలోనని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభించనున్న 25 శాఖల్లో పదహారింటిని ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభిస్తామని ఆయనన్నారు.

విల్సన్ ఇండియా

విల్సన్ ఇండస్ట్రీస్ ఇన్‌కా భాగస్వామ్యంతో విల్సన్ ఇండియా లిమిటెడ్ 1984లో నమోదయింది. భవన నిర్మాణ సామాగ్రి, వాష్‌బేసిన్స్, కిచెన్ సింక్స్, బాత్‌టబ్స్ మొదలయినవి తయారవుతున్నాయి. తగిన మార్కెటింగ్ నడుపాయాలను, డీలర్ల నియామకం నెట్‌వర్క్‌ను యాజమాన్యం కల్పిస్తున్నది. ఎగుమతి బేరాలు బాగా లభించాయి. ఖర్చు తగ్గింపుకు చర్యలు తీసుకోబడినవి. మధ్యప్రాచ్యం, ఐరోపా, ఆస్ట్రేలియా తదితర సంపన్న దేశాలలో మార్కెట్ లభిస్తుందని గుర్తించబడింది.

డెక్కన్‌క్లబ్ కార్యవర్గం

సికిందరాబాద్‌లోని డెక్కన్ క్లబ్ మేనేజింగ్ కమిటీ నూతన కార్యవర్గం:-

అధ్యక్షుడు: డి.ఎన్.గుప్తా, గౌరవ కార్యదర్శి: కె.పి. శ్రీరామ్, గౌరవ కోశాధికారి: అలకంటి సుధాకర్, కార్యవర్గసభ్యులు: ఎ. నారాయణ్, అర్జున్ సింగ్, ఎస్.కె. అగర్వాల్, లెస్లీసోల్మన్

ఆకాశవాణి,
హైదరాబాద్ కేంద్రం
'జీ వ న రే ఖ'
ఆరోగ్యభాగ్యాన్ని పెంపొందించే ప్రత్యేక సీరియల్ కార్యక్రమం ఈరోజు ఉదయం-ప్రతి ఆదివారం ఉదయం 8గం.30ని.లకు హైద్రాబాద్-ఎ కేంద్రం నుంచి 406.5మీ. 738 కి.హె.పై ప్రసారమవుతుంది.
ఈ కార్యక్రమం ప్రతి గురువారం సాయంత్రం 7గం.05 ని.లకు హైద్రాబాద్ బి కేంద్రం నుంచి 217.0 మీ. 1377 కి.హె.పై పునఃప్రసారం అవుతుంది.
ఈ రోజు జీవనరేఖ పథ్నాలుగవ భాగం 'ఆహారం' వినండి.
ఈ కార్యక్రమం ఆకాశవా

కనుమరుగవుతున్న క్రమశిక్షణ

ఇప్పుడు సర్వే సర్వత్రా రాజకీయ క్రమశిక్షణా రాహిత్యం అన్ని పార్టీలకు, అన్ని ప్రభుత్వాలకు అరిష్టంగా తయారైంది. విలువల ప్రాతిపదిక రాజకీయాలు గురించి అందరూ వల్లిస్తున్నారు. విలువలు ఇతరులకేగానీ తమకు కాదనే ధోరణి వ్యక్తమవుతోంది. రాజకీయ విష పరిమాణాలు వ్యాపిస్తున్నాయి.

కేంద్రంలో రాజ్యం చేస్తున్నది నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వమైనా అది అతుకుల బొంత ప్రభుత్వమని చెప్పక తప్పదు.

భాగస్వామ్య షర్తులలో ఎవరికి కోపం వచ్చినా, ఆగ్రహం వచ్చినా దాని ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌కు, ఉప ప్రధానమంత్రి శ్రీ దేవీలాల్‌కు విభేదాలు వచ్చాయని ఇవాళ వార్త వస్తే, ఇద్దరి మధ్య దోస్తీ కుదిరిందని రేపు వార్త వస్తుంది. ఉప ప్రధాని, ప్రధానమంత్రి నిర్ణయాలను, విధానాలను దుయ్యబట్టడం చూస్తున్నాము. జనతాదళ్ పార్లమెంట్ సభ్యులే బాహాటంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని విమర్శిస్తున్నారు. ఒక మంత్రిపై అదే శాఖలో పనిచేసే సహాయ మంత్రి ఫిర్యాదు చేస్తున్నారు. ఒక మంత్రి వైఖరికి మరో మంత్రి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా క్రమశిక్షణా రాహిత్యానికి తార్కాణం మాత్రమే.

కేంద్రంలో ఒక మంత్రి తమ నాయకుడైన ప్రధాన మంత్రిని విమర్శించాలంటే, మంత్రిగా కొనసాగుతూ విమర్శించే నైతిక హక్కు ఉండదు. ఒక ఎం.పి. పార్టీ ప్రభుత్వ విధానాలను తప్పు పడితే, పార్టీలో కొనసాగడం కూడా తగదు. పార్టీ పదవికి రాజీనామా చేసి మాత్రమే యథేచ్ఛగా విమర్శలు కురిపించవచ్చు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా అందరికీ ఇవే కొలమానాలు వర్తిస్తాయి. కేంద్రంలో ఉన్న పరిస్థితికి రాష్ట్రంలో ఉన్న పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అయితే, అక్కడ మైనారిటీ ప్రభుత్వం, ఇతర పార్టీలపై ఆధారపడి పని చేస్తున్నది.

రాష్ట్రంలో కాంగ్రెస్(ఐ) ఖచ్చితమైన మెజారిటీతో ఎన్నికై రాజ్యం చేస్తున్నది. ఇతరుల బలంపై ఆధారపడవలసిన పరిస్థితి ఇక్కడ లేదు. అటువంటప్పుడు ఇక్కడ ఏమీ జరుగుతుందనేది ప్రధానం. ముఖ్యమంత్రి డా. ఎమ్. చెన్నారెడ్డి అనారోగ్య కారణాలవల్ల న్యూయార్క్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఇక్కడ లేని తరుణంలో విరుచుకుపడ్డ పార్టీ అసంతృప్తి వాదుల చర్యలు దాదాపు నిలిచిపోయాయి. ఇందుకు కాంగ్రెస్ అధిష్టానవర్గాన్ని అభినందించక తప్పదు. డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రంలో లేని సమయంలో తల ఎత్తిన అసంతృప్తి వల్ల, పరోక్షంగా ఆయనవల్ల ప్రజల్లో సానుభూతి మరింత పెరిగింది.

అన్నీ ఒక ఎత్తు అయితే, రాష్ట్ర మంత్రులు శ్రీ జి.వి. సుధాకరరావు, శ్రీ సంగీత వెంకటరెడ్డి, ఇటీవల రోజుల్లో చేసిన ప్రకటనలు మరో ఎత్తు. వీరిద్దరూ కూడా డా. చెన్నారెడ్డి నాయకత్వంపై ధ్వజమెత్తినవారే! ప్రజాస్వామ్య రీతిలో ధ్వజమెత్తడం తప్పు కాదు. వారు అనుసరిస్తున్న పద్ధతి మాత్రం సక్రమంగా వున్నట్లు ఎవరూ అంగీకరించరు. రాజ్యాంగ రీత్యా ప్రమాణం చేసిన మంత్రి వర్గంలో చేరినవారు, ప్రభుత్వ విధానాలు విమర్శించడంలో ఔచిత్యం కన్పించదు. అలా చేయటం సమంజసం కాదు, రాజ్యాంగ విహితము కాదు.

మంత్రిగా వుండి, ప్రభుత్వ విధానాలు విమర్శించడం శోచనీయమే కాక తగని పని. మంత్రిపదవి నుండి వైదొలగి లోపాలను ఎత్తి చూపడం ఉత్తమ ప్రజాస్వామ్య లక్షణం. వారు ఆ పని చేయటం లేదు. శ్రీ సుధాకరరావు, ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిపై చేసిన ఆరోపణలు, ఆయన వున్న హోదాలో చెయ్యవలసినవి కావు. ఆయన దేశంలో లేనప్పుడు చేయవలసిన ఆరోపణలు కావు. నక్సలైట్ వైఖరిలో గానీ ముఖ్యమంత్రి ఆరోగ్యం గురించిగానీ వారు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వంలో కొనసాగుతూ చేయవలసినవి కావు. దీనికి ఆయనలో గూడు కట్టుకున్న ఆందోళన, రాబోయే పరిమాణాల వల్ల ఆవేదన కారణం కావచ్చు.

వృత్తి రీత్యా ప్రొఫెసర్ అయిన శ్రీ సుధాకర్‌రావు తాను మేధావినని స్వయంగా ప్రకటించుకున్నారు. తాను అసంతృప్తి వాదిని కానని అన్నారు. కాని, అసంతృప్తి వాదులకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఇది పార్టీని అస్థిరత్వం చేయడానికి ఉద్దేశించిన భావం కాదా? అని ఎవరైనా ప్రశ్నించగలరు.

వ్యాఖ్యలకు ఆయన ఎన్నుకున్న సమయం ఇది కాదని ఎవరికైనా అనిపిస్తుంది. ముఖ్యమంత్రి ఎవరినీ సంప్రదించరనే భావాన్ని ఆయన ప్రజల దృష్టిలో కల్పిస్తున్నారు. డా. చెన్నారెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుండీ ఆయన అవలంబిస్తున్న వైఖరి, కూలంకషంగా జరుపుతున్న చర్చలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

ముఖ్యమంత్రి వద్ద ఎవరూ చర్చించలేని పరిస్థితులు ఇప్పుడు రాష్ట్రంలో లేవు. ప్రతివారు చెప్పింది ఆయన ఎక్కువ ఓపికతో, ఎక్కువ సేపు వింటున్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ 25వ తేదీకి రాష్ట్ర రాజధానికి తిరిగి వస్తారు. ఆయన వచ్చిన తర్వాతమంత్రివర్గ విస్తరణ తప్పదు. మంత్రివర్గ పునర్నిర్మాణంలో కొందరి పదవులకు ఎసరు పెట్టటం కూడా జరుగుతుందని అనుకుంటున్నారు. అయితే అసంతృప్తి వీరులు మాత్రం ఎ.ఐ.సి.సి. నుండి ముఖ్యమంత్రిపై వత్తిడి తీసుకు రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు, చేస్తున్నారు. డా. చెన్నారెడ్డి ఈసారి మాత్రం కరుగ్గా వ్యవహరిస్తారని, ఎటువంటి వత్తిడికీ లొంగబోరని ఆయన సన్నిహితులు అంటున్నారు.

ఎవరికి పదవి వుంది, ఎవరికి లేదనేది ముఖ్యం కాదు. పార్టీ క్రమశిక్షణతో లేకపోతే పొంచి ఉన్న శత్రువును ఎదుర్కోవడం కష్టం. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరచడానికి, అప్రతిష్ట పాలు చేయడానికి ప్రతిపక్షాలు తమ శక్తియుక్తులను కేంద్రీకరించి యున్నాయి.

అవసరమొస్తే, రాజ్యాంగ రీత్యా వేటువేయటానికి కూడా ప్రతిపక్షాలు సన్నద్ధమై వున్నాయి. ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి పాలకపక్షంలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

అంతే కాని ఎవరికివారు యథేచ్ఛగా ప్రవర్తిస్తే ప్రతిపక్షాలకు మరింత ఊపిరి పోసినట్లు అవుతుంది. 1983 పరిస్థితులు పునరావృతమవుతాయని అనిపిస్తున్నది. తరచు నాయుత్వాలను మార్చినందువలన నేర్చుకున్న గుణపాఠాలను అప్పుడే విమర్శిస్తే కాంగ్రెస్(ఐ) పార్టీని రాష్ట్రంలో ఎవరూ రక్షించలేరు. నాయకులు కొందరు అనుసరిస్తున్న ధోరణులకు కార్యకర్తల మద్దతు లేకపోవటం వలననే పరిస్థితులు విషమించలేదు.

పరస్పర కలహాలవల్ల పార్టీగాని ప్రభుత్వంగానీ సాధించగలిగేది ఏమీ వుండదు. ఈ నగ్నసత్యాన్ని విస్మరిస్తే పార్టీ తిరిగి అధోగతి పాలవుతుంది. ఆ పరిస్థితి ఏర్పడకుండా చూడవలసిన కర్తవ్యం, బాధ్యత కూడా అధిష్టానవర్గంపై ఉంది.

-ఎన్. పాపయ్యశాస్త్రి

రాచనగరు రాజకీయం

రసేది ఇప్పుడు అందరూ వ్యక్తం చేస్తున్న అనుభవం ముఖ్యమంత్రి పైన, ప్రభుత్వ విధానాలపైన సూటి పోటి మాటలతో విమర్శలు చేస్తున్న మంత్రి శ్రీ సుధాకరరావుకు ఆ పదవిలో వుండే నైతిక హక్కు ఉన్నదా? అనేది ఆచార్యుడుగా ఆయన ఆలోచనకే వదిలి వేయవలసిన వుంటుంది. మీడు మిక్కిలి శ్రీ సుధాకరరావు రాజకీయ శాస్త్ర కోవిదులు. ప్రజాస్వామ్య ఉచితానుచితాలు గురించి ఆయనకు ఎవరూ పాఠాలు చెప్పవలవరం లేదు.

శ్రీ సుధాకరరావు మాత్రం ముఖ్యమంత్రి న్యూయార్క్ నుంచి తిరిగి వచ్చాక మాత్రమే, కొత్త ఢిల్లీ వెళ్ళి, అధిష్టాన వర్గానికి తమ గోడు తెలియజేస్తామన్నారు. సహకారాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి ఇంతకు ముందే ఢిల్లీ వెళ్ళి, అధిష్టాన వర్గాన్ని ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకు వచ్చారు. ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డితో విభేదాలు లేవన్నారు.

మంత్రివర్గం నుండి రాజీనామా చేసే ప్రశ్నే లేదన్నారు. తిరిగి వచ్చిన తర్వాత శ్రీ వెంకటరెడ్డి తమ మనసు మార్చుకున్నట్లు కనిపిస్తుంది. డా. చెన్నారెడ్డి మంత్రివర్గంలో ఇమడలేకపోతున్నామని శ్రీ వెంకటరెడ్డి బహిరంగంగానే చెబుతున్నారు.

కొద్ది రోజుల్లోనే ఆయనలో ఇంత మార్పు ఎందుకు వచ్చింది? మంత్రివర్గ పునర్నిర్మాణంలో పదవి పోతుందని భయమా? అందుకోసం నలుగురిలో నగుబాటు కాకుండా, ముందుగానే తప్పుకుంటే, గౌరవం నిలబడుతుందని భావమా? మంత్రివర్గంలో వుంటూ ముఖ్యమంత్రి నక్సలైట్ సమస్య పరిష్కారంలో విఫలమయ్యారని, ఇప్పుడు రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ఓడిపోతుందని శ్రీ వెంకటరెడ్డి జోస్యం చెప్పడం, ప్రజల్లో పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేస్తుందా? ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసం తగ్గించదా? బహిరంగంగా ఈ విధమైన ప్రకటన చేయటం తగునా? ఆయన ఆలోచించుకోవాలి.

ఏడు సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ విధానాలతో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్‌లో నాయకులుగా చెలామణీ అవుతున్న జిల్లా స్థాయి నాయకులు చేస్తున్న ప్రకటనలు ప్రజలకు రుచించడం లేదు. స్వార్థ రాజకీయ ప్రమోజనాలను ఆశించి పార్టీ మనుగడకే ప్రమాదం సృష్టించేవారిచర్యలను ప్రజలు సహిస్తారా అనే విషయం ఇప్పుడు తేలదు. దానికి తిరిగి అవకాశం రావాలి. ప్రజలు తెలుగుదేశం పాలనతో విసుగెత్తి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారనే విషయాన్ని నాయకులయినవారు గ్రహించాలి.

ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయడం విజ్ఞత కాదు. అనుచితమైన రీతిలో రాష్ట్ర నాయకత్వంపై ధ్వజమెత్తి ప్రజల ఆమోదముద్ర వుంటుందనుకోవడం అవివేకం కాగలదు. స్వప్రయోజనాలకోసం, పార్టీని, పార్టీ ప్రభుత్వాన్ని అపహాస్యం పాలు చేయటంలో ఔచిత్యమేమిటి? అయితే ఇంతటి వైవిధ్యాలను, వైరుధ్యాలను కడుపులో పెట్టుకోగల శక్తి కాంగ్రెస్(ఐ) పార్టీకి ఎప్పటి నుండో వుంది. ఇప్పుడు కొందరు లేవనెత్తుతున్న సిద్ధాంత, రాద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు. అనలు మురా రాజకీయాలు కాంగ్రెస్(ఐ) పార్టీ వారికి జన్మహక్కు.

ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న విషమ సమస్యలన్నింటికీ, ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ జరిపే మూడు రోజుల రాష్ట్ర పర్యటనలో విరుగుడు లభిస్తుందని కాంగ్రెస్(ఐ) వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఇంకా స్వదేశానికి రాకపోయినప్పటికీ డా. చెన్నారెడ్డి ఆమోదంతోనే శ్రీ రాజీవ్‌గాంధీ 16వ తేది నుండి కోస్తా జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఆ సమయంలో కాంగ్రెస్‌వాదులు కొందరు పార్టీని బలహీన పరచడానికి చేస్తున్న చర్యలను ఆయన మందలించగలరని అనుకుంటున్నారు.

ముఖ్యమంత్రి వచ్చిన తర్వాత పి.సి.సి. కొత్త అధ్యక్షుని నియామకం జరుగుతుంది. డా. చెన్నారెడ్డికి అనుకూలంగా వుండే వ్యక్తికే పి.సి.సి. పీఠం లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, పి.సి.సి.(ఐ) మధ్య సమన్వయం అవసరం. , అటువంటప్పుడు ముఖ్యమంత్రిని కాదని మరో వ్యక్తికి ఎ.ఐ.సి.సి. పి.సి.సి. అధ్యక్ష పదవిని ఇవ్వబోరని స్పష్టం అవుతుంది. అయితే అసంతృప్తి వాదులు మాత్రం పి.సి.సి. అధ్యక్ష పదవి తమ వర్గానికిలభించేటట్లు చేసుకుంటానికి ప్రయత్నిస్తున్నారు.

విశాలభారతం

జమ్మూ, జూలై 14:

కాశ్మీరులోయలో కాశ్మీరీ ముస్లింలపై భద్రతాదళాలు జరిపిన అత్యాచారాల విషయంలో మానవహక్కుల సంఘాలు, ప్రపంచంలోని మేధావులు జోక్యం చేసుకోవాలని డిమాండుచేసిన 137 మంది ప్రభుత్వ అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ఈమేరకు ప్రభుత్వం వారందరికి లేఖలద్వారా తెలియజేసింది. ఇందులో ఐ.ఎ.ఎస్. అధికారులుకూడా ఉన్నారు.

శ్రీనగర్‌లో గురువారం జరిగిన ఉన్నత్స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారుల ప్రవర్తన యెడల ప్రభుత్వం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తూ హెచ్చరించాలని నిర్ణయించింది.

ప్రభుత్వ అసంతృప్తిని, హెచ్చరిక సందర్భాన్ని ప్రతి అధికారి వార్షిక కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో జతచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

కాశ్మీరీ అధికారులకు హెచ్చరిక

కాశ్మీరులోయలో గతరాత్రినుండి జరిగిన ఘటనలలో ఉగ్రవాదులు ముగ్గురు వ్యక్తులను చంపివేశారు. ఇదిఇలా ఉండగా "అమలదీరుల దినం" జరపాలని ఉగ్రవాదులు పిలుపు ఇచ్చినందువల్ల శ్రీనగర్ నగరంలో శుక్రవారం కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూని ఉల్లంఘించి ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చారని అధికార ప్రతినిధి తెలిపారు. నగరంలో కర్ఫ్యూను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. అదనపు సైనిక బలగాలనుకూడా నగరానికి రప్పించారు.

దక్షిణ కాశ్మీర్‌లోని అనంతనాగ్ శివార్లలో ఉగ్రవాదులు ఒక వ్యక్తిని కాల్చి చంపారు. మిగతా ఇద్దరిని పాంద్వారా ప్రాంతంలో గత రాత్రి ఉగ్రవాదులు తుపాకులతో కాల్చి చంపివేశారు.

ఇదిఇలా ఉండగా, జమ్మూ, కాశ్మీర్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎమ్. ఎస్. సబేర్‌వాల్‌ను బదిలీ చేశారు.

శ్రీ మిర్యేక్ మౌల్వీ ఫరూఖ్ హత్య సందర్భంగా ప్రజలపై సి.ఆర్.పి.ఎఫ్. దళాలు కాల్పులు జరిపి 47 మందిని చంపివేసినదాంట్లో శ్రీ సబేర్‌వాల్ ప్రోత్సాహం ఉన్నదని ఆ సంఘటనపై విచారణ జరిపిన సంఘం అభిశంసించినందున ఈ బదిలీ జరిగింది. ఆయనకు బొంబాయి సమీపంలోని మజ్‌గామ్ ఓడరేవుల చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్. ఎస్. అలీని కూడా ప్రభుత్వం బదిలీచేసింది.

గురుదేవ్‌సింగ్ కేసు

పంజాబ్ హైకోర్టుతీర్పు న్యాయమయినదిగాలేదు

గురుదేవ్‌సింగ్ డిటెన్షన్ కేసులో పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జె.ఎస్. కాహ్లాన్ ఇచ్చిన తీర్పు న్యాయంగాలేదని తోస్తున్నది. సింగ్‌ను అక్రమంగా 53 రోజులు నిర్బంధంలో వుంచి హింసించినట్లు హిస్సార్ జిల్లా జడ్జి శ్రీ ఎ.ఎస్.గార్గ్ స్పష్టంగా హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. హోం మంత్రి శ్రీ సంపత్‌సింగ్ కొందరు అధికారులు ఇందుకు బాధ్యులని ఆరోపించారు.

పోలీసు అధికారులపైన సంపత్‌సింగ్ పైన వ్యాఖ్యలను హైకోర్టు కొట్టివేసింది. పైగా జిల్లా జడ్జి అభిప్రాయాలను నమ్మనీలలేదని తెలిపింది. ఎస్.ఎస్.పి. తోమార్‌కు అధికారం ఇచ్చినట్లు విశదమయిందని, ఏం చేసినా ఎలా చేసినా చెల్లాలేదన్న ధీమా ఆయనకు కలిగిందని శ్రీ గార్గ్ పేర్కొన్నారు. బహుశ: ఆ అధికారిని చూస్తే ఎవరికైనా ప్రాణభయమాదం తథ్యమన్నభావం కలుగుతుందని అలా ప్రవర్తించాడని శ్రీ గార్గ్ స్పష్టం చేశారు.

తోమార్‌కు కోర్టు అంటే గౌరవం లేదు. సభ్యసూత్రాలు పాటించడు. ఎలువలను గమనించడు. చాలా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించాడు. చట్టానికి అతీతుడనని ఆయన భావం.

హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ జిల్లా జడ్జి న్యాయవిచారణ సాగించారు. జడ్జి వ్యతిరేకాభిప్రాయం వ్యక్తం చేసినా హైకోర్టు చర్య గైకొనలేదు.

ఏదయినా దర్యాప్తు సాగుతున్నప్పుడు ఎవరి పరువు ప్రతిష్ఠలయినా దెబ్బతింటే ఆయన సంజాయిషీ చెప్పుకునే అవకాశం ఇవ్వడం సత్సంప్రదాయం. ఈ కేసులో సంపత్‌సింగ్ ప్రతివాదికాదు. కనుక ఆయనకు నోటీసు ఇచ్చివుండవలసింది.

రాంకిషన్, ఎస్.ఐ. వందర్‌సింగ్‌లకు సమన్లు పంపిన విషయాన్ని హైకోర్టు గమనించనేలేదు. వారిద్దరు జిల్లా జడ్జి ఎదుట హాజరై వాగ్మూలం ఇవ్వగా సమోదు అయింది.

హోంమంత్రి పాత్రపై జిల్లాజడ్జి వ్యాఖ్యానిస్తూ అడ్వకేటు సతేంద్రపాల్‌సింగ్ సాక్ష్యాన్ని ప్రస్తావించారు. గురుదేవ్‌సింగ్‌ను వదిలివేయాలని సతేంద్రపాల్ కోరగా తోమార్ సమాధానమిస్తూ గురుదేవ్ ఆరోగ్యంగా, కులాసాగా నిర్బంధంలో వున్నారని తెలిపారు. దర్యాప్తులు పూర్తివగానే విడుదల చేస్తామని సంపత్‌సింగ్ జవాబిచ్చారని పేర్కొన్నారు.

పోలీసు నివేదికను జిల్లా జడ్జి విశ్వసించలేదు. అదంతా తప్పుల తడికగా వర్ణించారు.గురుదేవ్‌ను అక్రమంగా ఇంట్లోంచి లాక్కెళ్లి 53 రోజులు అక్రమ నిర్బంధంలో వుంచినట్లు స్పష్టం చేశారు.

జనతాదళ్ ఎమ్మెల్యేలను కొనాలని అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రయత్నించిందని ఆ వ్యవహారంలో గురుదేవ్ ప్రమేయం వుందని ఒక వార్త అందింది. గురుదేవ్‌ను ఇన్‌స్పెక్టరు సుఖదేవ్‌సింగ్ రాజా సతేబాద్‌లో అతని నివాసం నుంచి సెప్టెంబరు 5 న తీసుకెళ్లి 28 న వదలిపెట్టారు. అప్పటికి దర్యాప్తు ఉత్తర్వు జారీ అయి 10 రోజులయింది. గురుదేవ్ వయసు 66 ఏండ్లు. ఇంతలో తన తండ్రిజాడ తెలియక గురుదేవ్ కుమారుడు స్వరణ్‌సింగ్ హైకోర్టులో రిట్ పేయగా జిల్లా జడ్జిని దర్యాప్తు చేయవలసిందిగా హైకోర్టు ఆదేశించింది. నిర్బంధంలో వుండగా గురుదేవ్‌కు టీడీలు వేసినట్లు జడ్జి తెలిపారు. సెషన్స్‌జడ్జి తీర్పును వ్యాఖ్యానించిన హైకోర్టు త్రోసిపుచ్చింది. పోలీసు అధికారులు గురుదేవ్‌ను అక్రమ నిర్బంధంలో వుంచారనడం సరయినమాటకాదని హైకోర్టు తీర్పులో పేర్కొన్నది. మంత్రి సంపత్‌సింగ్, పోలీసు అధికారులకు వ్యతిరేకంగా ఎంతోబలమయిన సాక్ష్యాధారాలు కనపించినా వారిపై జిల్లా జడ్జి వ్యాఖ్యానిస్తే హైకోర్టు కొట్టివేయడం చూస్తే అధికారంలో వున్నవారిని కాపాడడమే హైకోర్టు ఇక్కడగా పెట్టుకున్నదన్న ఆరోపణ చర్చనీయాంశంగా మారగలదని చెప్పవచ్చు.

ప్రభుత్వసంస్థలపై వేటు

న్యూఢిల్లీ, జూలై 14:

ఈ ఏడాది బడ్జెట్‌లోని లోటును భర్తీ చేయడానికి అనవసరవ్యయాన్ని తగ్గించుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రణాళికాబద్ధంగాలేని వ్యయాన్ని తగ్గించుకున్నట్లయితే బడ్జెట్‌లో లోటు భర్తీ చేయవచ్చునని ప్రభుత్వం పార్లమెంటులో ఒక ప్రకటన చేసింది. ముందు ముందు ఆర్థికపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది వచ్చే వర్షాకాలం సమావేశాలకు ముందుగానే నిర్ధారించుకోవాలని ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ సూచించారు. ఈ మేరకు ఆర్థికశాఖ మంత్రివర్గానికి కొన్ని సూచనలు చేయాలని ఆయన అన్నారు.

అన్ని మంత్రిత్వశాఖలకు 10 శాతం వ్యయంలో కోత విధించాలన్న లక్ష్యంలో భాగంగా ఎంపికచేసిన కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వశాఖలను రద్దుచేయాలని రక్షణశాఖ మంత్రివర్గం అభిప్రాయం వ్యక్తం చేసింది. వివిధ ప్రభుత్వశాఖలు, వాటి కార్యకలాపాలపై పూర్తి పరిశీలన జరుగుతోంది. వాటిపై ఎటువంటి చర్యలు తీసుకునేది ప్రభుత్వం కొద్ది వారాల్లో ప్రకటిస్తుంది.

వివిధ రంగాలనుంచి పెద్ద ఎత్తున సరుకులను కొనుగోలుచేసి సరఫరా చేసే ప్రభుత్వ కొనుగోలు సంస్థను రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ సంస్థను మూసివేయాలని కొన్ని ప్రభుత్వ సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుండగా ఈ సంస్థను మూసివేయకూడదని కొందరు విమర్శకులు భావిస్తున్నారు. పెద్దమొత్తంలో కొనుగోలు చేయడంద్వారా ప్రభుత్వానికి లాభం చేకూర్చిపెట్టే విషయంలో ఈ సంస్థ ప్రముఖపాత్ర వహిస్తోందని, వ్యక్తిగతంగా మరే ఇతర ప్రభుత్వసంస్థ ఇంతటి సామర్థ్యాన్ని కలిగి ఉండలేదని వారివాదన.

ప్రభుత్వ అనవసర కార్యకలాపాలపై కోత విధించడానికి ఎక్కువ అవకాశాలున్నాయని, ఆర్థికశాఖ మంత్రివర్గం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. నిరుపయోగంగావున్న టీ, కాఫీ సంస్థలు, రవాణాసంస్థలవంటి భారతీయ విదేశీ, కార్యాలయాలను రద్దుచేసి ఇప్పటికే ప్రభుత్వం తన ఆర్థికసాధనలో ఒక అడుగు ముందుకు వేసింది.

మనదేశంలో పి.ఎల్-480 గోధుమను వంట ఎక్కువగా వండడంతో ఇంగ్లాండ్, అమెరికాలలో వ్యాపారాలు కుదుర్చుకొని 50వ దశకంలో ఈ భారతీయ సరఫరా సంస్థాన్ని విదేశాలలో నెలకొల్పారు. అయితే చాలా కాలంగా ఇది నిరుపయోగంగా ఉండడంతో ఇప్పుడు దానిని రద్దుచేశారు.

ఒకవైపు అనవసర వ్యయాలపై కోత విధించవలసినప్పటికీ మరోవైపు కొన్నిప్రాంతాలలో ధరలు తగ్గడంతో 1990-91 బడ్జెట్‌లో ఏర్పడినలోటులో ఎటువంటి మార్పు లేకుండా పోయిందని ఆర్థికశాఖ మంత్రివర్గం ఆరోపించింది.

సైగర్లతో చర్చల్లో మధ్యవర్తిత్వంవద్దు

మద్రాసు, జూలై 14:

ఎల్.టి.టి.ఇ.తో జరిపే సంభాషణలలో మధ్యవర్తిత్వం వహించడానికి శ్రీలంక ప్రభుత్వం చేసే ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని తమిళఈలంలిబరేషన్ సంస్థ (ఎలో) భారతదేశానికి విజ్ఞప్తి చేసింది.

శ్రీలంకలోని తమిళుల ఆస్తులను, ప్రాణాలను కాపాడటానికి భారతదేశం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎలో అధ్యక్షుడు శ్రీ జి.ఎస్.కంతా ఒక ప్రకటనలో కోరారు.

తమిళుల హక్కుల విషయంలో అధ్యక్షుడు ప్రేమదాస తీసుకుంటున్న చర్యలపై అప్రమత్తంగా వుండవలసిందిగా ఆయన భారతదేశానికి సూచించారు.

బయటిశక్తుల జోక్యంవల్ల భారతదేశ భద్రతకు ముప్పువాటిల్లవచ్చునని ఆయన హెచ్చరించారు.

సైన్స్-సైన్స్

వేవిళ్లు ఎందుకువస్తాయి?

వేవిళ్లప్రస్తావన ఈనాటిదికాదు. క్రీ. పూ. 400 నాటికే హిప్పోక్రేట్స్ వేవిళ్ల గురించి చూచాయగా తెలిపారు.

జ్వరంవంటి అనారోగ్యం, కలుగకుండా తలతిరుగుడు, వాంతులు వంటి వికారం కలిగి ఏదైనా అభ్యంతరకరమైనది తినాలనిపించినప్పుడు ఆ స్త్రీని గర్భవతిగా పరిగణించవచ్చునని హిప్పోక్రేట్స్ అభిప్రాయపడ్డాడు.

వేవిళ్లు 70 శాతం స్త్రీలలో కనిపిస్తాయి. ముఖ్యంగా మూడు నెలల గర్భవతులకు ఇవి ఎక్కువ. కొందరికి చాల తక్కువగాను, కొందరికి మరీఎక్కువగాను, మరికొందరికి మధ్యస్థంగానూ వేవిళ్లు ఉంటాయి. ఈ సమయంలో నుట్టిబెడ్డలు, బొగ్గుముక్కలు, ఇటుకపొడి, పళ్లపొడి వంటివి తినడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అంతా గమ్మత్తుగా తోస్తుంది.

కారణమేమిటి?

వేవిళ్లు మానసికపరమైన ఆలోచనలవల్ల వస్తాయని మొదట్లో అనుకోవటం జరిగింది. జాగ్రదవస్థలో కాని, నిద్రావస్థలోకాని, అయత్నకృతంగాకాని, ప్రయత్నపూర్వకంగాకాని, పిండంపట్ల తల్లిచూపే వికర్షణ లేదా తల్లిపట్ల పిండం చూపే వికర్షణ వేవిళ్లకు కారణం కావచ్చు. అయితే కొందరిలో వేవిళ్లు పూర్తిగా లోపించి వుంటాయి. ఈ కారణంగా హార్మోన్ల ప్రభావం వల్ల వేవిళ్లు వస్తాయా అని ఓ అనుమానం ఉంది.

గర్భవతులలో నెలలవారీగా హార్మోన్‌ల మోతాదులను అంచనా వేయటం జరిగింది. ఎస్ట్రోజెన్, పిట్యూటరి హార్మోన్, ప్లాసెంటల్ హార్మోన్, హ్యూమన్ కొరియానిక్ హార్మోన్, గొనడోట్రోపిన్ హార్మోన్‌లను అంచనావేసారు. ఇందులో గొనడోట్రోపిన్ మాతృగర్భకోశంలో పిండం సమతుల్యతలో ఉండటానికి ఉపకరించే హార్మోను. ఈ హార్మోను మోతాదు మొదటి 3-4 నెలల వరకు ఎక్కువగా ఉండి తరువాత తగ్గుతుంది. అయితే ఈ హార్మోన్ ఎక్కువగా ఉన్నప్పటికీ కొందరు గర్భవతుల్లో వేవిళ్లు ఉండవు.

గ్లూకోస్ :

క్రీ.శ. 1920లోనే వేవిళ్ల సమయంలో పిండివదార్థాల జీవక్రియావిధానం బాగా మార్పులకు లోనవుతుందనే రిపోర్ట్ వెలువడింది. పిండానికి గ్లూకోజ్ అందివ్వడం వల్ల తల్లికి గ్లూకోజ్ తక్కువవుతుంది. ఇలా తక్కువవడ్డ గ్లూకోజ్‌ను భర్తీ చేయడానికి తల్లి శరీరంలో నిలువ ఉన్న గ్లైకోజెన్ అనే పిండివదార్థం ఉపకరిస్తుంది. ఈ గ్లైకోజెన్ గ్లూకోజ్‌గా మారుతుంది. చర్య నిరంతరం జరుగుతూ ఉండడంవల్ల మాతృమూర్తి బడలికకు గురి [illegible]ంది. ఈ అలసట కారణంగా తల్లికి, పిండానికి మధ్య ఉన్న చేలెన్స్ [illegible]ుంది. ఫలితంగా వేవిళ్లు వస్తాయి. చేలెన్స్ తప్పకపోతే వేవిళ్లు [illegible] కూడా. కాబట్టి వేవిళ్లతో బాధపడుతున్నవారికి వెంటనే [illegible]ం మంచిది.

అవసరం:

[illegible]కి గ్లూకోజ్‌లోపమే కారణం కాదు. విటమిన్‌లు రావచ్చు. బి-కాంప్లెక్స్ విటమిన

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మహాసంక్షోభం

దేశ రాజకీయాలు ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియని అయోమయావస్థకు చేరుకున్నాయి.

స్థిరమైన, నీతిబద్ధమైన పరిపాలన అందించవలసిందని **ఏడు** మాసాల క్రితం దేశ ప్రజలు కాంగ్రెసేతర పక్షాల కంఠనీమలో **అందించిన** విజయపువ్వు పోరం ఇంతలోనే వసివాడిపోతున్న సూచనలు **కనిపిస్తున్నాయి.** ఫ్రంట్ ప్రభుత్వానికి బయటినుంచి మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలు భుజం కాయడం మానుకున్నందువల్ల ఈ దుస్థితి సంభవించివుంటే అది ఒక విధంగా వుండేది. లేదా, ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలమధ్య సైద్ధాంతిక విభేదాలో, ప్రజానమస్యలపై అభిప్రాయభేదాలో తల ఎత్తినందువల్ల ఈ విపత్తు సంభవించివుంటే అది కూడా అర్థం చేసుకోదగిన అంశమే అయివుండేది. ఢిల్లీ పీఠాన్ని కంపింపజేస్తున్న ఇప్పటి ఈ రాజకీయ ప్రళయానికి ఇవేవి కారణాలు కావు. ఫ్రంట్ ప్రభుత్వం ప్రధాన భాగస్వామ్యపక్షం జనతాదల్‌లోని అత్మాశ్రయ రాజకీయ వైషమ్యాలు, దుర్జుకర్ర ఏలుబడి ధోరణులు ముమ్మరం కావడం వల్లనే పార్టీలో అస్థిరత్వం పరాకాష్ఠకు చేరుకుంటున్నది. ముఖ్యంగా ప్రజాక్షేమాన్ని కంటే తనయుడి ముద్దు తీర్చడమే ముఖ్యమని భావిస్తున్న తాతా దేవీలాల్ ధృతరాష్ట్ర రాజకీయమే ఫ్రంట్ ప్రభుత్వానికి మరణగండంగా పరిణమిస్తున్నది. ప్యూడల్ దురహంకారం తలకెక్కిన ఒక ముసలి ముదురుసలి ప్రభుత్వం సుస్థిరతను, ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలను బలి తీసుకుంటున్న ఈ క్షణాలు అత్యంత బాధాకరమైనవి.

దేవీలాల్ ముద్దుల మనుమడు ఓంప్రకాష్ చౌతాలా హర్యానా ముఖ్యమంత్రిగా వున్నా పట్టాభిషిక్తుడు కావడం వూహించినట్టే తీవ్రమైన ప్రకంపనలను కలిగించింది. పట్టవగలు మేహం నియోజకవర్గం నుంచి నడిచిపోయిన పోరాట్లో హర్యానా వడతి పలువలూడ్చి పరిపోసమాడిన కీచక దుర్యోధనవారసుడు చౌతాలా ఇంత మనాయాసంగా తిరిగి హర్యానా గద్దె ఎక్కిన వివరాలన్నీ రేపు పార్లమెంటులో తాము ఏ ముఖం పెట్టుకుని సమర్థించగలమనే నైతిక పరాజిత వేదనకు గురైయున్నారు కేంద్రమంత్రులు తమ పదవులను తృణప్రాయంగా భావించి పరిత్యజించారు. ఫ్రంట్ నేస్తాలయిన సి.పి., సి.పి.ఎం., సి.పి.ఐ., పార్టీలు, చౌతాలా పునర్ విజృంభణవల్ల మనముందే తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని ప్రకటించాయి. దానితో తల క్కిపోయిన ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ ఇంతటి దుర్గంధభూయిష్ట రాజకీయ పరిణామ పరంపరలో తానింకా గద్దె మీద కొనసాగే వచ్చినందుకు తనమీద తానే అసహ్యించుకొన్నవాడయి, మహాప్రస్థానానికి సిద్ధమయారు. ఇంతటి సంక్షోభంలోనూ నానమ నడవ కోస్తు తెద్దు జారదిడవడానికి నిర్ణయించుకున్నారు. ఇది నిస్సందేహం నేడు ఎదుర్కొంటున్న మహా సంక్షోభం. ఇది ఒక్క ఫ్రంట్ ప్రభుత్వానికే ఎదురైన సంక్షోభం కాదు. ప్రజాస్వామిక నీతి నియమాలకు, రాజ్యాంగమర్యాదకు దేశభద్రతకు నైతం ఎదురైన పెను విపత్తు ఇది.

చౌతాలా అధికార దుర్వాక్రమణ వ్యవహారం ఒకింత కంకణం వృష్టించి దానంతటదే సద్దుమణిగిపోతుందని ప్రధాని అదిలో భావించారు. చౌతాలా పునః పట్టాభిషేకం తరువాత శుక్రవారం సాయంత్రం అయన ఇచ్చిన వివరణను పరిశీలించే వారెవరికైనా అలాగే అనిపిస్తుంది. అదేదో ఒక్క హర్యానాకు అక్కడి పాలక జనతాదల్ లెజిస్లేచర్ పార్టీకి సంబంధించిన అంతరంగిక వ్యవహారంగానే మాపి అందులో వేలు పెట్టకుండా ఉండడం ద్వారా తాను ఫెడరల్ నీతిని పాటించానంటూ ప్రధాని తనను తాను సమర్థించుకోమాశారు. కాని మంత్రులు అరుణ్ నెహ్రూ, ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, సత్‌పాల్ మాలిక్‌లు పదవి పరిత్యాగానికి సిద్ధపడటం, బి.జె.పి. వామపక్షాలు మనస్తాపానికి గురికావడం ప్రధానిలోని నిద్రించిన నైతిక స్పృహవై. కంటీ దెబ్బలుగా పనిచేసింది. అందుకే అయన రాజీనామా చేస్తానని ఇప్పుడు వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. ఇంతటి సంక్షోభానికి మూలకారకుడయిన ఉప ప్రధాని దేవీలాల్‌ను ఏమీఅనలేక, చేతకాక అపావరంగం నుండి పారిపోవడానికే ప్రధాని నిర్ణయించుకున్నాడనే అభిప్రాయానికి వి.పి.సింగ్ అస్కారం కలిగించాడు. ఈ దశలో విశ్వనాథప్రతాప్‌సింగ్ అధికారాన్ని అనలీలగా వదిలేస్తే అయనకు కలిగే నష్టం కంటే దేశానికి కలిగే నష్టమే ఎక్కువ. అయన మాదిరిగా జనతాదల్‌లోని వివిధ గ్రూపులను, ఫ్రంట్‌లోని పలుభాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోగల వ్యత్యాస్నాయ నాయకుడెవరూ దళ్‌లో కనిపించడం లేదు. ప్రధాని కావాలని ఆలగా ఆరాటపడుతున్న దేవీలాల్‌కు, చంద్రశేఖర్‌కు ఈ లక్షణాలు లొత్తిగా లేవు. వి.పి.సింగ్‌కు ఉన్నంత అమలిన ప్రతిష్ఠ ఆ పార్టీలోని అన్యులకు లేదనే చెప్పాలి. ఒకరిద్దరు ఉన్నప్పటికీ అయనకున్నస్థాయి యాకం వారికి లేదు. పోనీ దేశానికి ఒక నిమాత్మ పరంగా భాసించిన వివిధ పార్టీల ఫ్రంట్ పాలన పోతే పోయిందిలే కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి దేశానికి తిరిగి సుస్థిర ప్రభుత్వాన్ని ప్రసాదించుతుందని ఆశిద్దామా అంటే పార్లమెంట్‌లో ఇప్పుడున్న బలాబలాల నిష్పత్తిలో అందుకు ఆవంత అయినా అవకాశం కనుపించడం లేదు. బి.జె.పి. వామపక్షాలు కాంగ్రెస్ పార్టీని తొగలించుకునే అవకాశం లొత్తిగా లేదు. ఈ పరిస్థితిలో ఫ్రంట్ ప్రభుత్వం కూలిపోతే మధ్యంతర ఎన్నికలే శరణ్యమవుతాయి. ఏడు మాసాల క్రితం కొన్నిందల కోట్ల రూపాయలు వ్యయపరచి ఎన్నికలు జరుపుకున్న ఈ బడుగుజాతిమీద ఇంత తొందరలోనే మళ్లీ అంతటి ఆర్థికభారాన్ని మోపడం క్షంతవ్యం కాని నేరం. సరిపద్దు రాష్ట్రాలలో నిరోధాశక్తులు నిర్రవీగి సంచరిస్తున్న తరుణంలో దేశం ఇంతటి అస్థిరత్వానికి గురికావలసి రావడం అత్యంత శోచనీయం.

చౌతాలా పునః పట్టాభిషేకం పట్ల మనస్తాపంచెందామే గాని విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రభుత్వం పట్ల విశ్వాసరాహిత్యాన్ని ప్రకటించలేదని జనతాదల్‌లోని వివిధ గ్రూపులవారు ఏకమై సమిష్టిగాఈ సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలని వామపక్షాలు స్పష్టం చేశాయి. బి.జె.పి. కూడా వి.పి. సింగ్ పట్ల వైముఖ్యాన్ని ప్రకటించలేదు. అయన ఇప్పటికయినా మేల్కొని సమర్థుడుగా వ్యవహరించి తాపూ తలచిరును రాజకీయాన్ని అరికట్టాలని బి.జె.పి. ప్రతినిధి సూచించారు. అందుచేత విశ్వనాథప్రతాప్‌సింగ్ చిట్టచివరికి రాజీనామా సంకల్పాన్ని విరమించుకొని పదవిలో కొనసాగడానికే నిర్ణయించుకుంటారని ఆశించవచ్చు. అయితే ఇది వి.పి.సింగ్‌ను అలక మాన్పించే ప్రయత్నానికే పరిమితమైపోతే దానివల్ల కలిగే ప్రయోజనం శూన్యం. దేవీలాల్ దుర్జుకర్ర ఏలుబడికి 'ప్రచ్ఛన్న' ప్రధాని పాత్రకు తెరదించేదాకా ఈ సంక్షోభ సాగర మథనం కొనసాగాలి. జనతాదల్‌లోని పెద్దలందరూ కలిసి దేవీలాల్‌కు, అయన ముద్దుల తనయుడికి ముగుతాడు వేసి దారికి రప్పించాలి. హర్యానాలో మధ్యంతర ఎన్నికలకు నన్నాహాలు ప్రారంభించడం ద్వారా మేహం అక్రమాల పరంగా భారత ప్రజాస్వామ్యానికి కలిగిన కళంకాన్ని తుడిచివేసే కృషి, మొదలుకావాలి.

తెలుగు అధికార భాష కావాలంటే....

అధికార భాషగా తెలుగును విస్తృతంగా వ్యాపింపజేయడానికి ఒక కొత్త పథకాన్ని రూపొందిస్తున్నట్లు అధికార భాషా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి పి. యశోదా రెడ్డి ప్రకటించారు. ఆ పథకం ప్రకారం ఎం.ఎ. స్థాయిలో అధికార భాషా పాఠకరంపై ఒక పాఠ్యాంశం ప్రవేశపెట్టాలని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సిలర్లను కోరతారట. తెలుగును బాగా వాడుకలోకి తేవాలని అధికార భాషా సంఘం ఎన్నో అవస్థలు పడుతోంది. రకరకాల ప్రయోగాలు చేస్తోంది. కాని ఆ సంఘం ఏమి చేయలేకపోతున్నది. ప్రజలను ఓదార్చటం కోసం ఆ సంఘాన్ని స్థాపించారే తప్ప, ఆ సంఘానికి అవసరమైన అధికారాలను అప్పగించి ప్రోత్సహించలేదు. అధికార భాషా సంఘం ఒక సలహా సంఘం లాంటిదే గాని దానికి ఎలాంటి చట్టబద్ధమయిన అధికారాలూ లేవు. తెలుగుభాషను అమలు జరపని అధికారులను శిక్షించే అధికారం అధికార భాషా సంఘానికి దత్తం చెయ్యాలి.

ప్రపంచ భాషలన్నిటిలో తెలుగు 15వ పెద్ద భాష. ఇండియాలో రెండవస్థానాన్ని ఆక్రమించిన భాష. అయినా అతిగా నిర్లక్ష్యం చెయ్యబడిన భాష. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, సంస్కృతం లాంటి భాషల దురాక్రమణకు బాగా గురి అయిన భాష. ఈ పరాయి భాషల దాడికి తట్టుకోలేక సదా ఓడిపోతున్న భాష. ఐ.ఎ.యస్. అధికారులు మొదలు అటెండర్ల వరకు చిన్నతనంగా భావించి ఈసడించే భాష. భాషా ప్రాతిపదికమీద రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి 34 ఏళ్ళ గడిచినా పాలకులు చట్టాలు ఇంకా చెయ్యలేకపోతున్న భాష. పబ్లిక్ సర్వీస్ కమీషన్, సచివాలయం మొదలైన కార్యాలయాల్లో అడుగడుగునా అవమానాలకు గురౌతూ, అంగ్లసవతిపోరు అనుభవిస్తున్న భాష. ఇంతవరకు ఒక సమగ్రమైన శాస్త్రీయమైన నిఘంటువును సైతం సమకూర్చుకోలేకపోయిన భాష. మమ్మీ, డాడీల దాటువరి పదువుల ముందు సిగ్గుతో ముడుచుకుపోయిన భాష. ఇన్ని బాధల వలయంలో ఉన్న మన భాషను రక్షించుకొని, దానికి పరిపాలక భాషగా పట్టం కట్టాలంటే, ఎన్నో పనులు చేయవలసి ఉంటుంది. అయితే తెలుగు తెలుగు అని తెగ అరుస్తూ, ఎలాంటి అభివృద్ధి చేయకుండా పాలకులు కాలం గడపటం ఆనవాయితీ అయ్యింది. పాలకులను విత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ క్రింది చర్యలు అమలు జరపాలి:-

1. నాయకులు, అధికారులు ముందు తమ మనసుల్లో తెలుగుభాష పట్ల గౌరవాన్ని పెంచుకోవాలి. ఆ భాష మర్యాదను కాపాడటానికి శపథం తీసికోవాలి. ఎంతో విలువనిస్తూ ఆ భాషను మాట్లాడాలి, వాడుకలోకి తేవాలి, అభివృద్ధి చెయ్యాలి. వారిపిల్లలను తెలుగు మాధ్యమంలో చదివించాలి.

2. రాష్ట్ర ప్రభుత్వం తన చట్టాలన్నీ తెలుగులోకి అనువదించి, ముద్రించి అన్ని కార్యాలయాలకు సరఫరా చెయ్యాలి. వాటి ఆధారంతో పబ్లిక్ సర్వీస్ కమీషన్ శాఖాపరమైన పరీక్షలన్నీ తెలుగులోనే జరపాలి. అన్ని పోటీ పరీక్షల్లో తెలుగు భాషా పరిజ్ఞానం మీద ఒక ప్రశ్నాపత్రం ఉండాలి. తెలుగులో పట్టభద్రులైన వారికి 5 శాతం మార్కులు గ్రూప్ I పరీక్షల్లో కూడా ఉచితంగా ఇవ్వాలి. ఆ విధంగా జిల్లా అధికారుల స్థాయిలో తెలుగు పట్టభద్రులను ప్రోత్సహించాలి.

3. సచివాలయంలోని ఇంగ్లీషు టైపు మిషన్లన్నీ తీసివేసి, వాటి స్థానంలో తెలుగు టైపు మిషన్లు ఉంచాలి. ప్రతి జి.వో. తెలుగులో రావాలి. లిపి సంస్కరణ జరిపి తెలుగు టైపును సులభతరం చెయ్యాలి.

4. రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న ఇంగ్లీషు మీడియం పాఠశాలలన్నిటిని తెలుగు మీడియంలోకి మార్చాలి. తెలుగు మీడియం పాఠశాలలకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ అందాలి. విశ్వవిద్యాలయాల్లోని చదువులు అన్నీ క్రమంగా తెలుగులోకి మార్చాలి.

5. రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన తెలుగు-తెలుగు నిఘంటువును తయారుచేయించాలి. తెలుగు జాతీయాలను, సామెతలను, మాండలికాలను, వివిధ ప్రాంతాలలోని యాసపదాలను క్రోడీకరించి ప్రామాణిక గ్రంథాలుగా వెలువరించాలి. స్నాతకోత్తర పరిశోధక విద్యలను కూడా తెలుగులో నడపటానికి వీలుగా శాస్త్ర, సాంకేతిక గ్రంథాలను తెలుగులోకి మార్చుకోవాలి.

6. మూడవస్థాన్ రెండవ భాషలను తెలుగు కార్యక్రమాల కోసం సాధించాలి. తెలుగును దేశంలో రెండవ అధికార భాషగా ప్రకటించేందుకు కేంద్రం మీద వత్తిడి తేవాలి.

7. తెలుగు మాధ్యమం ద్వారానే కళాశాల స్థాయి వరకు చదివిన అభ్యర్థులకు అన్ని ఉద్యోగాలలో కొంతశాతం రిజర్వేషన్ కల్పించాలి. ముఖ్యంగా గ్రూప్ I సర్వీసుల్లో ఇలాంటి రిజర్వేషన్ ఉండాలి. అలాగే స్నాతకోత్తర విద్యను కూడా తెలుగులోనే పూర్తిచేసిన ఉద్యోగులకు ప్రమోషన్ విషయంలో ప్రోత్సాహకాలు ప్రకటించాలి. అధికార భాషగా తెలుగు బాగా అమలు కావాలంటే తెలుగుబాగా వచ్చిన అధికారులు అధికంగా ఉండాలి.

8. ఇక అచ్చతెలుగు వాడాలనే ఛాందస నియమాలు పదులుకొని ఇప్పటికే తెలుగులో బాగా పాతుకుపోయిన ఇతర భాషల పదాలను యథాతథంగా వాడుకోనివ్వాలి. అనువదించలేనికి వీలులేని మాటలు, తెలుగులో చేరే పదాలులేక బహుళ ప్రచారం పొందిన పరభాషా పదాలను, వాడుకభాషలోని సంకర పదాలను స్వేచ్ఛగా ఫైల్స్‌లో రాసుకోనివ్వాలి.

రాష్ట్ర పాలకులు ఈ పనులు చేసేందుకు నడుం బిగించాలి. ప్రజల భాషను ద్రోహం చేస్తే ప్రజలకే ద్రోహం చేసినట్లవుతుంది.

సూర్ భాషా రసాంతుల్లా.

అటలో లేదుగాని మరిటాయే 'మేటి'

అమెరికన్ పత్రిక 'ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్' ఈ దశాబ్దపు మేటి క్రీడాకారిణిగా జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్‌కు చెందిన మరిటా మియర్‌కోవిచ్‌ను ఎంపిక చేసింది.

పురుషులలో ఈ గౌరవానికి అమెరికాకి చెందిన కార్ల్ లెవిస్ ఎంపికయ్యాడు.

మరిటా, 400 మీటర్ల పరుగులో మేటి. మూడుసార్లు వరల్డ్ ఛాంపియన్‌గాను, రెండుసార్లు ఒలింపిక్ ఛాంపియన్‌గాను గెలిచిన రికార్డు ఆమెకుంది.

సంగతేమంటే, మూడేళ్లుగా ఆమె పోటీల ధ్యాన తగ్గించుకుంది. 1984 నుండీ ఒలింపిక్స్‌కే వెళ్లడం లేదు. అయినప్పటికీ నేటికీ ఆమే మేటి!

మాటల వ్యాపారులు మంజా కళాకారులు

తొలినాళ్ల తోలుబొమ్మలాటలో బంగారక్క- కేతిగాడు, పల్లె పల్లెనా 'పిట్టల్దొర' ఎలా ప్రసిద్ధమో జపాన్‌లో 'మంజా' కళాకారులు అంతగానూ ప్రసిద్ధే. ఇందులో ఇద్దరు విదూషకులు- ఒక స్త్రీ ఒకపురుషుడు. లేదా ఇద్దరూ పురుషులే- స్టేజి అంతా కలదిరుగుతూ తమ 'పిట్టు'లతోను, అమాయకత్వం ముసిరిగొన్న సరస సదుత్కార సంభాషణలతోనూ శ్రోతలను కడుపుబ్బనవ్విస్తారు. 'మంజా' కళాకారుల సంభాషణ మట్టుకు-

"ఈ కాలపు ఆడపిల్లలకు చొత్తిగా పెళ్లిధ్యాసే లేదోయ్, ఎమంటావ్?"

"ఎందుకలా అనుకుంటున్నావ్....?"

"మరేమనుకోను! నిన్నటికి నిన్న ముగ్గురుడిగాను, నన్ను చేసుకోమని. ఒక్క పిల్లా వప్పుకువాచందే....!?"

జాతీయస్వాతంత్ర్యోద్యమ కవి గరిమెళ్లసత్యనారాయణ

లో తలెత్తిన ఏ ఉద్యమమైనా ప్రగాఢమైన ప్రభావాన్ని వేస్తుంది. త్యం, ఉద్యమాన్ని తీవ్రతరం చేసే పయోగపడుతుంది. ఇలా ఉద్యమానికి విడదీయరాని సంబంధం ఉన్నట్లు డీయ ఉద్యమాలనూ, అవి సృష్టించిన ప్రతిక్రియలనూ పరిశీలిస్తే అర్థమవుతుంది.

తాబ్దంలో మనదేశాన్ని కుదిపివేసిన మహోయ స్వాతంత్ర్యోద్యమం. బ్రిటీషు వలస వ్యతిరేకంగా జాతి యావత్తూ పిడికిలి బిగించిన ఉద్యమమది. విద్యార్థులు, యువజనులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, న్యాయవాదులు మొదలైన వాళ్లందరూ తమ తమ వర్గాలను కాపాడ్కుంటి ఈ ఉద్యమంలో దూకారు. న త్యాగాలు చేశారు. వీరితోబాటు రచయితలు, కళాకారులు కూడా జాతీయోద్యమానికి సాహిత్యాన్నీ, కళలనూ అంకితం చేయడమే యాశీలంగా ఉద్యమాల్లో పాల్గొన్నారు. కఠిన క్లేశాలను భరించారు. ఉద్యమానికి ఊపిరారు.

ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను భంగం కలిగించడయితలు పరిహరించని హిందీ ప్రాంతంలో పంజాబ్, బంగాళాదేశంలో రాగోర్, శరత్ చంద్ర, ఇస్లాం, తమిళంలో సుబ్రహ్మణ్యభారతి, మలయాళంలో శంకర్-కురూప్, సంస్కృతంలో గణపతిని, తెలుగులో చిలకమర్తి, గరిమెళ్ళ, వడ్డాది, పాప, మంగిపూడి మొదలైన అనేక మంది కవులు పాల్గొనారు.

ప్రముఖ హిందీ రచయిత మున్షీ ప్రేంచంద్ ఉద్యమానికి రాజీనామా చేసి జాతీయోద్యమానికి అంకితమయ్యారు. బెంగాల్‌లో నజ్రుల్ ఇస్లాం కఠిన కారాగారశిక్షల్ని అనుభవించారు, జైళ్లలోనూ పాక్కుల సాధన కోసం దీర్ఘకాల నిరాహారదీక్ష చేసి చరిత్ర సృష్టించారు. పంజాబ్ మానవమారణ హోమంతో వ్యథ చెందిన విశ్వకవి రవీంద్రుడు, తనకు బ్రిటీషు ప్రభుత్వం ప్రసాదించిన 'సర్' బిరుదును తృణప్రాయంగా విసిరికొట్టారు.

అలాగే తెలుగు నేలపై గరిమెళ్ళ సత్యనారాయణ జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేశారు. కాటూరి వెంకటేశ్వరరావు బి.ఏ. పరీక్షలకు ముందు చదువుకు స్వస్తి చెప్పారు. వడ్డాది సీతారామాంజనేయులు, అడవి బాపిరాజు, రాజశేఖర శతావధాని మొదలైన కవులెందరో జైళ్ళకు వెళ్లారు. బ్రిటీష్ పాలకులేకాదు, బ్రిటీష్ ప్రచురణ సంస్థలు కూడా ఎరజాపిన బహుమతులను చిలక మర్తి వంటి కవులు తిరస్కరించారు. ఇంకా ఎందరో కవులు ఉద్యోగాలను, డబ్బు సంపాదనను, డిగ్రీలను, ఉన్నత విద్యలను, సమస్త అవకాశాలనూ వొదులుకొని ఉద్యమాలకు అంకితమయ్యారు. వారి త్యాగాలను స్మరించడం, వాటి ప్రేరణతో సమకాలీన ఉద్యమాలకు నిబద్ధులు కావడం వర్తమానతరం కర్తవ్యం.

'మాకొద్దీ తెల్లదొరతనము' గీతంతోయావత్తు ఆంధ్రజాతిని ఉర్రూతలూగించిన జాతీయోద్యమ గేయకవి గరిమెళ్ల సత్యనారాయణ. వారి జీవితాన్నీ, వారి పోరాట సాహిత్యాన్నీ క్లుప్తంగా పరిశీలిద్దాం.

సరిగ్గా తొంభై ఎనిమిది సంవత్సరాల క్రితం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట తాలూకా, గోసాడు గ్రామంలో కీ.శే. సూరమ్మా-వెంకట నరసింహం దంపతులకు గరిమెళ్ల సత్యనారాయణ పుట్టారు. ప్రియాగ్రహారంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న 'గరిమెళ్ల' విజయనగరం, మచిలీపట్నం, రాజమహేంద్రవరం మొదలైన చోట్ల ఉన్నత విద్యాభ్యాసం చేశారు. బి.ఏ. పూర్తి చేసి, కొంతకాలం పాటు 'గంజాం' జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుమాస్తాగానూ ఆ తరువాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగానూ పని చేశారు.

1920లో యల్.టి. (ఉపాధ్యాయ శిక్షణ) కోసం గరిమెళ్ల సత్యనారాయణ రాజమహేంద్రవరంలోని ట్రెయినింగ్ కళాశాలలో చేరారు. అదే సంవత్సరం డిసెంబర్ మాసంలో కలకత్తాలో జరిగిన 'కాంగ్రెస్ మహాసభ' సభాయ నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా ఈ పిలుపు విద్యాధికులను, విద్యార్థులను ఉద్యమంలోకి ఆకర్షించింది. జాతీయ బాధోద్రేకం గల గరిమెళ్ల ఉపాధ్యాయ ట్రెయినింగ్‌కో సమస్కారం చెట్టి నిరాకరణోద్యమంలో దూకారు. 'మా కొద్దీ తెల్లదొరతనమ్ము'లూ నినదించారు. ఈ పల్లవితో 162 చరణాల దీర్ఘగీతాన్ని ప్రకటించారు. 1921లో రాజమహేంద్రవరం కలెక్టర్ 'బ్రేకన్' గరిమెళ్ల పాడుతుంటే ఈ గీతాన్ని విన్నాడు. 'భాషరాని నాకే ఇంత గగుర్పాటు ఈ గీతం కలిగించింది. ఇక దేశీయుల్లో ఎంత ఉత్తేజం కలిగిస్తుందో అర్థమయ్యింది' అంటూ వెంటనే 124ఏ. సెడిషన్ చట్టం కింద గరిమెళ్లను అరెస్టు చేయించి, జైలుకు పంపాడు. జైలు నుండి 1922 ఫిబ్రవరి 11 నాడు గరిమెళ్ల 'హిందూ' ఆంగ్ల దినపత్రికకు రాసిన లేఖ ఆంధ్రుల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించడానికి దోహదం చేసింది. జైళ్లలో పాటలల్లుకుని, విడుదల కాగానే వాటినా ప్రజాకవి ప్రజల్లో గానం చేసేవాడు. అవి విస్తృతంగా ప్రజల నాలుకలపై ప్రవహించేవి. ప్రఖ్యాతమయ్యేవి. ఫలితంగా...మళ్లీ జైలు....పాటలు....ప్రజలు...ప్రచారం.. ..ఉద్యమం-ఇలా సాగింది గరిమెళ్ల జీవనయానం.

స్వేచ్ఛా ప్రవృత్తి 'గరిమెళ్ల' వ్యక్తిత్వంలో ప్రధానాంశం. నిలకడగా ఒక ఉద్యోగం చేయకపోవడం వల్ల కొంతకాలం 'గృహలక్ష్మి' మాసపత్రిక సంపాదకునిగానూ, కొంతకాలం 'ఆనందవాణి' సంపాదకుడిగానూ, మరికొంతకాలం 'ఆంధ్రప్రభ' దినపత్రిక సహాయ-సంపాదకుడిగానూ, కొన్నాళ్లు ఫ్రీలాన్స్ జర్నలిస్టుగానూ 'గరిమెళ్ల' కొనసాగారు. ప్రియాగ్రహారంలోని 'జ్ఞానోదయ సమాజ గ్రంథాలయా'నికి ఆయన కొంతకాలం కార్యదర్శిగా పని చేశారు. పుస్తకాల ప్రచురణ ద్వారా ప్రజల పుస్తకాలను పదును పెట్టే సంకల్పంతో 'శ్రీ శారదా గ్రంథమాల'ను నెలకొల్పారు. ఏడెనిమిది పుస్తకాలు ప్రచురించారు.

జాతీయోద్యమాగ్నికి ఆజ్యం పోసిన గరిమెళ్ల రచనలెన్నో తెలుగు సాహిత్యలోకంలో చెలరేగుతూ వచ్చాయి. స్వరాజ్య గీతములు (1921), హరిజనుల పాటలు (1923), ఖండకావ్యములు (1926), భక్తిగీతములు, బాలగీతములు, మూకాభినయము (నాటకం), నూతన జాతీయ గీతములు, అర్ధత్రయ సర్వస్వము (తిరుక్కురళ్ తెలుగు అనువాదము) (1926) మొదలైన రచనలు ప్రజల మెదళ్ళను పదును పెట్టిన శస్త్రాలు.

తమిళంలోనూ, కన్నడంలోనూ, ఆంగ్లంలోనూ అభినివేశం గల 'గరిమెళ్ల' అప్పుడప్పుడూ తమిళ గీతాలు పాడేవారు. కన్నడ పాటలాన్ని అనువదించారు. ఆంగ్లంలో 'హార్ట్ ఆఫ్ ది నేషన్' (పద్య కావ్యం) 'మదర్ ఇండియా' (గేయం) రచించి, ముద్రించారు. కొన్ని ఆంగ్ల గ్రంథాలను ఆంధ్రీకరించారు. అనువాద పటిమకూ, భాషా శైలికీ గీటురాళ్ళుగా వీటిని రూపొందించారు.

'దండాలండోయ్ మేముండ లేమండోయ్ బాబు', 'కంట గుడ్లను చెట్టి కర్కశ వేలెట్టి-వింటా పటర పోరయ్యా!', 'పొడుపు కొండ మీద పొడిచె నల్లదెప్పొద్దు', 'వందనమిదె గైకొనుమీ భారతజననీ' మొదలైన జాతీయ భావస్ఫోరకములైన అనేక గీతాలను రాసిన గరిమెళ్ల గారి ప్రఖ్యాత గీతం "మాకొద్దీ తెల్లదొరతనము".

కారాగార క్లేశాలతోబాటు ఒకవైపు పేదరికం, ఇంకోవైపు అనారోగ్యం, మరోవేపు ఆత్మీయుల మరణాల వంటి అశనిపాతాలు 'గరిమెళ్ల'ను మానసికంగా క్రుంగదీశాయి. అయినా మనోనిబ్బరాన్ని కోల్పోకుండా స్వాతంత్ర్య పోరాట సాహిత్యాన్ని సృష్టించారు.

ప్రజలను పాటల ద్వారా కదిలించి, కదనరంగానికి నడిపించారు.

1947 ఆగస్టు 15న దేశమాత విముక్తమయ్యింది. ఉద్యమకవి 'గరిమెళ్ల' చిరకాల స్వప్నం నెరవేరింది. అయితే జాతీయోద్యమంలో అపారమైన త్యాగాలు చేసిన 'గరిమెళ్ల' జీవితం మాత్రం వికసించలేకపోయింది. వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులకు పట్టిన దుర్గతే జాతీయోద్యమ గేయకవిస్వామునికి పట్టింది. ఊరుగాని ఊరైన 'మద్రాసు' మహానగరంలో 'దేహీ' అని ముష్టెత్తుకుంటూ, దుర్భర దారిద్ర్యంతో జీవిత పరమదశను గడిపిన గరిమెళ్ల 1952 డిసెంబర్ 18న దేశమాత ఒడిలో కన్నుమూశారు. ఆ నిష్కళంక దేశభక్తుని అంత్యక్రియలు ఇరుగుపొరుగు వారు జరపాల్సి వచ్చింది.

ఇప్పుడు మన మధ్య గరిమెళ్ల భౌతిక శరీరం లేదు. అతని రచనలున్నాయి. అతని అనుభవాలున్నాయి. అతని ఆవేశం ఉంది. అతని స్మృతులున్నాయి. ప్రజలను ఉత్తేజపరిచి ఉర్రూతలూగించిన గీతాలుగానం చేసిన అతని పోరాట సాహిత్య వారసత్వం ఉంది. అతని పాటలు పాడుకుందాం. ఉద్యమం గీటురాళ్ళుగా వాడుకుందాం. ఆ ప్రజాకవి నిర్దేశించిన బాటన పయనిద్దాం.

-డా. ఎస్వీ

పోటెత్తే సాగర తలం !

గ్రీన్ హౌస్ ఎఫెక్టు వల్ల తీవ్ర పరిణామాలు తప్పవని పర్యావరణ పరిరక్షణ నిపుణుల హెచ్చరిక. ఆ అభిప్రాయాలను నిజం చేస్తూ అక్షద్వీపాలు సముద్రంలో మునిగిపోయే ప్రమాదపు అంచుల్లోకి చేరాయని ఓ సర్వేలో వెల్లడైంది.

గోవాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ ఐ ఓ) నిర్వహించిన ఈ సర్వేలో పెరిగిపోతున్న భూ ఉష్ణోగ్రత పరితాపంగా సంభవిస్తున్న మార్పుల వల్ల సముద్ర మట్టం పెరుగుతున్నదని, ఇలా పెరుగుతున్న సముద్ర మట్టం వల్ల లక్షద్వీపాలు తీరం వెంబడి అక్షద్వీపాలతో సహా అనేక ప్రాంతాలు సముద్ర గర్భంలో మునిపోయే ప్రమాదం ఉందని వెల్లడైంది. అక్షద్వీపాల్లోని ఎత్తైన ప్రదేశం కూడా సముద్ర మట్టానికి చాలా కొద్ది లేదాలోనే ఉంది. అరేబియా సముద్రంలో అధికంగా తుఫాన్‌లు సంభవించి తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తాయట. కాగా పెరుగుతున్న సముద్ర మట్టాల వల్ల సమీప కోస్తా తీరానికి ప్రమాదం ఎలు ఆవద ఏర్పడబోదట!

భారత్‌కి నైరుతి భాగంలో 32 చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో విస్తరించి ఉన్న ఈ అక్షద్వీపాల్లో 27 కోరల్ రీఫ్‌లున్నాయి. వీటిలో మొత్తం 32 జనావాసాలు. వీరు కూడా అక్షద్వీపాలు వదిలిపోతేనే నివసిస్తున్నారు.

2050 సంవత్సరం నాటికల్లా ఈ సముద్ర మట్టం 23.8 సెం.మీ. మంచి 1.7 సెం. మీ. పెరిగింది. 2100 సం. నాటికి ఈ పెరుగుదల 56.2 నుంచి 345.9 సెంటీ మీటర్లకు పెరుగుతుందట. పరితాపంగానే భూతాపతీరం వెంబడి అనేక పల్లపు ప్రాంతాలు ఇలా సముద్రంలో మునిగిపోతాయి.

అడవులు నశించిపోవటం, వాతావరణ సమతుల్యత దెబ్బతిని

సిపిడబ్ల్యుడి, హైదరాబాద్

టెండరునోటీసు

ఈ క్రింద గల పనులను చేయుటకై సిపిడబ్ల్యుడికు చెందిన ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్లనుండి మరియు ఎంఇఎస్, రాష్ట్ర పిడబ్ల్యుడి, పి అండ్ టి, రైల్వేలయొక్క ఆమోదిత జాబితాలోగలవారినుండి సీలువేసిన అయిటంరేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం.I, సిపిడబ్ల్యుడి, 4-5-364 నిర్మాణ్‌భవన్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్ - 500 195చే 28-7-90నాడు మ.3 గంటల వరకు కోరబడుచున్నవి.

1. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌వద్ద రైస్‌రినర్స్ డైరెక్టరేట్‌కోసం నెట్‌హౌస్ (Net House) నిర్మాణం. అంచనా ఖరీదు రు.3,59,591/- దరావత్తు సొమ్ము రు.8990/- అనుమతించిన కాలపరిమితి:180 రోజులు.
2. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌వద్దగల రైస్‌రినర్స్ డైరెక్టరేట్‌కోసం సీడ్‌స్టోరేజ్ నిర్మాణం. అంచనాఖరీదు రు.2,59,217/- దరావత్తుసొమ్ము రు.6,480/- అనుమతించిన కాలపరిమితి 120 రోజులు.

టెండర్లు అదేరోజు మ.3.30 గంటలకు తెరువబడును. నిబంధనలు మరియు టెండరుఫారములను ప్రతివనికి రు.100/- + అమ్మకం పన్ను చెల్లించి యిటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ దాఖలుపర్చి, పైవారి కార్యాలయంనుండి 26-7-90నాడు సా.4 గంటలవరకు ఏ పనివేళలో పొంద వచ్చును.

గత ఐదు ఏండ్ల కాలంలో ఒక్కొక్కటి రు.2 లక్షల రూపాయలకు తగ్గని విలువగల ఇటువంటి స్వభావంగల కనీసం మూడు పనులను పూర్తి చేసినట్లు తగిన అధికారులనుండి ఖచ్చితమైన నిదర్శనం చూపగలిగిన సరియైన తరగతిలోని నాన్-సిపిడబ్ల్యుడి కాంట్రాక్టర్లకు మాత్రమే టెండరుఫారములు జారీ చేయబడును.

నిర్లక్ష్యంచిన ప్రకారం దరావత్తుసొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
హైదరాబాద్ సెంట్రల్ డివిజన్I
సిపిడబ్ల్యుడి,
హైదరాబాద్ - 500 195

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.CW/148/WV/4352 తేది:26-6-90

వాడి-సికింద్రాబాద్ సెక్షన్‌మీద ఈ క్రింది పనులుచేయుటకు 30-7-90 నాడు మ.1-00 గంట వరకు ఓపెన్ సీల్డు టెండర్లు ఐటంరేటు పద్ధతిమీద ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన దరావత్తుసొమ్ము రూ.
1.	SC-WD Section-Proposed protection works to the Bridge No. 66 at Km. 77/1-2 existing 4x8.30m +3x7.22mm girder.	60,000	1500

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్లీతపారములందే వుండవలెను. ప్రతి టెండరుఫారం ఖరీదు క్రింది ప్రతి అంశానికి రూ.106-05 (నూట ఆరు రూపాయల మరియు ఐదుపైసలు)లను దక్షిణమధ్య రైల్వేపైగల ఏదేని స్టేషన్‌మాస్టర్‌కునాని, లేదా చీఫ్/డివిజనల్ క్యాషియర్(పే) ఎస్.సి.రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించి పొందిన ఒరిజినల్ నగదు రసీదుతో దాఖలుపర్చి పొందవలెను. ఈ కార్యాలయంలో నేరుగా చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

ఇప్పటి దరావత్తుసొమ్ము గల్గివున్న వారు తమ ఎస్ఇఎండి వివరాలు మరియు వారి చెల్లుబాటుకాలం వివరంగా తెలుపవలెను. ధరావత్తుసొమ్ము జతపర్చని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

3. టెండరుఫారంలు స్వయంగా 20-7-90నాడు సా.5-00 గం. వరకు పొందవచ్చును. టెండర్లు ఈ క్రింది సంతకందారు కార్యాలయంనందు 30-7-90 నాడు మ.3గం.లకు తెరువబడును. టెండర్లు తెరుచునమయంలో టెండరుదార్లు హాజరుకావచ్చును.
4. ఒకవేళ 30-7-90 నాడు సెలవుదినము అయినచో ఆ మరునటి పనిరోజున టెండర్లు అందుకొనబడును. మరియు తెరువబడును.

(సం)డివిజనల్ రైల్వేమేనేజర్(వర్క్స్)(బిజి),
దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్.

PUB 236/90-91.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.CW/148/WV/4459 తేది: 5-7-90

ఈ క్రింది పనికి దిగువసంతకందారునిచే ఐటం రేటు పద్ధతిమీద/పర్సంటేజ్ పద్ధతిమీద బహిరంగ టెండర్లు సీలువేసిన కవర్లలో 6-8-90 నాడు మ.1-00 వరకు కోరబడుచున్నవి.

వ నం.	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన దరావత్తుసొమ్ము రూ.
1.	Secunderabad Wadi section (BG) proposed through rail renewals with 52 kg. rails, drilling of holes, transportation of released rails etc., between Kms. 128.45 to 144.30=15.85 kms. betn. Chittiguda-Nagulpalli stations.	4,36,000/-	10,000/-

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్లీతపారంలందే వుండవలెను. ప్రతి టెండరుపారంవకు రూ.265-15 (రెండువందల అరవై రూపాయల పదిహేను పైసలు మాత్రం)లను చీఫ్ కాషియర్/డివిజనల్ కేషియర్(పే) ద.మ.రైల్వే, సికింద్రాబాద్ లేదా ద.మ.రైల్వే ఏ రైల్వేస్టేషన్ నందైనా చెల్లించి పొందిన రశీదును ఈ కార్యాలయంనందు పొందువరచవలెను. సరాసరి చెల్లింపులు ఈ కార్యాలయంనందు అంగీకరించబడవు మరియు ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
2. టెండర్లతోపాటు దరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. వ్యక్తిగతంగా టెండరుఫారంలు 3-8-90నాడు సా. 5-00 గం.వరకు సరఫరా చేయబడును. టెండర్లు ఈ క్రింద సంతకందారుని కార్యాలయం నందు 6-8-90నాడు మ. 3-00 గం.ల వరకు తెరువబడును. టెండర్లు తెరచు సమయంలో టెండరుదార్లు ఎవరయినా హాజరుకాదలచినపక్షంలో హాజరుకావచ్చును.
4. ఒకవేళ ఏ కారణంవల్లనైనా 6-8-90నాడు సెలవు దినముగా ప్రకటించిన ఎడల మరునటి పనిదినమున అదే సమయంలో తెరువబడును.

డి.ఆర్.ఎమ్. వర్క్స్, బిజి,
సికింద్రాబాద్.

PUB 248/90-91

యువతి హత్యకు మరణమే శిక్ష

అలబామా, జూలై 14:

ఒక యువతిని ఎత్తుకుపోయి, హత్యచేసిన వాలెస్‌నరెల్ థామస్ అనే వ్యక్తికి విద్యుత్‌కుర్చీలో మరణశిక్షను అమలు చేశారు.

మరణశిక్ష నుండి తప్పించుకోవడానికి అతడు చేసిన రెండు ప్రయత్నాలూ వ్యర్థమై, అతడి అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించడంతో గురువారం అర్ధరాత్రి 1-30 గంటలకు మరణశిక్షను అమలు చేశారు.

బ్రిమింగ్‌హామ్ కాలేజ్ ఆవరణ సమీపంలోని ఒక స్టోర్ నుండి క్విన్టెట్ షెహాన్ అనే 23 ఏళ్ల యువతిని థామస్ ఎత్తుకుపోయి చంపేశాడు. ఈ కేసులోఅతడికి 1976 లోనే మరణశిక్ష విధించారు. 1976 లోనే సుప్రీంకోర్టు మరణశిక్షల పునరుద్ధరణకు అనుమతించిన అనంతరం ఆ శిక్షకు గురైన 133వ వ్యక్తి థామస్. అతడి వయస్సు 35 సంవత్సరాలు. అలబామాలో మరణ శిక్షకు గురైన ఎనిమిదవ వ్యక్తి ఇతడు. గురువారంనాడు వగటివూటలంతా అతడు దక్షిణ అలబామాలోని హోల్మన్‌జైలులో బంధువులతో గడిపాడు. తన టివిని కుటుంబసభ్యులకు, మరికొన్ని వస్తువులను స్నేహితులకి యిచ్చాడు.

విద్యుత్ కొరతతో వ్యవసాయ పనులకు ఆటంకం

ఆదోని, జూలై 14:

విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆదోని నియోజకవర్గమందలి ఇస్వి తదితర గ్రామాలలో వ్యవసాయ పనులకు తీరని ఆటంకం ఏర్పడిందని రైతులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు.

గత 3-4 నెలల నుంచి వ్యవసాయ పనులకు విద్యుత్ సరఫరా సౌకర్యం లేనందున పనులు స్తంభించిపోయాయని, ఒక దినం విద్యుత్ ఉన్నా 3 రోజులు కరెంటు ఉండదని, విద్యుత్ రాక, పోకలు చెప్పడం వీలుకాకుండా ఉందని, కరెంటువచ్చినా మోటార్లు నడపటం లేదని మదిర సింగిల్ విండో ఉపాధ్యక్షులు శ్రీ యస్. షేక్షావలి తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభించుటకు గాను విద్యుత్ సౌకర్యం కల్గించాలని ఆయన సంబంధిత అధికారులకు టెలిగ్రాం ద్వారా విజ్ఞప్తి చేశారు.

గత నాలుగు రోజుల నుండి ఎడతెగక కురిసిన వర్షాల వలన పొలాల్లో నీరు చేరి రైతులు వ్యవసాయపనులు చేసుకోలేక పోతున్నారని, పొలాల్లో విపరీతమైన కలుపు పెరిగిపోయిందని రైతులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు. (కం)

ఫ్యాక్టరీలడిపార్ట్‌మెంట్ ఆఫీసుచిరునామామార్పు

హైదరాబాద్, జూలై 14:

ఫ్యాక్టరీల డిపార్ట్‌మెంటు కార్యాలయాలను హిమాయత్‌నగర్ నుండి అశోక్ నగర్‌కు మార్చారు.

డైమండ్‌హౌస్, హిమాయత్‌నగర్ హైదరాబాద్-29లో ఉన్న కార్యాలయాలను ఇంటి నెం.1-10-247, అశోక్ నగర్, హైదరాబాద్-20 చిరునామాకు మార్చారు.

అభివృద్ధి పథంలో ఆర్మూర్

ఏడేళ్ల తెలుగుదేశం పాలనలో తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి పథకాల జోరు కొనసాగుతున్నదని ఆర్మూర్‌నుంచి ఎన్నికైన సంతోష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అలజడికి భూసంస్కరణల అమలు పమ్ము కావడమే ప్రధాన కారణమని చెప్పారు. కాంగ్రెస్ పవిత్ర ఆశ్యమైన భూసంస్కరణల అమలును కొందరు స్వార్థపరులు పమ్ముచేశారని అన్నారు. దీనికితోడు నల్లధనం, ద్రవ్యోల్బణం కూడా పెరిగాయని చెప్పారు.

ఆర్మూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పథకాలగురించి ప్రస్తావిస్తూ చాలాకాలంగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి చేసే కార్యక్రమం క్రింద ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిజామాబాద్ జిల్లాకు 10 కోట్ల రూపాయలను కేటాయించారని, దీనివల్ల ఎన్నో పథకాలు ప్రారంభమయ్యాయని వివరించారు. సిరికొండ, చిమన్‌పల్లి, తాటిపల్లి రోడ్డు నిర్మాణానికి 72 లక్షలు, మెంటోరా-మానాలు రోడ్డుకు 50 లక్షలు, తొండల్లి-పాకాల రోడ్డుకు 12 లక్షలు, దుబ్బాక-ధనంబండ రోడ్డుకు 10 లక్షలు, రాగుట్ల-పేర్క రోడ్డుకు 10 లక్షలు, కోనసముందర్-కోణాపూర్ రోడ్డుకు 50 లక్షలు, ముచుపూర్-పిప్రి రోడ్డుకు 5 లక్షలు మంజూరయ్యాయని



ఆర్మూర్ ఎం.ఎల్.ఎ.శ్రీ సంతోష్‌రెడ్డి

తెలిపారు.

భీంగల్, ముచుకూరు, పెండోర, బడాభీంగల్, ఇనాయత్‌నగర్, సంతోష్ నగర్, తార్లికొండ, బ్రాహ్మణపల్లి, బజ్రాన్‌పల్లి, కొలిపాక, అరుగుల, సికిందరాపూర్, కలిగోడ్, నందిపేట్‌లలో రక్షితనీటి పథకాలు చేపట్టినట్లు తెలిపారు.

పల్లికొండలో 33/11 కె.వి.సబ్‌స్టేషన్, కోనసముందర్ 33/11 కె.వి. సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారని చెప్పారు. మానాలలో రెండున్నర లక్షలతో పాఠశాల భవనం నిర్మిస్తున్నారని చెప్పారు. ఆర్మూర్‌లో ఒకటిన్నర లక్షల రూపాయలు ప్రజలు విరాళం ఇచ్చినందువల్ల కళ్యాణమంటపం నిర్మాణానికి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాలుగున్నర లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు.

పాకాలలో కొత్తగా చెరువు నిర్మాణం మంజూరు చేశారని, ముత్యాలవాగు చెరువు నిర్మాణానికి అటవీశాఖ అనుమతి ఇవ్వవలసి వుందని చెప్పారు. తమ నియోజకవర్గంలో ఇళ్లస్థలాలను పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

సుధీర్‌పై ఆరోపణలు అసత్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 14:

భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈ నెల 2,3 తేదీలలో ఢిల్లీలో జరిగిన సమావేశాలలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు సుధీర్‌కుమార్ తనపట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ రంగారెడ్డి యువజన కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుమతి చేసిన ఆరోపణలను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.డి. వెంకట్రాజు, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఉదయ్‌భాను, కరీంనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నాగేష్‌ముదిరాజ్, రాష్ట్రయువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఉదయభాను ఒక ప్రకటనలో ఖండించారు.

తాము కూడా ఆ సమావేశాలలో పాల్గొన్నామనీ, శ్రీ సుధీర్‌కుమార్ అలా ప్రవర్తించలేదనీ వారు తెలిపారు. శ్రీమతి సుమతిమోహన్ కొనసాగించే పార్టీ వ్యతిరేక విధానాలవల్ల ఆమెను సస్పెండ్ చేయడం కూడా జరిగిందని వారు తెలిపారు. తక్కువకాలంలోనే పేరు ప్రఖ్యాతులుగాంచిన శ్రీ సుధీర్‌కుమార్‌ని అప్రతిష్టపాలు చేయడానికే ఆమె అవిధంగా బురదజల్లుతున్నదని వారు తెలిపారు. శ్రీమతి సుమతిమోహన్ ఒక హత్య కేసులో రెండు రోజులపాటు జైల్లో కూడా ఉందనీ, ఆమెని పార్టీ నుండి సస్పెండ్ చేసినా ఢిల్లీ సమావేశాలకు హాజరయిందనీ వారు ఆ ప్రకటనలో తెలిపారు.

మార్క్సిస్టులపై చిన్నచూపా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 14:

నగరంలో మొట్టమొదటిసారి జరిగిన బాంబులదాడి అనంతరం జరిగిన మత కల్లోలాలపై ప్రభుత్వం విచారణ చేసిన అఖిలపక్ష సమావేశానికి జాతీయపార్టీగా ఉన్న మార్క్సిస్టు పార్టీని, ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్‌ను ఆహ్వానించకపోవటం చూస్తుంటే సమస్య పరిష్కారానికి అందరి సహకారాన్ని అర్థించాలనే ఉద్దేశం ప్రభుత్వానికిలేనట్లు అర్థమౌతున్నదని సి.పి.యం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు శ్రీ డి.జి. నరసింహారావు పేర్కొన్నారు. దౌర్జన్యానికి పాల్పడే వారు ఎంతటి వారైనా అదుపులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆస్తిదాహంతో అంధుడైనఅన్ననుచంపిన కిరాతకతమ్ముడు

తాడిపత్రి, జూలై 14:

ఆస్తి, డబ్బుదాహంతో అంధుడనే జాలి లేకుండా స్వంత అన్ననే దారుణంగా చంపిన ఒక కిరాతక తమ్ముని ఉదంతం వెలుగులోకి వచ్చింది.

అనంతపురంజిల్లా పుట్లూరు మండలంలోని చప్పిడి వెంగన్నపల్లె గ్రామంలో జరిగిన ఆస్తి తగాదా సంఘటనలో కమ్మ గుడ్డి గోపాల్ (38)ని అతని తమ్ముడు కమ్మ నరసింహులు, నలుగురు సహచరులతో కలిసి హత్య చేసినట్లు ఎస్.ఐ శ్రీ గంగిరెడ్డి తెలిపారు.

గోపాల్ పుట్టుకతోనే గుడ్డివాడు. కొంతకాలంగా తిరువతిలోని అంధుల ఆశ్రమంలో వుంటూ అప్పుడప్పుడు తమ్ముడు నివాసముంటున్న స్వంత గ్రామం వెంగన్నపల్లెకు వస్తుండేవాడట. వారిద్దరికికలిసి 12 ఎకరాల పొలం వుంది. నాలుగు నెలలక్రిందట గోపాల్ తిరువతిలో ఒక స్త్రీని వివాహం చేసుకుని ఆస్తి పంచకానికి తమ్ముని దగ్గరకు వచ్చాడు. ఆస్తి విషయంలో అన్న తమ్ముల వాదులాడుకోవడం జరిగింది. తనకు రావలసిన ఆస్తిని తనకు ఇప్పించమని అన్న గోపాల్ కలెక్టర్‌కు విన్నవించుకోగా ఎం.ఆర్.ఒ ద్వారా ఆస్తి పంచకం చేసి పరిశీలన జరుగుతుండగా తమ్ముడు నరసింహులు నలుగురు సహచరులతో కలిసి అన్నను చంపే పథకం సిద్ధం చేసుకున్నాడు. తిరుపతి నుండి ఆస్తి పంచకానికి వంటరిగా వచ్చిన గోపాల్‌ను అదే అదనుగా తమ్ముడు నరసింహులు భావించి అన్నను హత్య చేసి, ఆ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో వున్న ఒక బావిలో శవాన్ని పడవేసి పారిపోయాడు.

మూడు రోజులతరువాత రైతులు బావిలో వున్న శవాన్ని కనుగొని పోలీసులకు తెలిపారు.

ధర్మవరం డి.ఎస్.పి పర్యవేక్షణలో ఎస్.ఐ శ్రీ గంగిరెడ్డి ఈ కేసుకు సంబంధించిన నిందితులు నరసింహులు తదితరులకోసం గాలింపు జరుపుతున్నారు. (కం)

ప్రభుత్వపాఠశాలఅడుగంటుతున్న విద్యాప్రమాణాలు

నకిరేకల్, జూలై 14:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్నాయని ఇటీవల జరిగిన నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల సమావేశంలో పలువురు ఆందోళన వెలిబుచ్చారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షుడు శ్రీ నోముల నర్సింహయ్య అధ్యక్షత వహించారు.

విద్యాప్రమాణాలు తగ్గుతున్న పరిస్థితిని సమీక్షించేందుకు మండలంలోని ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

విద్యాప్రమాణాలు పెంపుకై, ఉపాధ్యాయులు, సర్పంచులు, తల్లిదండ్రులు బాధ్యత వహించాలని స్థానిక శాసనసభ్యుడు శ్రీ నర్రా రాఘవరెడ్డి ఉద్బోధించారు. విద్యావర్గతిలో 91 శాతం మంది విద్యార్థులు పాస్ అయ్యారని మండల విద్యాధికారి శ్రీ కొణారెడ్డి తెలియజేశారు. 1, 2, 9, 10 తరగతుల పాఠ్యపుస్తకాలు ఇంతవరకు అందలేదని, సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ నారాయణరెడ్డి తెలిపారు. మండలంలో సాంబమనూరి, తదితర వరి విత్తనాలను 12 టన్నులవరకు పంపిణీ చేశామని వ్యవసాయ అధికారి తెలిపారు. జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకంలో నాలుగు గ్రామాలను ఎంపికచేసి 60 ఎకరాలమేర ఎరువులు, విత్తనాలు సబ్సిడిపై సరఫరా చేస్తామని వ్యవసాయశాఖాధికారి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి మందులన్నీ బ్లాక్ మార్కెట్‌కి తరలించి వసూళ్లు మందులుంచుతున్నారని కో-ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి దేవమ్మ ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సమావేశాలకు హాజరుకావడంలేదని, ఆయనపై వైద్య ఆరోగ్య శాఖాధికారికి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని శ్రీ నర్సింహయ్య తెలియజేశారు. ప్రభుత్వం వేయించిన బోర్లు చెడిపోతున్నాయని, వాటిని పట్టించుకోవడంలేదని తాటికల్లు సర్పంచ్ శ్రీ ఎం. లింగయ్య ఆరోపించారు.

మహబూబ్‌నగర్‌కు 'రోజ్‌గార్' నిధులు విడుదల

నాగర్‌కర్నూలు, జూలై 14:

జవహర్‌రోజ్‌గార్ పథకం ద్వారా 1990-91 సంవత్సరానికి మహబూబ్ నగర్ జిల్లాకు 1,84,15,000 రూపాయలు విడుదల అయినట్లు జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ షాబుద్దీన్ తెలిపారు.

ఇటీవల జరిగిన డివిజన్‌స్థాయి అధికారుల సమావేశంలో ఆయన వెల్లడించారు.

నాగర్‌కర్నూలు డివిజన్‌లోని 16 మండలాలలో 45,14,860 రూపాయలు విడుదల చేశామని, ఈ నిధులద్వారా 5,50 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని, మండల అభివృద్ధి అధికారులకు చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం ప్రారంభించే కొత్త అభివృద్ధి పనులకు ముందుగా గత సంవత్సరంలో పూర్తికాని పనులు ముందు పూర్తి చేయాలని ఆయన సూచించారు.

మధ్యదళారీల తరపున కాకుండా స్వచ్ఛంద సంస్థల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని అభివృద్ధి అధికారులకు సూచించారు.

సమావేశంలో పట్టువరిక్రమ, సంక్షేమ పథకాలు, సెట్మా, బయోగ్యాస్ తదితర పనులగురించి సమీక్షించారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఆర్.డి.ఒ శ్రీ వి. మల్లారెడ్డి, సంక్షేమశాఖ ఉప సంచాలకులు శ్రీ కె.వి.సుబ్రహ్మణ్యం, 'సెట్మా' అధికారి శ్రీ బి.ఆర్.దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో కాంగ్రెస్‌బలహీనత

దేవరకొండ, జూలై 14:

నల్లగొండ జిల్లా దేవరకొండ కాంగ్రెస్(ఐ) పార్టీ బలహీనతశలో వుందని, దేవరకొండలోనున్న కార్యాలయభవనంలో ఏనాడు కార్యకర్తల సమావేశాలు జరిగిన పరిస్థితి రాలేదని, దీనివల్ల కార్యకర్తలలో అసంతృప్తి నెలకొని వుందని యువజన కాంగ్రెస్ సభ్యులు శ్రీ పసోబు, శ్రీ నబ్లాలు విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు దేవరకొండను నిర్లక్ష్యం చేస్తూ, కార్యకర్తలకు ఎలాంటి చేయూతనివ్వడంలేదని వారు వాపోయారు. రాష్ట్ర నాయకులు కల్పించుకొని ఇక్కడి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాధికారులసమావేశాలు

నాగర్‌కర్నూలు, జూలై 14:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాధికారుల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామాధికారుల సమావేశాలు వివిధచోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు శ్రీ పి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 13న అచంపేట, కొల్లాపూర్, 14న గద్వాల, ఆలంపూర్, 15న వనపర్తి, అమ్రాబాద్, 16న మహబూబ్‌నగర్, మక్తల్, 17న జడ్చర్ల, షాద్‌నగర్ తాలూకాలో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

నోటిఫికేషన్

సూపరింటెండింగ్ ఇంజనీర్, సివిల్‌సర్కిల్, ఐడిల్‌ప్రాజెక్ట్స్, నాగార్జునసాగర్ వారి హెడ్‌క్వార్టర్లు, శ్రీశైలం వెస్ట్, మహబూబ్‌నగర్‌జిల్లానకు బోర్డు ఉత్తర్వులు మార్చబడినది.

ఈ కార్యాలయమునకు సంబంధించిన అన్ని సంప్రదింపులు ఈ దిగువ చిరునామాతో జరపవచ్చును.

సూపరింటెండెంట్ ఇంజనీర్,సివిల్ సర్కిల్,
ఐడిల్ ప్రాజెక్ట్స్,శ్రీశైలంవెస్ట్-509326,మహబూబ్‌నగర్‌జిల్లా.

విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి-మీకుమరింత సేవచేయడానికి మాతోసహకరించండి

సూపరింటెండింగ్ ఇంజనీర్
సివిల్ సర్కిల్, ఐడిల్
ప్రాజెక్ట్స్,శ్రీశైలంవెస్ట్

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.EWS/WKS/31/907 తేది: 3-7-90

ఈ క్రింది పనులకుగాను సీలువేసిన కవర్లలో బహిరంగ టెండర్లు 9-8-90 నాడు మ.3-00గం. వరకు దిగువ సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరణ	సుమారు విలువ	దరావత్తు సొమ్ము రూ.
1.	కాస్ట్‌ఐరన్ బి.జి.డిప్ లారీఫీల్డ్ తయారు చేసి,సరఫరాచేయుట	4,10,000/-	10,000/-

టెండరుపారంలు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్లీతపారంలందే వుండవలెను. టెండరుపారం అమ్మకంపన్నుతో చేరి వ్యక్తిగతంగా రూ.32/- (ముప్పది రెండు రూపాయలు)లకు, పోస్టుద్వారా 47/- (నలభై ఏడు రూపాయలు)లకు చీఫ్ కాషియర్, సికింద్రాబాద్, హైదరాబాద్ లేదా ద.మ.రైల్వేపైగల ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి పొందిన నగదురశీదు పొందువరచి టెండరుఫారంలు పొందవలెను. టెండరుఫారం ఖరీదును ఎట్టి పరిస్థితులయందు తిరిగి ఇచ్చుటగాని, లేదా బదిలీచేయుటగాని జరగదు. నిర్లయించిన దరావత్తుసొమ్ము జతచేసి పంపని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

1. వ్యక్తిగతంగా టెండరుఫారం జారీచేయు ఆఖరుతేది మరియు సమయం నాడు రు:12-00 గం.వరకు
2. పోస్టుద్వారా టెండరుఫారం జారీచేయు ఆఖరితేది: 31-7-90
3. దరావత్తుసొమ్ము డిపాజిట్టు చెల్లించవలసిన ఆఖరితేది:8-8-90 నాడు మ. 2-00 గం. వరకు
4. టెండరుఫారంలు దాఖలుపరచవలసిన ఆఖరితేది:9-8-90 నాడు మ.3-30 గం.
5. టెండరు ఫారములు తెరిచే తేది మరియు సమయం: 9-8-90 మ. 3.30 గం.

వర్క్స్ మేనేజర్, ఇంజనీరింగ్ వర్క్‌షాపు, లాలాగూడా వారి కార్యాలయం నందు టెండరుఫారం డిపాజిట్ చేయడానికి వుంచబడిన పెట్టెలో 9-8-90 నాడు మ.12-00 గం. మండి సా. 3-00 గం. వరకు డిపాజిట్టు చేయవలెను.

ఆలస్యం లేదా జాప్యం అయిన టెండరుఫారంలు అంగీకరించబడవు.

గమనిక: ఒక వేళ 9-8-90 తేదీ సెలవుదినముగా ప్రకటించబడిన యెడల, టెండరు మరునటి పనిదినమున అదే సమయంలో తెరువబడును.

వర్క్స్‌మేనేజర్,
ఇంజనీరింగ్ వర్క్ షాపు,
లాలాగూడ

PUB 231/90-91

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.CW/148/WV/4460 తేది: 5-7-90

ఈ క్రింది పనికి దిగువసంతకందారునిచే ఐటం రేటు పద్ధతిమీద/పర్సంటేజ్ పద్ధతిమీద బహిరంగ టెండర్లు సీలువేసిన కవర్లలో 9-8-90 నాడు మ.1-00 వరకు కోరబడుచున్నవి.

వ నం.	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన దరావత్తుసొమ్ము రూ.
1.	Proposed deep screening of track and thorough packing of track between Km.30/0 to 48/50. (Total 18.50 Kms.)	8,88,000/-	17,760/-

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్లీతపారంలందే వుండవలెను. ప్రతి టెండరుపారంవకు రూ.265-15 (రెండువందల అరవై రూపాయల పదిహేను పైసలు మాత్రం)లను చీఫ్ కాషియర్/డివిజనల్ కేషియర్(పే) ద.మ.రైల్వే, సికింద్రాబాద్ లేదా ద.మ.రైల్వే ఏ రైల్వేస్టేషన్ నందైనా చెల్లించి పొందిన రశీదును ఈ కార్యాలయంనందు పొందువరచవలెను. సరాసరి చెల్లింపులు ఈ కార్యాలయంనందు అంగీకరించబడవు మరియు ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
2. టెండర్లతోపాటు దరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. వ్యక్తిగతంగా టెండరుఫారంలు 7-8-90నాడు సా.5-00 గం.వరకు సరఫరా చేయబడును. టెండర్లు ఈ క్రింద సంతకందారుని కార్యాలయం నందు 9-8-90నాడు మ.3-00 గం.ల వరకు తెరువబడును. టెండర్లు తెరచు సమయంలో టెండరుదార్లు ఎవరయినా హాజరుకాదలచినపక్షంలో హాజరుకావచ్చును.
4. ఒకవేళ ఏ కారణంవల్లనైనా 9-8-90నాడు సెలవు దినముగా ప్రకటించిన ఎడల మరునటి పనిదినమున అదే సమయంలో తెరువబడును.

డి.ఆర్.ఎమ్. వర్క్స్, బిజి,
సికింద్రాబాద్.

PUB 247/90-91.

ఆకాశవాణి 15-7-90 ఆదివారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గీతం
6.10 భక్తిరంజని
6.30 ఈనాటిప్రసార విశేషాలు
7.30 ఈమానవుపాట
7.35 జాగృతి-గిరిజన సంక్షేమకార్యక్రమం
7.45 స్తుతిమాల
8.30 జీవనరేఖ
8.50 చిట్టిబాబు-వీణావాద్యం
9.30 రంగస్థలం
9.45 జానపదగేయాలు
11.00 చిత్రసీమ
మ

కావాలనల కీలల్లో అటవీ మంత్రి

న్యూఢిల్లీ, జూలై 14: [illegible] కాలుష్యం నుంచి ప్రజ[illegible]డడానికి పర్యావరణ పరిరక్షణ [illegible]లు [illegible]పించాలని పర్యావరణ, శాఖ [illegible]మంత్రి శ్రీమతి మేనకాగాంధీ [illegible] నిర్ణయాన్ని ఆశాఖ కాబినెట్ [illegible]తి శ్రీ నీలమణిరౌత్రాయ్ బుట్టదా[illegible] చేయుటంతో యిద్దరు మంత్రుల [illegible] తలఎత్తిన విభేదాలు పరాకాష్టకు [illegible]తున్నాయి. ప్రధాన మంత్రి కిందగల [illegible]వరణశాఖను నిన్నమొన్నటి వరకూ [illegible]తంత్రంగా నిర్వహించిన శ్రీమతి [illegible]గాంధీ తీసుకున్న 50 నిర్ణయాలను శ్రీ రౌత్రాయ్ కాబినెట్ మంత్రి అయిన [illegible]డు నాలుగు వారాల్లోనే బుట్టదాఖలు [illegible]సినట్లు తెలుస్తున్నది. శ్రీమతి మేనకా[illegible]ంధీ తీసుకున్న నిర్ణయాలను బుట్ట[illegible]ఖలు చేయుటానికే శ్రీ రౌత్రాయ్‌ని [illegible]బినెట్ మంత్రిగా ఆమె నెత్తిన కూర్చో[illegible]బెట్టారా అనే అనుమానం కూడా పరి[illegible]లకులకు ఏర్పడుతున్నది. అంటే నిర్ణ[illegible]యాలు తీసుకున్నప్పుడు ప్రధాని వి.పి.సింగ్ [illegible]స్తాం వుండనటానికి అవకాశాలు కని[illegible]పిస్తున్నాయి. అందుకే శ్రీమతి మేన[illegible]కాగాంధీ గురువారంనాడు ప్రధానమం[illegible]త్రి [illegible] కలుసుకొని శ్రీ రౌత్రాయ్ వ్యవ[illegible]హరిస్తున్న తీరుపై తన ఫిర్యాదులను వ్రాతపూర్వకంగా తెలియచేశారు. ఈ లేఖకు ప్రధాని యిచ్చే సమాధానంపైననే మంత్రిమండలిలో కొనసాగటమా, తప్పుకోవటమా అన్న విషయంపై శ్రీమతి మేనకా నిర్ణయం ఆధారపడి వుంటుందని ఆమెకు సన్నిహితులైన వారు చెబుతున్నారు.

లేఖ అందుకున్న ప్రధాన మంత్రి ఆమెను కొనసాగమని కోరారు కాని సమస్యకు అది పరిష్కారంకాదు. అసలు సమస్య వేరేవుంది. పర్యావరణ కోర్టుల ఆలోచనను పారిశ్రామికులు, పరిశ్రమల శాఖ తీవ్రంగా వ్యతిరేకించింది.

ఇలాంటి కోర్టులు ప్రజలకు మేలుచేసినా చేయకపోయినా పారిశ్రామిక ప్రగతికి ప్రతిబంధకాలుగా తయారౌతాయనీ, భారత పరిశ్రమలలో పెట్టుబడి పెట్టదలచిన విదేశీ పారిశ్రామికులు వెనుతిరిగి చూడకుండా పారిపోతారనీ పరిశ్రమల శాఖ అధికారులు అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

విదేశీపెట్టుబడులవైపు మొగ్గుచూపుతున్న ప్రధానమంత్రి ఈ కోర్టులను అనుమతించజాలరని అనుకుంటున్నారు. పరిశ్రమలశాఖ చెప్పేదానిలో కొంత ఏజంటేకపోలేదు. వారివాదంతో ప్రధాని ఏకీభవించటంలోనూ ఆశ్చర్యంలేదు. ఈ కోర్టుల విషయంలోనే కాక మిగిలిన విషయాలను గురించి కూడా శ్రీ వి.పి. సింగ్ శ్రీమతి గాంధీని అంతర్యంలోకి తీసుకొని ప్రతి నిర్ణయంలోనీ మంచి చెడ్డలను చర్చించివుంటే బాగుండేది. శ్రీ ఉన్నికృష్ణన్ విషయంలో చేసినట్లు శ్రీమతి మేనకాగాంధీ పర్యావరణశాఖ నుంచి మరో శాఖకు బదిలీచేసినా సరిపోయేది. ప్రధాని ఈ రెండు పనులూ చేయకుండా శ్రీమతి మేనకాగాంధీ నిర్ణయాలను రద్దుచేయటానికి పనిగట్టుకొని ఒక కాబినెట్ మంత్రిని నియమించటంతో వ్యవహారం అంతా రచ్చకెక్కింది. శ్రీ రౌత్రాయ్ ఏ నిర్ణయం చేసినా తనకేమీ సంబంధంలేదని తరువాత తప్పుకునేందుకే ప్రధాని ఈ పనిచేసి వుండవచ్చు. శ్రీ రౌత్రాయ్‌ని కాబినెట్ మంత్రిగా నియమించటంతో శ్రీమతి మేనక తనకు తానుగానే తప్పుకుంటుందని ఆయన ఆశించివుండవచ్చు. కాని శ్రీమతి మేనకకు తాను చేపట్టిన కార్యక్రమంలో విశ్వాసం మెండు. అత్త

అప్రకటిత యుద్ధాన్ని గుర్తించండి: ఆర్.ఎస్.ఎస్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14: [illegible]నంజాబ్, కాశ్మీర్ రాష్ట్రాలలో పాకి[illegible]స్తాన్ అప్రకటిత యుద్ధాన్ని కొనసాగిస్తూ [illegible]థకం ప్రకారం ఉగ్రవాదులకు శిక్షణ [illegible]చ్చి మారణహోమాన్ని జరుపుతున్నదని [illegible]రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం అఖిల [illegible]రతీయ కార్యాకారి మండలి ఆరోపిం[illegible]ంది.

ఈ సంఘం ఆమోదించిన తీర్మానాను ఈరోజు పత్రికలకు విడుదలచేస్తూ [illegible] రెండు రాష్ట్రాలలో పాకిస్తాన్ [illegible]కటిత యుద్ధాన్ని కేంద్ర ప్రభుత్వం [illegible]ద్ధంగా గుర్తించి చర్యలు తీసుకోవాలని [illegible]ర్కొంది.

• రెండు రాష్ట్రాలలో ఉగ్రవాదా[illegible] వ్యతిరేకంగా నిరంతరం పోరాటం [illegible] కలుసుకొని శ్రీ రౌత్రాయ్ వ్యవ[illegible]కూలనీ, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత [illegible] రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న[illegible] సంఘం ఒక తీర్మానంలో [illegible]ంది.

[illegible]శంలో ఉగ్రవాదం, విచ్ఛిన్నకర శక్తుల [illegible]కలాపాలు [illegible]సమగ్రత సమైక్య[illegible]కు ముప్పు [illegible] విధంగా పరిణమిం[illegible]యని, క్లిష్టమైన పరిస్థితులకు [illegible]తిపాయిం[illegible] సంఘం ఈ తీర్మా[illegible]లో తెలిపిం[illegible]

పంజాబ్, కా[illegible]లలో ప్రతిరోజు జరు[illegible]తున్న హత్య, కిడ్నాప్ సంఘ[illegible]లు ఘోరంగా ఉన్నాయని [illegible]స్థానంలోని, బీహార్‌లోని ఐ.పి.ఎఫ్, [illegible]ంధ్రప్రదేశ్ పీపుల్స్‌వార్ గ్రూపుకు [illegible]చెందిన వక[illegible] కార్యకలాపాలు, ఉగ్ర[illegible]ట కార్యకలాపాల మాదిరిగా బలపడి [illegible]దోళన [illegible]ంచే విధంగా పరిణ[illegible]ంచాయని [illegible]స్థాం రాష్ట్రంలో ఏర్పా[illegible]డ ఉగ్రవాద వర్గం ప్రతిరోజు బంద్ [illegible]బు [illegible]వడం పరిపాటి అయిం[illegible]దని, తమిళనాడులో విచ్ఛిన్నకర శక్తుల హింసాపాదం చెచ్చరెగి పోతున్నదని అఖిల భారతీయ కార్యాకారి మండలి మరొక తీర్మానంలో ఆందోళనను వ్యక్తం చేసింది.

ఈ దేశం ఎదుర్కొంటున్న క్లిష్టతర మైన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఈ సవాళ్ళను ఎదుర్కోడానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించి అమలు చేయాలని ఈ సంఘం ఈ తీర్మానంలో కోరింది.

'గాలి'కి దృష్టిలోపం: సుధాకర్ రెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14: రాష్ట్రంలో ప్రభుత్వం కనిపించడం లేదంటున్న తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు దృష్టిలోపానికి శస్త్రచికిత్స చేయించుకోవాలని అఖిల భారత యువజన కాంగ్రెస్ (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకరరెడ్డి యివాళ ఇక్కడ సలహా ఇచ్చారు.

శ్రీ నాయుడు దృష్టిలోపాన్ని సరిదిద్దుకోవాలని శ్రీ సుధాకరరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. తెలుగుదేశం పార్టీలో అంతర్గత కలహాలకు కలత చెందిన శ్రీ ముద్దుకృష్ణనాయుడు తాను వున్నానని చెప్పకోడానికి ప్రకటనలు చేస్తూ వుంటారని శ్రీ సుధాకరరెడ్డి ఎద్దవా చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి విదేశీపర్యటనకు వెళ్లేముందు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారనీ ఆ ఉపసంఘం ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు యిచ్చే ఆదేశాలను అమలు చేస్తున్నారని శ్రీ సుధాకరరెడ్డి చెప్పారు.

మంత్రివర్గ ఉపసంఘం అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు రాజ్యాంగాతీతంగా ఏమీ జరగడం లేదని ఆయన స్పష్టం చేశారు, లోగడ తెలుగుదేశం పాలనలో జరిగిన అవకతవకలు అందరికీ విదితమేనని ఆయన అన్నారు.

హర్యానాలో శ్రీ దేవీలాలను తిరిగి ముఖ్యమంత్రి చేయడం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని శ్రీ సుధాకరరెడ్డి వ్యాఖ్యానించారు. మెహం సంఘటనలపై న్యాయవిచారణ నిపేదిక అందకుండా శ్రీ దేవీలాల్ తిరిగి ముఖ్యమంత్రి పదవి స్వీకరించడంలో ఔచిత్యమేమిటని శ్రీ సుధాకరరెడ్డి ప్రశ్నించారు. నేషనల్ ఫ్రంట్ వల్లించే నైతిక రాజకీయాలు యివేనా అని ఆయన అడిగారు. శ్రీ వి.పి.సింగ్ బ్లాక్‌మెయిల్‌కు గురి అవుతున్నారని ఆయనకు పరిపాలించే అర్హత పోయిందని శ్రీ రెడ్డి చెప్పారు. శ్రీ దేవీలాల్‌కు తిరిగి ముఖ్యమంత్రి పదవి అప్పగించడం రాక్షస రాజ్యానికి పట్టాభిషేకంగా శ్రీ సుధాకరరెడి వర్ణించారు.

బొమ్మయ్‌దే బాధ్యత

మద్రాసు, జూలై 14: హర్యానా ముఖ్యమంత్రిగా దేవీలాల్ తిరిగి పదవిని అధిష్ఠించటానికి ప్రధాని శ్రీ వి.పి. సింగ్, జనతాదల్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్ పూర్తిబాధ్యత వహించవలసి వుంటుందని బి.జె.పి. ప్రధానకార్యదర్శి శ్రీ కృష్ణలాల్ శర్మ పేర్కొన్నారు. ఆయన ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ప్రధాని మీద వుందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి వర్గంలో ముగ్గురు మంత్రుల రాజీనామా హర్షణీయ పరిణామం కాదని ఆయన పేర్కొన్నారు.

మేహం సంఘటనలకు సంబంధించి శ్రీ దేవీలాల్ న్యాయవిచారణను ఎదుర్కొంటున్నారనీ, అలాంటి వ్యక్తిని హర్యానా జనతాదల్ శాసనసభ్యులు తిరిగి ఎన్నుకోకుండా వుండవలసిందనీ ఆయన అన్నారు.

మేహం సంఘటన సందర్భంగా నేషనల్ ఫ్రంట్ రాజకీయ వ్యవహారాల కమిటీ దేవీలాల్ రాజీనామా చేయాలని ఆదేశించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలో పరిణామాలు ప్రధానికి తెలియకపోయినా, ఆయన వివరణ ఇవ్వాలని శ్రీ శర్మ తెలిపారు.

పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు శ్రీ దేవీలాల్ బాధ్యుడంటూ శ్రీ శర్మ నిందించారు. శ్రీ దేవీలాల్ మేహం నించి ఎన్నిక కావాలనీ, శ్రీ దేవీలాల్ శిర్సా పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసి తిరిగి ఎన్నిక కావాలని ఆయన సవాల్ విసిరారు. అప్పుడు మాత్రమే వారికి గల ప్రజాదరణ తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

జూలై 21,22,23 తేదీలలో జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంతో తమ సంబంధాన్ని గూర్చి సమీక్ష జరుపుతామనీ, రామజన్మభూమి విషయం కూడా చర్చిస్తామనీ ఆయనఅన్నారు.

"విద్యార్థిపరిరక్షణ సంస్థ" ఆవిర్భావం

రామగుండం, జూలై 14: రామగుండం మండలం లోనే గాకుండా రామగుండం నోటిఫైడ్ ఏరియా పరిధిలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవడానికి ఇటీవల ఇక్కడ "విద్యార్థి పరిరక్షణ సంస్థ" అనే నూతన సంస్థ ఆవిర్భవించింది.

ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా పోరాడడమే తమ లక్ష్యమని విద్యార్థుల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ ఆశయమని సంస్థ ఉపాధ్యక్షురాలు ఎ. సుగుణ విలేఖరులకు తెలిపారు. ఇంతేగాక దాదాపు రెండు లక్షల కార్మికుల కుటుంబాల నుండి అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిరోధించడం, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలకు ఎగనామం పెట్టట్టం పాఠశాలల్లో పాఠాలు సరిగా చెప్పకుండా ట్యూషన్లు, ట్యుటోరియల్ కాలేజిని నడుపుతున్నవారికి తగిన బుద్ధి చెప్పటం, విద్యార్థులచే ఇంటివద్ద పని చేయించుకునే ఉపాధ్యాయుల ఆటలు కట్టించడం మహిళ ఉపాధ్యాయులపట్ల, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిని ఎదుర్కోవడతో, 7,10 వ తరగతుల విద్యార్థులను పాస్ చేయిస్తామని చెప్పి లంచాలు తీసుకుంటున్న ఉపాధ్యాయుల బండారాన్ని బయట పెట్టడమే తమ ఆశయమనీ, ప్రభుత్వం గాని సింగరేణి యాజమాన్యం గాని ఇక్కడి విద్యార్థులకు సరిపోయే అన్ని పాఠశాలలు నెలకొల్పేవరకు ఉద్యమం నడుపుతామని ఎ.సుగుణ తెలిపారు.

ప్రాణిక్ష పెట్టండి! కతండ్రి ఆవేదన

హైదరాబాద్, జూలై 14: [illegible]తమ కూతురికు మూత్రపిండాలు చెడి [illegible]మె తండ్రులు మధ్య వున్న [illegible], ఆమెకు కిడ్నీదానంచేసే వ్యక్తి దొరకనీ, అయితే ఆయనకు తగినంత [illegible]గాల్యం చెల్లించలేని దీనపరిస్థితిలో [illegible]మ వున్నానని రిటైర్డు ఉద్యోగి పి.రా[illegible]కృష్ణ తెలిపారు. ఇలాంటి పరిస్థి[illegible]లో దాతలు విరాళాలు యిచ్చి తన [illegible] ప్రాణాల్ని కాపాడవలసినదిగా ఆయన [illegible]ప్తి చేసారు. ప్రభుత్వం తన పరి[illegible]ని గుర్తించి ఆపరేషన్ చేయుటా[illegible]

[illegible] విర్నాట్లు చేసిందని ఆయన తెలి[illegible]పు. కిడ్నీ దాతకు డబ్బు చెల్లించటా[illegible]నికి ప్రజలు విరాళాలు ఇవ్వవలసినదిగా [illegible]అన మువని చేసారు. ఆపరేషన్ [illegible]త్వరగా జరగాలని డాక్టర్లు చెపు[illegible]న్నారనీ, కనుక దాతలు వీలైనంత [illegible]త్వరగా విరాళాలు చెల్లిస్తే తాను కృత[illegible]జ్ఞులైవుంటానని ఆయన మనవిచేశారు. విరాళాలు పంపించవలసిన చిరునామా: పి.రామ్మూర్తి, ఇంటినెంబర్ 15-89, న్యూమిర్జాలగూడా, సికింద్రాబాద్-47. ఈ చిరునామాకు పంపించవలసినదిగా ఆయన కోరుతున్నారు.

ఫ్రంట్ పీఠంపునాదులు

(1వ పేజీ తరువాయి)

ఎంతమాత్రం ఇష్టంలేదు. కాగల పని గంధర్వులు చేస్తారులే అన్న అభిప్రాయంతో బి.జె.పి మధ్యంతర ఎన్నికలకు తన సన్నాహాలు తాను చేసుకోవడం ఏనాడో ప్రారంభించింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఇంతవరకూ బలపరుస్తూ వచ్చిన ఉభయకమ్యూనిస్టుపార్టీలుకూడా చౌతాలా పునఃప్రతిష్ఠవిషయంలో తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తంచేయకతప్పలేదు.

గురువారంరాత్రి ప్రధాని ఇంట్లో జరిగిన విందు సమావేశానికి హాజరైన మిత్రపక్షాలనాయకుడు చౌతాలా విషయంలో ప్రధానిని నిగ్గదీశారనీ, ప్రధాని ఎలాంటి సమాధానం చెప్పలేకపోయారనీ తెలుస్తున్నది.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు శ్రీ రాజీవ్‌గాంధీ ఈ వ్యవహారం జనతాదల్ అంతరంగిక వ్యవహారం అవడంతో సరిపెట్టుకున్నారు. శ్రీ ఎం.జె.అక్బర్ వి.పి. సింగ్‌కు విలువలేమిటని అన్నారు. మరో కాంగ్రెస్ నాయకుడు శ్రీ భజన్‌లాల్ "చౌతాలాను తిరిగి గద్దె ఎక్కడాన్ని గురించి తనను సంప్రదించలేదని ప్రధాని అంటే, ఆయన శ్రీ దేవీలాల్‌ను, శ్రీ చౌతాలానూ తప్పించనైనా తప్పించాలి. అది చేతకాకపోతే రాజీనామా అయినా చేయాలి" అన్నారు.

కాంగ్రెసివారి దృష్టి అంతా శ్రీ దేవీలాల్‌పైనకాక శ్రీ వి.పి.సింగ్‌మీదనే కేంద్రీకృతమైనట్లు కనిపిస్తున్నది. శ్రీ వి.పి.సింగ్‌ను, ఆయన నైతికరాజకీయంలో కాలిట్టాన్ని పీల్చి చెండాడితే జనతాదల్, ప్రధాని కాగల రాజకీయ నాయకుడు లభించక తనంతతానుగానే విన్నాభిన్నమైపోతుందనీ కాంగ్రెస్‌వారి అంచనా.

శ్రీ రాజీవ్‌గాంధీ దళారీల విషయంలో చేసిన పోరపాటే శ్రీ వి.పి.సింగ్ నైతికరాజకీయాల విషయంలో చేశారు. దళారీలు పనికిరారని అన్నందుకు బోఫోర్స్ వ్యవహారం రాజీవ్‌గాంధీని రచ్చకెక్కించి గద్దెదించింది. నైతికరాజకీయ నినాదంతో వ్యక్తిత్వాన్ని పెంచుకొని దేశాన్ని నమ్మించిన వి.పి.సింగ్‌లో ఏతి నేతిబీరకాయంతయి అని తేలిపోగానే ప్రజలలోనూ, పార్టీలోనూకూడ ఆయన అంటే అపనమ్మకం పెరిగిపోయింది.

అసలైతికరాజకీయాన్ని సృష్టించింది శ్రీ హెగ్డే అంటారు. ఆ మాటలను శ్రీ వి.పి. సింగ్ ఎరువు తీసుకొని ఆయనకన్న పెరిగిపోయాడు. "నీతిగల రాజకీయం గాని; దళారీలులేని వ్యాపారంగాని లేనేలేదన్నాడు ఒక కాకలుతీరిన రాజకీయవేత్త, శ్రీ దేవీలాల్ ఈ కోవకు చెందినవారే. ఆయనది సమస్యాత్మక రాజకీయం. నైతిక రాజకీయంకన్న సమస్యాత్మక రాజకీయం ప్రధానమని ప్రధానిని ఒప్పించటంలో ఆయన కృతకృత్యులయ్యారు. నైతిక రాజకీయంవల్లించే శ్రీ హెగ్డే సారాసీసాల కుంభకోణం కేసులో రాజీనామా చేసినట్లు చేసి ఆ మరుక్షణం ముఖ్యమంత్రిగా ఎన్నికకావటానికి యే నీతి అడ్డురానప్పుడు హర్యానా ముఖ్యమంత్రి పదవికి క్రమశిక్షణగలపార్టీ కార్యకర్తగా ప్రధాని ఆదేశాన్ని మన్నించి రాజీనామా చేసిన శ్రీ చౌతాలా 50 రోజుల తరువాత తన శాసనసభ్యులు కోరినప్పుడు గద్దె ఎక్కటానికి ఏ నీతి అడ్డువస్తుంది.

శ్రీ దేవీలాల్‌కు కావలసింది [illegible] కుమారునికి ఒక కుర్చీ. శ్రీ వి.పి.సింగ్‌కు కావలసింది తాను కూర్చున్న కుర్చీ. ఇదీ సమస్యాత్మక రాజకీయాల్లో అవలు సమస్య. ఈ సమస్యకు ప్రధాని, ఉపప్రధాని కుదుర్చుకున్న ఒప్పందమే చౌతాలాను తిరిగి గద్దె ఎక్కించటం.

చౌతాలా అయితే తిరిగి గద్దె ఎక్కారు. అయితే ప్రధానికి మాత్రం తాను కూర్చున్న గద్దె క్షణక్షణానికీ వేడెక్కి పొగలూసెగలూ కక్కటం మొదలుపెట్టింది.

శ్రీ వి.పి.సింగ్ గద్దె ఎక్కిననాటిమంచి అయిన దానికీ కానిదానికీకూడ ఆయనను సమర్థిస్తూ వచ్చిన పత్రికలున్నైతం ఆయనను స్తనశ్యవరీక్ష చేయటంప్రారంభించాయి. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంచేత పద్మవిభూషణ బిరుదాన్ని అందుకున్న శ్రీ అరుణ్‌శౌరిపైతం ప్రధానికీ, ఉపప్రధానికీ మధ్య కుదిరిన ఒప్పందం అధ్యక్షాధ్యక్షమీద, ఎన్నికల కార్యవిధానపు మానభంగంమీదా జరిగిందని అభివర్ణించారు. మేహం రాజకీయాన్ని బుట్టదాఖలు చేయటం అవసరరాజకీయమైతే బోఫోర్సు రాజకీయాన్ని కొనసాగించటం అవసర రాజకీయం అనుకోవటంలో తప్పేమిటని శ్రీ శౌరి ప్రశ్నించారు.

బోఫోర్స్ విషయంలో ఆదిలో ఆడిన ఒక అబద్ధం అనేక పరిణామాలకు, అనర్థాలకు దారితీసి ఒక ప్రభుత్వపు భవితవ్యాన్నే మార్చివేసిందనీ, ఈసారి మేహం బోఫోర్స్‌గా పరిణమించి ఆదిలో చౌతాలాను, తరువాత దేవీలాల్‌ను, ఆ తరువాత జనతాదల్‌ను, చివరికి శ్రీ వి.పి.సింగ్‌ను భ్రష్టుపట్టించిందనీ శ్రీ శౌరి అన్నారు. తాను మిగిలినవారికన్న భిన్నంకాదని శ్రీ వి.పి.సింగ్ గుర్తు చేశారనీ, ఇక ఆయనపై ఆధారపడాల్సిన పనిలేదనీ అన్నారు.

శ్రీ వి.పి.సింగ్‌ను గురించి ఆదినుంచి ఆయనను నమ్ముతూ వచ్చిన శ్రీ శౌరి చెప్పిన విషయాలు శ్రీ శౌరికి కొత్తగా అర్థమై వుండవచ్చు కాని నిజానికి ఆదినుంచీ కాంగ్రెస్‌వారు అంటున్న మాటలే అవి. ఎటొచ్చీ అవి కాంగ్రెస్ వారి మాటలని ఇంతవరకూ కొట్టివేస్తూ వచ్చిన శౌరి ఇప్పుడు వాటిని విశ్వసించటమే విశేషం. శ్రీ శౌరి వెల్లడించిన అభిప్రాయాలలో ఒక విశేషంకూడ వుంది. మేహం విషయంలో అవసరరాజకీయం నడిపిన శ్రీ వి.పి.సింగ్ బోఫోర్స్ విషయంలో అదేపని చేయలేదని నమ్మకం ఏమిటని ప్రశ్నించారు. ఈ మాటల్లో ధ్వనిస్తున్న అంతరార్థం అందరికీ విదితమౌతూనే వుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా బోఫోర్స్ దుమారాన్ని సృష్టించి ఆ దుమారం తగ్గిపోకుండా సంవత్సరాల తరబడి అహర్నిశలూ కృషి చేసిన వ్యక్తి శ్రీ అరుణ్‌శౌరి. అదే శౌరి ఈ రోజున బోఫోర్స్ దుమారం వి.పి.సింగ్ అవసర రాజకీయం ఎందుకు కాకూడదని ప్రశ్నించటంలో అందుకు సంబంధించిన సమాచారం అంతా అందచేసింది శ్రీ వి.పి.సింగేనన్న ధ్వని వినిపిస్తున్నది. అదంతా తప్పుడు సమాచారం కావచ్చనే అనుమానమూ ధ్వనిస్తున్నది.

కొందరిని కొంతకాలం మోసగించవచ్చు. కొందరిని ఎల్లకాలం మోసగించవచ్చు. ఎల్లరినీ ఎల్లకాలం దగా చేయటం అసాధ్యమనే పాతమడికార్యం జనతాదల్‌వర్గాలలోనైతం వినిపిస్తున్నది.

టీ.వి.లో వారానికి ఐదు సినిమాలు

న్యూఢిల్లీ, జూలై 14: ఎన్నేనెల నుండి ప్రతిశనివారం హిందీ చలనచిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ శ్రీ శివశర్మ ప్రకటించారు.

యు.ఎన్.ఐ. వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ శివశర్మ ఈ విషయాన్ని తెలియచేశారు.

ప్రమోదాత్మకంగా ప్రతిశనివారం సాయి 5-30 గంటలకు ఈ చిత్రాన్ని ప్రసారం చేస్తామని ఆయన చెప్పారు. ఢిల్లీ కేంద్రం ద్వారా ప్రతి ఆదివారం ప్రసారమవుతున్న హిందీచలన చిత్రానికి ఇది అదనం. ఇది కేవలం ఢిల్లీ కేంద్రం కార్యక్రమాలను ప్రసారం చేసే రిలేకేంద్రాల పరిధిలోనే ప్రసారం కాగలదని ఆయన తెలిపారు. మిగతాప్రాంతాల వారు స్వేచ్ఛగా తమ ప్రాంతీయభాషాచిత్రాలను ప్రసారం చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

ఢిల్లీకేంద్రం ద్వారా ప్రసారమయ్యే ఈ చిత్రాన్ని జలంధర్, శ్రీనగర్, జైపూర్, లక్నో, మధ్యప్రదేశ్ టీవీపార్ ప్రాంతాల దూరదర్శన్ వీక్షకులు మాత్రమే చూడగలరు.

ఇది ఇలా వుండగా, జాతీయ,అంతర్జాతీయ సంఘటనలను ప్రసారంచేసే హిందీ, ఇంగ్లీషు సంచిక కార్యక్రమాలను జూలై 21నుండి ప్రారంభిస్తామని, అర గంటసమయం ప్రసారమయ్యే హిందీసంచిక కార్యక్రమం శనివారం రాత్రి 8-30 గంటలకు, ఇంగ్లీషు కార్యక్రమం రాత్రి 9-30 గంటలకు ప్రసారం కాగలదని ఆయన తెలిపారు.

జూలై 17 నుండి ఇన్‌సాట్-1డి. ద్వారా దూరదర్శన్ కార్యక్రమాలను ప్రసారం చేయగలదు.

జూలై 20 నుండి ప్రతి శుక్రవారం అర్ధరాత్రి చలనచిత్రాన్ని రాత్రి 10.45 గంటలకు ప్రసారం చేస్తామని ప్రతి ఆదివారం ప్రసారంచేసే ప్రాంతీయచలన చిత్రం సమయాన్ని జూలై 22నుండి మార్పు చేసి మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రసారం చేస్తామని ఆయన తెలిపారు.

ప్రతి ఆదివారం దూరదర్శన్ వీక్షకులు కనీసం అయిదుచలనచిత్రాలైన చూస్తారని ఆయన తెలియజేశారు.

నగర 'దేశం' కన్వీనర్‌గా కృష్ణారెడ్డి పద్దు!

చార్మినార్, జూలై 14: హైదరాబాదు పట్టణ తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా శ్రీ తిగల [illegible] రెడ్డిని నియమించడం పట్ల పార్టీలోని వివిధ మండల స్థాయి నాయకులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

పార్టీలో చురుకుగా పనిచేసే కార్యకర్తలను విడిచి తిగల కృష్ణారెడ్డికి కన్వీనర్ పదవి కట్టబెట్టడం కోపనియమనీ, జరిగిన తప్పులు జరిగిపోయేయనీ, ఇక అందరి ఆమోదం తీసుకొని నిర్ణయాలు చేస్తామంటున్న అధిష్ఠానవర్గం, ఎవరి ఆమోదం లేకుండానే శ్రీ కృష్ణారెడ్డికి ఈ పదవి ఎలా కట్టబెట్టిందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

కృష్ణారెడ్డికి ఇచ్చిన పదవి రద్దుచేయని పక్షంలో మండలాల స్థాయిలో ఆందోళనలు చేపడుతామని, వారు హెచ్చరిక చేశారు.

నల్లధనంతో గృహనిర్మాణం

న్యూఢిల్లీ, జూలై 14: గృహనిర్మాణాల కోసం పొదుపుమొత్తాలను, నల్లధనాన్ని మళ్ళించాలని కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ మురళీమోహన్ చెప్పారు. జాతీయ గృహనిర్మాణ విధానం పై జరిగిన ప్రాంతీయ సదస్సును శ్రీమోహన్ శుక్రవారం ఇక్కడ ప్రారంభించారు.

సంస్థాగతమైన, ఆర్థిక పరమైన సహకారం అందజేయడం వలన గృహనిర్మాణానికి పరిశ్రమ పోదా కల్పించాలని ఆయన ప్రతిపాదించారు.

సహకార సంఘాల పాత్రను పెంచడం ద్వారా అన్ని రకాల ఆర్థిక వనరులను సమీకరించాలని, దీనికోసం సమగ్ర దృక్పథం అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

గృహనిర్మాణం కోసమే గృహనిర్మాణ పొదుపు పథకాలను అమలు చేయాలని, చిట్‌ఫండ్‌ల లాంటి విధానం అవలంబించాలని ఆయన చెప్పారు.

మద్రాసు, బొంబాయిలలో జరిగిన ప్రాంతీయ సదస్సులు కూడా గృహనిర్మాణ ఆవశ్యకతను నొక్కి చెప్పాయని ఆయన అన్నారు.

పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఫెడరల్ వ్యవస్థ కలిగిన మన దేశంలో ఒకే రకమైన గృహనిర్మాణ పద్ధతులు సరికావని, ఆయా ప్రాంతాల అనుకూలంగా పథకాలను రూపొందించుకోవాలని ఆయన అన్నారు.

గృహ నిర్మాణానికి సంబంధించిన జాతీయ విధానాన్ని రూపొందించే ముందు ఈముసాయిదా పత్రంపై జాతీయ స్థాయిలో చర్చజరగాలని ఆయన కోరారు.

ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో గ్రామీణ, పట్టణ పేదలకు ఉపయోగపడే ఎన్నో లాభాలున్నాయని ఆయన చెప్పారు.

జాతీయ గృహనిర్మాణ బ్యాంకు ఎన్నో ప్రోత్సాహకరమైన పథకాలను ప్రకటించిందని ఆయన తెలిపారు.

ఇందులో గృహనిర్మాణ రుణపథకం ఒకటి. గృహనిర్మాణం కోసం -అనేక ప్రాంతీయ సంస్థలు తమ కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నాయి.

ఈసదస్సులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంక్షోభంత్వరలోతొలుగుతుంది:దీపక్

న్యూఢిల్లీ, జూలై 14: ప్రధాని శ్రీ వి.పి. సింగ్ రాజీనామా యివ్వజూపడంవల్ల నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం త్వరలో తొలగిపోతుందన్న విశ్వాసాన్ని ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌కు రాజకీయ సలహాదారు శ్రీ కె.కె.దీపక్ వెల్లడించారు.

ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత సంక్షోభాన్ని సద్దుమణచేందుకు పార్టీ వేదికలలోను,ప్రభుత్వస్థాయిలోను గల అన్ని అవకాశాలను అన్వేషించడం జరుగుతుందని, సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఎలాంటి సమస్యతమకు కనిపించడంలేదన్నారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ మళ్లీ దుగుతారా? అని అడుగగా, ఈ విషయంలో యి

బదిలీలపై 'స్టే' ఇస్తే కోర్టుకెళ్తా: ఈరన్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 14:

జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడికేగల అధికారాలను కాలరాసి, నిబంధనలప్రకారం తాను జారీచేసే ఉత్తర్వులను ప్రభుత్వం నిలుపుదలచేస్తే సహించనని, ప్రభుత్వం ఇచ్చిన స్టే వ్యవహారాలను తాను న్యాయస్థానంలో సవాలు చేస్తానని కర్నూలు జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ శ్రీ మసాల ఈరన్న తెలిపారు.

ఈరోజు ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల తాను కర్నూలు జిల్లా 53 మండలాలలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లను తనకుగల అధికారాలకు లోబడి బదిలీలు చేస్తే, ఆ బదిలీలను ప్రభుత్వం నిలుపుదలచేసిందని, ఈ విషయాన్ని తాను పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ చెంగారెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చానని ఆయన తెలిపారు.

తాను చేసిన బదిలీలపై ప్రభుత్వం ఇచ్చిన స్టేని 36 గంటలలో రద్దుచేయకపోతే న్యాయస్థానంలో ప్రభుత్వం ఇచ్చిన స్టేని సవాలు చేస్తానని ఆయన తెలిపారు.

జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షుడిని కించపరిచేవిధంగాను, అధికారాలను అవహేళన చేసేవిధంగా ప్రభుత్వం వ్యవహరించకూడదని, గత తెలుగుదేశం ప్రభుత్వం వ్యవహరించిన విధంగానే తమ పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, జిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షుడు టీచర్లు మినహా, ఇతర సిబ్బందిని మూడు సంవత్సరాలైబడిన వారిని బదిలీ చేయవచ్చునని, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి 3-6-87న ఒక లేఖ ద్వారా తెలియచేసారని ఆయన తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి ఉత్తర్వుల మేరకు తాను మండలాలలోగల సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను బదిలీచేస్తే తన సబార్డినేట్‌గా ఉన్న జిల్లా అభివృద్ధి అధికారిని, ప్రస్తుత జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం ద్వారా స్టే తీసుకువచ్చి నిలుపుదలచేసారని ఆయన తెలిపారు.

తాను పోరాటాలుచేస్తే తనను ప్రభుత్వం భర్తరఫ్ చేయవచ్చునని ఆయన అన్నారు.

100 మంది బి.జె.పిలో చేరిక

ఉప్పల్, జూలై 14:

ఉప్పల్ గ్రామంలోని 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు భారతీయ జనతాపార్టీలో చేరినట్టు రంగారెడ్డి జిల్లా బి.జె.పి.ఎం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ తెలిపారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ విఫలమయిందని పనులు స్తంభించాయని ఎక్కువ మెజారిటీ కౌన్సిలర్లు ఉన్నా ఉప్పల్ గ్రామ అభివృద్ధి కుంటుపడిందని బి.జె.పిలో చేరిన కాంగ్రెస్ ముఖ్యులు శ్రీ మామిళ్ళ శ్రీశైలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కృష్ణదేవరాయ సహకార గృహనిర్మాణ సొసైటీలో అవకతవకలు

అదోని, జూలై 14:

అదోని సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఆర్. చంద్రశేఖర్ శ్రీ కృష్ణదేవరాయ సహకార హౌస్ బిల్డింగ్ సొసైటీ పాలకవర్గం అక్రమాలు జరిపినట్లు,పాలకవర్గాన్ని ఎందుకు తొలగించకూడదో సంజాయిషీ ఇచ్చుకోవాలని జూలై 6వ తేది షోకాజ్‌నోటీసు జారీ చేశారు.

హౌస్ బిల్డింగుసొసైటి నక్రమంగా నిర్వహించడం లేదనీ, ప్రెసిడెంటు, కమిటీ సభ్యుల మధ్య సయోధ్యలేదని నలుగురు డైరక్టర్లు రాజీనామా చేశారు. మరొక డైరక్టరు సొసైటీకి చెల్లించాల్సిన అప్పు చెల్లింపలేదని గత ఆరు నెలల నుంచి మీటింగులు జరపలేదు. డబ్బు దుర్వినియోగం, నిధులు మళ్ళింపు జరిగింది అని షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు.

ఆఫీసుకి సంబంధించిన మినిట్‌బుక్, లైలన్స్, ఇతర రికార్డులు సొసైటీ అధ్యక్షుడు తన ఆధీనంలో ఉంచుకుని విచారణాధికారికి సహకరించలేదు.

సరైన కారణాలు చూపకుండానె, స్టేట్‌బ్యాంక్, కె.డి.సి.సి. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు మీద 44 వేలు అప్పు తీసుకుని దుర్వినియోగం చేశారు.

రాఘవేంద్రనగర్‌లోని 179.40 మీటర్ల స్థలాన్ని కేవలం 998 రూ. లకు విక్రయించి సొసైటీకి నష్టం తీసుకువచ్చారు. 39 వేల 995 రూపాయల్ని ఎ.పి. కో ఆపరేటివ్ సొసైటీకి చెల్లించవలసివుండీ, చెల్లించక అధ్యక్షులు దుర్వినియోగం చేసారని షోకాజ్ నోటీస్‌లో పేర్కొన్నారు.

పి.జి కళాశాలను మూసివేస్తే తీవ్ర పరిణామాలే

చార్మినార్, జూలై 14:

బషీర్‌బాగ్‌లోని పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలను మూసివేయాలని ఉస్మానియా యూనివర్సిటీ తీసుకున్న నిర్ణయం అసమంజసమని, దీనికి వ్యతిరేకంగా విద్యార్థులందరూ పోరాడాలని విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వరసింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు స్వయంనిర్ణయాలు తీసుకుంటున్నారని ఆకడమిక్ కౌన్సిల్, ఆమోదం లేకుండానే నిర్ణయాలు కోవడాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వ్యతిరేకిస్తున్నడనీ ఆయన పేర్కొన్నారు. సంఘాల ఎన్నికలను రద్దు చేయడం స్వామిక పద్ధతులకి తిలోదకాలిచ్చినవని ఆయన పేర్కొన్నారు. పి.జి. కళాశాలను మూసివేయాలన్న నిర్ణయాన్ని విరమించుకోని పక్షంలో విద్యార్థులు తీవ్రంగా ప్రతిస్పందించి పోరాడుతారని ఆయన తెలిపారు.

'బాబి' అస్తమయం

బొంబాయి, జూలై 14:

భారత క్రీడా జర్నలిజంలో ధృవతారగా పేరొందిన ప్రముఖ క్రీడా జర్నలిస్టు 'బాబి' తల్యార్ ఖాన్ శుక్రవారం రాత్రి మరణించారు.

బొంబాయి క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా సమీపంలోని తన నివాసగృహంలో స్నేహితులతో కలసి సరదాగా 'మత్తు పానీయం' సేవిస్తూండగానే మృత్యువు తల్యార్‌ఖాన్‌ని తన ఒడిలోకి తీసుకుంది.

"నేను మరణిస్తే అది కేవలం నా స్నేహితుల మధ్య మాత్రమే" అని పేర్కొనే తల్యార్‌ఖాన్ తాను కోరుకున్న విధంగానే మరణాన్ని కూడా ఆహ్వానించారు.

93 సంవత్సరాల తల్యార్ ఖాన్ ఆరు సంవత్సరాల క్రితం తన భార్య దూరమైనప్పటి నుండి అస్వస్థులుగానే వున్నారు. అర్దేషిర్, ఫర్దూంజీ సోరాబ్జీ తల్యార్ ఖాన్ క్రీడాభిమానులకు 'బాబీ'గానే సుపరిచితులు. 93 సంవత్సరాల వయస్సులో కూడా అత్యధికంగా పారితోషికం తీసుకునే తల్యార్‌ఖాన్ గత ఎనిమిది దశాబ్దాలుగా భారత క్రీడారంగానికి ఎనలేని సేవలందించారు. కొంతకాలం ఆకాశవాణిలో తన ఉత్కంఠభరితమైన చక్కని స్ఫూర్తినిచ్చే వ్యాఖ్యలతో శ్రోతలను అలరించిన తల్యార్‌ఖాన్ 'ఉక్కు ఊపిరితిత్తుల మనిషి'గా పేరుపొందారు. ఒక అభిమాని తల్యార్‌ఖాన్ అడ్రస్ లభించకపోవడంతో పోస్టుకార్డుపై కేవలం 'బాబి' అని రాసి పోస్టు చేస్తే అది తల్యార్‌ఖాన్‌నే చేరిందంటే అతనెంత ప్రసిద్ధుడో వేరే చెప్పనక్కరలేదు. ఇంతటి మహోన్నత క్రీడా జర్నలిస్టు లేనిలోటు భారత క్రీడారంగంలో పూడ్చలేనిది.

ప్రభుత్వంతో పడలేక దేశం విడిచిన అల్బేనియన్లు

బ్రిండిసీ(ఇటలీ),జూలై 14:

కమ్యూనిస్టుపాలనతో విసిగివేసారిన 4,500 మంది అల్బేనియావాసులు తమ దేశం విడిచి ఇతరదేశాలకు పారిపోయారు.

ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమజర్మనీలు సమకూర్చిన అయిదువడవలలో వారు శరణార్థులుగా వెళ్ళిపోయారు. అల్బేనియా నుండి బ్రిండిసిచేరుకోవటానికి అయిదు నుండి ఏడుగంటల సమయం పడుతుంది.

వారంతా రేపు ఇక్కడికి చేరుకుంటారని రెండ్‌క్రాస్ ఇటలీ అధ్యక్షుడు ఫ్రాంకోలోపార్క్ గురవారం తెలియజేశారు.

అల్బేనియా నుండి వారు ఎందుకు ఇక్కడికి వస్తున్నారనే విషయాన్ని వారి అభ్యర్థన మీద బయటపెట్టటంలేదని, ఇటలీ విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

అల్బేనియాలో గత రెండు వారాలుగా జరుగుతున్న అల్లర్లమూలంగా వీరు విదేశీ దౌత్య కార్యాలయాల ఆశ్రయాన్ని కోరారు.

నేడే చూడండి నేడే చూడండి

గమనిక:- సుభాష్, గీత్, శీష్‌మహాల్ నందు వారమంతా రోజు 4 ఆటలు.
ఇతర థియేటర్లలో నేడు రోజు 4 ఆటలు.

సుభాష్(ముషీరాబాద్),ప్రశాంత్ (సికింద్రాబాద్)10-45, 1-45, 5-45, 8-45 యూనిక్(సంతోష్‌నగర్), లక్ష్మీకళ (మూసాపేట్) అప్సర(లాల్‌దర్వాజ), షా(హైదరాబాద్) 11-00, 2-00, 6-00, 9-00, వెంకటేష్70ఎంఎం(నారాయణగూడా)రోజూ ఉ. 10-45 గం. కు, అంబా70ఎంఎం (మెహిదీపట్నం), శీష్‌మహాల్ (అమీర్‌పేట్),నవరంగ్ (జాంబాగ్) 11-45, 3-00, 6-45, 9-45, ద్వారకామాయి(మల్కాజిగిరి), శ్రీరమణ(అంబర్‌పేట్),వెంకటాద్రి(దిల్‌సుఖ్‌నగర్)11.30, 2-30, 6-30, 9-30, మీరాథియేటర్(ఖైరతాబాద్) 11.30, 2.00, 6.00, 9.00,ఆరాధన(70ఎంఎం) తార్నాక,గీత్(రామచంద్రపురం), 12.00, 3.15, 7.00, 10.00,గంగ70ఎంఎం(దిల్‌సుఖ్‌నగర్) 12.00, 3.00, 7.00, 10.00, సుష్మథియేటర్(వనస్థలిపురం)12.15, 3.30, 7.15, 10.15,రామయ్యచిత్రమందిర్(వరంగల్)వెంకట్రామ(వరంగల్) అశోక్‌థియేటర్(హనుమకొండ)శ్రీనివాసథియేటర్(కరీంనగర్), తిరుమల (కరీంనగర్), శ్రీనివాస్‌థియేటర్(ఖమ్మం)సుందర్(ఖమ్మం)

అడ్వాన్స్‌బుకింగ్: ప్రతి ఆటకు ఒక గంటముందుగా గలదు.

శ్రీరాజలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

సైనికదళం- నవయువకులకు ఒకఅపూర్వఅవకాశం

సాధారణ వివరాలు

మీరు శక్తివంతులైన యువకులై, ఒక గర్వతారకమైన ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటూ ఉంటే, మీరు ఎంచుకోవలసింది సైనికదళం. సైనికదళంలో సేవచేయడమంటే కేవలం ఒక ఉపాధి లేక ఉద్యోగంకాదు. మీ మాతృభూమి కీర్తిని, సమైక్యతను సంరక్షించే ముఖ్యమైన పాత్రను నిర్వహించగలిగినది ఇందులోనే. నేటి సైనికులు కత్తులు, కరవాలాలతో మాత్రమే పోరాడటం లేదు. సంక్లిష్టమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రులతో పోరాడుతున్నారు. శారీరక సమర్థత మాత్రమే ఉన్నవారినికాక, విద్యావంతులు, మానసికంగా చురుకుగా వున్నవారిని మేము కోరుకుంటున్నాము. సైనికదళానికి ఒక సాంప్రదాయకత ఉంది- అది ఒక వ్యవస్థ- మనదేశంలో గర్వించదగిన సంస్థ. దానిలో చేరండి. అటు తరువాత మీరు కష్టాత్తావపడలసిన అవసరం ఎప్పుడూ రానేరాదు. కుల, మత, జాతి ప్రసక్తి లేకుండా దేశనమస్త ప్రాంతాలలోని సకలవర్గాలు, దీనిలో భర్తీ కావచ్చును.

సర్వీసులో ఉండే లాభాలు

జీతం మరియు అలవెన్సులు

ఏ గ్రూపులో నమోదు అయ్యారు అన్నదానిని బట్టి సిపాయికి వచ్చే ప్రారంభ జీతం రూ.870/- నుండి రూ.1100/-ల వరకు వుంటుంది. అదనంగా డి.ఎ (కరువుభత్యం) మరియు ఇతర అలవెన్సులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే విధంగా ఉంటాయి. ఏ గ్రూపులో నమోదు అయ్యారు అన్నదానినిబట్టి మొత్తం జీతం రూ.1270/- నుండి రూ.1580/-ల వరకు ఉంటుంది.

ఆర్థిక సదుపాయాలు

(అ)ఇన్సూరెన్సు కవరు రు.1,50,000/-

(ఆ)అంగవైకల్యం కలిగితే పొందే సదుపాయం-100 శాతం అంగవైకల్యానికి భీమా చేసిన మొత్తంలో 50 శాతం.

(ఇ)రిటైర్‌మెంట్ సమయంలో ఇచ్చే మెచ్యూరిటీ సదుపాయాలు - మొత్తం కాంట్రిబ్యూషన్ మరియు దానిపై వడ్డీ.

(ఈ)కేవలం రూ.580/-లు వాటను చేయని మొత్తంగా ఒకేసారి చెల్లించితే, రిటైరైన తరువాత 15 సంవత్సరాల వరకు లేక 70 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు (ఏది ముందు వస్తుందో అది) అదనపు ఇన్సూరెన్సు మొత్తం రూ.50,000/-లు.

(ఉ)రిటైరైనప్పుడు ప్రావిడెంట్ ఫండు మరియు గ్రాడ్యుయిటీ. వారుక చేయని వార్షిక శెలవు 180 రోజులవరకు, శెలవుకు బదులుగా జీతం.

శెలవు

తనకీ, తన కుటుంబానికి, తనపై ఆధారపడి వున్నవారికి(తల్లిదండ్రులు, అవివాహిత సోదరులు మరియు సోదరీమణులు) ప్రయాణ కన్సెషన్‌లతోసహా 60 రోజులు వార్షిక, మరియు 30 రోజులు క్యాజుయల్‌లీవు. దానికి అదనంగా సిక్/మెడికల్‌లీవ్.

తక్కిన సదుపాయాలు

ఉచిత రేషన్, దుస్తులు, గృహవసతి మరియు దానికి సంబంధించిన సదుపాయాలు తనకు, తన కుటుంబానికి వైద్య చికిత్సా సదుపాయాలు, గ్రూప్ హౌసింగ్ స్కీమ్ సదుపాయం, గృహ నిర్మాణానికి రుణ సదుపాయాలు, కేంటీన్ సదుపాయం మున్నగునవి.

ప్రమోషన్ అవకాశాలు

కొన్ని షరతులకు లోబడి సిపాయిలు కమీషన్డ్ ఆఫీసర్లుగా అవవచ్చును. ఉద్యోగ అవకాశాలు, పింఛను సదుపాయాలను మెరుగుపరచేందుకు అనేక ఎన్‌సిఒ/ పోస్టులు కల్పించబడినవి.

గౌరవాలు మరియు పతకాలు

అత్యున్నతసేవలు చేసినందుకుగాను పరమవీరచక్ర, మహావీరచక్ర, వీరచక్ర మున్నగు గౌరవాలు, పతకాల ప్రధానం ద్వారా పరిగణన లభిస్తుంది. అర్హతగల సిబ్బందికి గౌరవ కమిషన్లు/ర్యాంకులు కూడా ప్రధానం చేయబడతాయి. వీటివలన తగినంతగా ఆర్థిక లాభం కలుగుతుంది.

పునరావాసం

డిఫెన్స్ సెక్యూరిటీ కోర్/ప్రభుత్వ మరియు సెమిగవర్నమెంటు సంస్థలు, జాతీయ బ్యాంకులలో పునరోపాధి, సైనికదళం నుంచి విడుదలకు ముందుగా ఉచిత శిక్షణ, మాజీ సైనికులకు సంక్షేమ పథకాలు మున్నగునవి.

ఇవన్నీ మీకు కావాలనుకుంటే? నూతన జీవితంలో అడుగుపెట్టడానికి చర్య తీసుకోండి

అర్హతా నియమాలు

విద్యార్హత మరియు వయస్సు

వివిధ కేటగిరీలకు అవసరమైన విద్యార్హత, వయస్సు దిగువనీయబడినది:-

కేటగిరీ	విద్యార్హత	వయస్సు
అ)సోల్జర్ జనరల్ డ్యూటీ	ఎస్‌ఎస్‌ఎల్‌సి/ మెట్రిక్	16-21సం.లు
ఆ)సోల్జర్ టెక్నికల్	ఎస్‌ఎస్‌ఎల్‌సి/ మెట్రిక్/	16-23సం.లు
ఇ)సోల్జర్ క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్	ఎస్‌ఎస్‌ఎల్‌సి/ (ఇంగ్లీషు,గణితం)	16-23సం.లు
ఈ)సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్	ఎస్‌ఎస్‌ఎల్‌సి (గణితం,ఇంగ్లీషు బయోలజీ)	16-23సం.లు
ఉ)సోల్జర్ ట్రేడ్స్‌మెన్		
అ)జనరల్	నాన్ మెట్రిక్	16-20సం.లు
ఆ)స్పెసిఫైడ్	నాన్ మెట్రిక్	16-25సం.లు
ఊ)హవల్దార్ క్లర్క్	బిఏ/బిఎస్‌సి/ బికామ్ (ఇంగ్లీషు,గణితంతో మెట్రిక్)	20-25సం.లు
ఎ)హవల్దార్ ఎడ్యుకేషన్ గ్రూపు 'ఏ'	ఇన్‌స్ట్రక్టర్లు పోస్టు గ్రాడ్యుయేట్స్/ గ్రూపు 'బి' ప్రైమ్లుగ్రాడ్యుయేట్స్ బిఏ/ బిఎస్‌సి (ఇంగ్లీషు,గణితంతో మెట్రిక్)	20-25సం.లు

దరఖాస్తు చేయుటమెలాగ?

(అ) సోల్జర్ జనరల్, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ క్లర్క్/స్టోర్‌కీపర్ టెక్నికల్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ ట్రేడ్స్‌మెన్‌లకోసం.

దరఖాస్తు చేయడం ద్వారా, ఖాళీ దరఖాస్తు ఫారాలు బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసు, జోనల్ రిక్రూటింగ్ ఆఫీసు, జిల్లా కలెక్టర్ ఆఫీసు, జిల్లా పరిషత్తు, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల స్థానిక కార్యాలయాలలో ఉచితంగా లభిస్తాయి. తెల్లకాగితంపై వ్రాసి లేక టైపు చేయించి కూడా దరఖాస్తు చేయవచ్చును. అయితే అది దరఖాస్తు ఫారం మాదిరిగానే ఉండాలి. పూర్తి చేసిన దరఖాస్తులను స్వంత చిరునామాను వ్రాసిన స్టాంపులు జతచేసిన కవరుతోనో, అభ్యర్థి చెందిన రాష్ట్రపు జోనల్ రిక్రూటింగ్ ఆఫీసుకు పంపాలి. దరఖాస్తులను అందుకున్నట్లుగా తెలిపిన పిమ్మట రిక్రూటింగ్ జోన్ హెడ్‌క్వార్టర్స్‌లోని సిబ్బంది వాటిని పరిశీలించి, విద్యార్హతలు, వయస్సు, ఎత్తు, ఎన్‌సిసి/ఐటిఐ సర్టిఫికెట్లు, క్రీడలలో ప్రావీణ్యత మున్నగువాటి ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థుల బాబితాను తయారు చేస్తారు. ఆ విధంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు స్క్రీనింగ్, వైద్య, శారీరక సమర్థతల పరీక్షలకోసం, లిఖిత పరీక్షలు, అంతిమ ఎంపికకోసం పిలవటం జరుగుతుంది. ఈ సమాచార పుస్తకం చివరన వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు బాధ్యత వహిస్తున్న జోనల్ రిక్రూటింగు ఆఫీసుల వివరాలు ఇవ్వబడినాయి. ప్రస్తుతం పనిచేస్తున్న వారు/మాజీ సైనికుల కుమారుల దరఖాస్తులను ఈ పైన చెప్పిన జాబితా క్రిందుగా తేకుండా, అట్టి అభ్యర్థులను స్క్రీనింగ్‌కోసం నేరుగా పంపటం జరుగుతుంది.

(ఆ) తక్కిన అన్ని ఎంట్రీలకోసం

దీనికోసం దరఖాస్తు ఫారాల అవసరంలేదు. అభ్యర్థులు తమ సమీపంలోగల బ్రాంచి/జోనల్/ఇండిపెండెంట్ రిక్రూట్‌మెంటు ఆఫీసులను నేరుగా సంప్రదించవచ్చును.

APPLICATION FORM FOR ENROLMENT IN THE ARMY

Name of Zone _____
(Candidates eligible to apply to the above ZRO should be Permanent Resident of _____ (Jurisdiction by Distt or State as applicable).

PART I : CHOICE OF ENTRY

1. Tick off (✓) only one category (each category requires separate application form)
   Soldier General Duty
   Soldier Technical
   Soldier Clerk/Store Keeper Technical
   Soldier Nursing Assistant
   Soldier Tradesman

PART II : PERSONAL DATA (FILL IN BLOCK LETTERS)

2. Name in Full _____
3. Father's Name _____
   (Give Rank and unit of father if son of service/Ex-Serviceman
4. Permanent Home Address
   Village ..... PO ..... Tehsil/Taluk .....
   Distt ..... State ..... Pin .....
5. Caste/Tribe _____
6. Date of birth _____ (Attach CTC or Zerox copy of Matriculation Certiificate)
7. Height in Cms/inches _____

PART III : QUALIFICATION

8. Education*
   Exams Passed Marks obtained/Overall percentage
   1
   2.
   3.

Note : (1) CTC/Zerox copy of the certificate/Marks sheet must be enclosed (2) Also attach CTC or Zerox copy of the following, if applicable :
(a)* Certificate Polytechnic/ITI
(b)* NCC Certificate obtained (A/B/C)
(c)* Driving Licence
(d)* Typing/Stenography Certificate

PART IV :

9. I certify that :
   (a) The above information is true to the best of my knowledge and belief. I am liable to be disqualified if any information given above is found to be incorrect/incomplete/false.
   (b) I am fully aware that recruitment is a FREE service and no money is required to be paid to any agency (if at any stage it is discovered that I have paid any money to get recruited, I am liable to be disqualified/ discharged from service). (c) I will not claim any compensation for any injury sustained by me during screening and selection process.

Signature _____

FOR OFFICIAL USE ONLY
Called for Screeing on date _____ Location _____

Signature of Recruiting Officer

వివిధ ప్రాంతాలవారికి ఉండవలసిన శారీరకప్రమాణాలు

అభ్యర్థి ఏ ప్రాంతానికి చెందినవాడు అన్న ఆధారంగా, అవసరమైన కనీసశారీరక ప్రమాణాలు నిర్ధారింపబడినవి.

అవి:- ప్రాంతం	వివిధప్రదేశాలు	కనీస శారీరక ప్రమాణాలు ఎత్తు సెం.మీ	ఛాతి సె.మీ	బరువు కి.గ్రా
ఎ) పశ్చిమ హిమాలయ ప్రాంతం	జమ్ము మరియుకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ పంజాబ్ పర్వతప్రాంతంగడ్‌వాల్ మరియుకుమాన్ ప్రాంతం	160	77	48
బి) తూర్పు హిమాలయ ప్రాంతం	భూటాన్, హిమాలయ ప్రాంతం, పశ్చిమబెంగాల్ మరియుఅరుణాచల్ ప్రదేశ్,మణిపూర్, త్రిపుర,మిజోరం, మేఘాలయ,అస్సాంమరియు పశ్చిమబెంగాల్‌లోని పర్వతప్రాంతం	154	77	48
సి) పశ్చిమ మైదాన ప్రాంతం	పంజాబ్, హర్యానా,చండీగర్,ఢిల్లీ, రాజస్థాన్ మరియు పశ్చిమఉత్తరప్రదేశ్ (మీరట్ మరియుఆగ్రా డివిజన్లు)	167	77	50
డి) తూర్పు మైదాన ప్రాంతం	ఉత్తరప్రదేశ్ తూర్పుప్రాంతం, బీహార్,పశ్చిమబెంగాల్ మరియుఒరిస్సా	166	77	50
ఇ) మధ్య ప్రాంతం	మధ్యప్రదేశ్, గుజరాత్,మహారాష్ట్ర, దాద్రానగర్‌హవేలీ, డామన్ మరియుడయ్యు	164	77	50
ఎఫ్) దక్షిణ ప్రాంతం.	ఆంధ్రప్రదేశ్, కర్నాటక,తమిళనాడు, కేరళ,గోవామరియు పాండిచ్చేరి	162	77	50

ప్రత్యేక శారీరకప్రమాణాలు. కొన్ని తరగతులు/రెజిమెంట్లు/గిరిజనులు మరియు కేటగిరీలకు శారీరక ప్రమాణాలు దిగువనీయబడినవి:-

తరగతులు/గిరిజనులు/కేటగిరీ	కనీసశారీరక ప్రమాణాలు ఎత్తు సెం.మీ	ఛాతి సె.మీ	బరువు కి.గ్రా
ఎ)లధాకీలు	155	77	50
బి)గూర్ఖాలు(నేపాలీలు మరియు ఇండియాలోస్థిరపడినవారు)	154	77	48
సి)అండమాన్ మరియు నికోబార్ దీవులు మినికోయ్‌తోసహా లక్షద్వీప సమూహం			
(1) స్థిరనివాసులు	162	77	50
(2) స్థానికులు	152	77	50
డి)ముఖ్యంగా పైనఉదహరించినవి మినహాయించి గుర్తింపబడిన గిరిజనప్రాంతాలకుచెందిన గిరిజనులు.	159	77	48

ఉద్యోగాలవారి శారీరకప్రమాణాలు

ఇ)కోర్ ఆఫ్ మిలటరీపోలీసు/ బ్రిగేడ్ ఆఫ్ ది గార్డ్స్	170	77	50
ఎఫ్)మీడియం ఆర్టిలరీ	167	77	50
జి)క్లర్కు(జిడి మరియు కోర్) మరియు స్టోర్‌కీపర్ టెక్నికల్	159	77	50

సడలింపు

ఎ)16-18 సంవత్సరాల మధ్యగా	1	1	2
బి)జాతీయ/రాష్ట్రీయస్థాయిలో గుర్తింపుపొందిన క్రీడాకారుడు	2	3	5
సి)ప్రస్తుతమువనిచేస్తున్న లేక మాజీసైనికుని ఒక కుమారుడు	2	1	2
డి)ట్రేడ్స్‌మెన్ (కుక్,బార్బర్,వాషర్‌మెన్‌వంటివి)	2	1	2

జోనల్ మరియు బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయాలు

జెడ్ ఆర్ ఓ	రాష్ట్రాలు/ కేంద్రపాలితప్రాంతాలు
అజ్మీరు జెడ్ ఆర్ ఓ అజ్మీరు హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను పోస్టుబాక్సు-178 అజ్మీరు-305001 బిఆర్ ఓలు అజ్మీరు, అల్వార్, భోధ్‌పూర్, జుంఝను, కోట	రాజస్థాన్
అంబాలా జెడ్ ఆర్ ఓ అంబాలా హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, 67 మహాత్మాగాంధీ మార్గ్, అంబాలా కంటోన్మెంటు-133001 బిఆర్ ఓలు అంబాలా,చర్కి,దాద్రా,హమీర్‌పూర్ హిస్సార్, మండి, పలంపూర్, రోహతక్, సిమ్లా	హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మరియు చండీగర్
కలకత్తా జెడ్ ఆర్ ఓ కలకత్తా హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, 1 గోఖలేరోడ్డు కలకత్తా-700020 బిఆర్ ఓలు బర్హంపూర్(వి.బె),బరంపూర్(ఒరిస్సా) కలకత్తా,కటక్,కతియహార్, సంబల్‌పూర్,సిలిగురి.	పశ్చిమబెంగాల్ మరియు ఒరిస్సా, బీహార్ (కతియహార్ ఒక్కటే) మరియు సిక్కిం (గూర్ఖాలనుమినహాయించి అన్నితరగతులవారికి)
బెంగుళూరు జెడ్ ఆర్ ఓ బెంగుళూరు హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, 148 రెసిడెన్సీ రోడ్డు బెంగుళూరు-560025	కర్నాటక మరియు కేరళ

బిఆర్ ఓలు
బెంగుళూరు,బెల్లారి,కాలికట్, మంగుళూరు,త్రిపేంద్రం

జెడ్ ఆర్ ఓ ధానాపూర్ హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను-801503 బిఆర్ ఓలు ధానాపూర్, గయ, ముజఫర్‌పూర్, రాంచి	బీహార్(కతియహార్ బిఆర్ ఓమినహాయించి)
జెడ్ ఆర్ ఓ జలంధర్ హెడ్‌క్వార్టర్స్రిక్రూటింగ్‌డోను, జలంధర్ కంటోన్మెంటు-144005 బిఆర్ ఓలు అమృతసర్, ఫిరోజ్‌పూర్, జలంధర్,జమ్ము,లూధియానా పాటియాలా,శ్రీనగర్	పంజాబ్ మరియు జమ్మూ కాశ్మీర్
జెడ్ ఆర్ ఓ జబల్పూర్ హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, నం.2ది మెయిన్ రోడ్, జబల్పూర్-482001 బిఆర్ ఓలు భోపాల్,గ్వాలియర్ జబల్పూర్,మౌ,రాయ్‌పూర్	మధ్యప్రదేశ్
కుర్సాఘాట్ జెడ్ ఆర్ ఓకుర్సాఘాట్ గూర్ఖారిక్రూటింగ్‌డిపో, కుర్సాఘాట్, గోరఖ్‌పూర్(యు.పి.) బిఆర్ ఓలు ఘూమ్, కుర్సాఘాట్	నేపాల్,సిక్కిం మరియు భూటాన్
జెడ్ ఆర్ ఓ లక్నో హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, 236 మహాత్మాగాంధీరోడ్డు, లక్నో-226002 బిఆర్ ఓలు ఆగ్రా,అల్మోరా,అమేధీ,బరేలీ లాండ్స్‌డౌన్,లక్నో,మీరట్, పిథోరాఘర్,వారణాసి	
పూణే జెడ్ ఆర్ ఓ పూణే హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, నం.3 రాజేంద్రసింహ్‌జీరోడ్డు, పూణే-411001 బిఆర్ ఓలు అహ్మదాబాద్,భరూంగాబాద్,బొంబాయి, జామ్‌నగర్,కోల్హాపూర్, నాగపూర్,పూణే	మహారాష్ట్ర మరియు గుజరాత్
జెడ్ ఆర్ ఓ మద్రాసు హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగుడోను, 306 మౌంటురోడ్డు, తేనాంపేట, మద్రాసు-600018 బిఆర్ ఓలు కోయంబత్తూర్,గుంటూరు,మద్రాసు సికింద్రాబాద్,తిరుచినాపల్లి,విశాఖపట్నం.	తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్
షిల్లాంగ్ జడ్ ఆర్ ఓ షిల్లాంగ్ హెడ్‌క్వార్టర్స్రిక్రూటింగుడోను, షిల్లాంగ్-793001	మే